TG EAPCET 2025 ఇంజినీరింగ్ & అగ్రి, ఫార్మసీ విభాగాలలో
రెండు స్టేట్ ఫస్ట్ ర్యాంకులు
నారాయణవే

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

TG EAPCET 2025
ఇంజినీరింగ్ & అగ్రి, ఫార్మసీ విభాగాలలో
సెలక్ట్ అయిన విద్యార్థులు 21429
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

సోమవారం | 12-5-2025 | పేజీలు: 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 | సంచిక (Issue) : 43 | శ్రీ విశ్వావసునామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, వైశాఖమాసం, శుక్లపక్షం; తిథి: పౌర్ణమి రా.10.26 తదుపరి పాడ్యమి; నక్షత్రం: స్వాతి ఉ.6.17 తదుపరి విశాఖ; వర్జ్యం:మ.12.33-2.20; దుర్ముహూర్తం: మ.12.37-1.28, మ.3.10-4.01; అమృతఘడియలు: రా.11.17-1.05; రాహుకాలం: 7.30-9.00; సూర్యోదయం: 5.47; సూర్యాస్తమయం: 6.35 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru





The Most Prolific Academician
Dr.V. NARENDER REDDY garu
Chairman

The Pride of TELANGANA | MAHARASHTRA

ALPHORES EAPCET ACADEMY

35

Exceptionally Accomplishes the Most SPECTACULAR with the BEST STATE RANKS in TG EAPCET Results-2025



203
B. VARSHITH - KNR



The Academician of Grand Tour of Success
Dr.V.NARENDER REDDY garu, Chairman, with the WONDROUS RANKERS



206
ADIBA FIRDOS - KNR

Rank	Name
250	M. PRANEETH
286	K. MANOJ KUMAR
296	B.SRINITYA
339	G. KOUSHAL PRIYA
438	G. RISHITHA
447	J. ANUSHA
485	K. ARCHANA
551	M.A. ZEESHAN
567	CH. SRINIDHI
572	K.VEERENDRA
606	M. ROHITH REDDY
614	ABU UMAIR
639	ASNA MAHVISH
704	P. SRINITHYA REDDY
732	K. SRI RAMCHARAN
735	K. HASINI
738	RAMSHA KORIN
752	D. SUMAGNYA
762	L. SHARANYA
763	G. SINDHU
801	B. ABHIGNA
807	J. VAMIKA
831	V. AKSHAY
838	D. HARI SHANKER
839	B. BHUVANA KRUTHI
853	A. SHASHI PREETHAM
908	K. SAI SHRIYANS REDDY
920	V. HRUSHIKESH
927	MD. SAFROZ
992	K. GAAYATRI
997	A. SRINIJA REDDY
1018	D. KARTHIK REDDY
1028	N. AISHWARYA
1032	T. SAI VIGNESH
1098	K. SRIVALLI
1117	D. SAI HANSIKA
1130	N. AISWARYA
1133	D. SRIHAN KOUSHIK
1148	M. VARSHINI
1182	G. MANVITHA
1243	M. PRANAY SAI
1244	ZEENATH FATHIMA
1325	J. MYTHILI PATEL
1337	B. SUPRIYA
1347	B. AKSHARA
1348	K. AJAY RAM
1384	P. VATHSALYA
1397	P. SPURTHI
1408	Y. KRISHNA CHAITHANYA
1444	L. SAHANA REDDY
1457	CH. NAVEEN DAS
1473	K. SUJAL
1514	T. PRAHARSHINI
1551	A. MADHU
1589	N. VISHAL REDDY
1617	P. SANAITA
1650	G. NAVYA
1656	P. AKSHYA
1725	M. SIRI
1737	ADEEBA TABASSUM
1746	R. JASHWANTH
1779	SYEDA AYESHA FATHIMA
1809	B. SIRI CHANDANA
1814	SHABISTA
1820	S. SRIDHANYA
1859	Y. ABHIJEETH
1901	UMME HANI
1920	T. MAHESHWARI
1939	Y. NIRMAL KIRAN
1963	G. LAXMI PRASANNA

Congratulations! SUPERB RANKERS
Greetings! Parents & Staff for Support & Co-Operation
& Many More

STATE FIRST MARKS IN IPE 2025

BiPC 997 J. ANJANA | MPC 996 K. RUTHWIK

ALPHORESIANS with the BEST PERCENTILES in IIT-JEE (MAIN) 2025

Percentile	Name
99.90	N. ANIRUDH SAI
99.87	J.VAMIKA
99.81	E. ANKITH SAI
99.77	V. HRUSHIKESH
99.69	CH. SAI SUMUKH
99.61	D. VISHAL
99.58	L. SHARANYA
99.51	R. SUMITH KUMAR
99.48	MD. ABDUL HAQ
99.41	MD. ABDUL ZEESHAN
99.38	A. SHASHI PREETHAM
99.13	V. SANJEETHA REDDY
99.09	D. KARTHIK REDDY

HYDERABAD: SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444 | KARMANGHAT 92468 34441
NEW NALLAKUNTA 91608 67444 | HASTINAPURAM 91339 73444
KARIMNAGAR 91335 88857, 91602 94441 | JAGTIAL 92470 66444 | HANAMKONDA 91333 12830
MANCHERIAL 9160264443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444

LONG TERM IIT & NEET ADMISSIONS OPEN

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 12-5-2025 | పేజీలు: 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 | సంచిక (Issue) : 43

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | వరంగల్



ఎప్‌సెట్ ఫలితాలు విడుదల చేస్తున్న సీఎం రేవంత్

ఎప్‌సెట్‌లో అబ్బాయిల హవా

ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకర్లంతా వారే

మొదటి మూడు ర్యాంకులూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకే

టాపర్‌గా భరత్‌చంద్ర.. రామచరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు

అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో 9 మంది బాలురే

2 హైదరాబాద్ విద్యార్థి సాకేత్‌రెడ్డికి టాప్‌ర్యాంక్

తెలంగాణ ఎప్‌సెట్-2025 ఫలితాల విడుదల

పాక్‌కు భారీ నష్టం

35-40 మంది సైనికుల మృతి.. 100 మందికి పైగా ఉగ్రవాదులు హతం

ఉగ్రవాదుల ఏరివేత, సూత్రధారుల ఊచకోతే

లక్ష్యాలుగా ఆపరేషన్ సిందూర్.. వాటిని సాధించాం

దుస్సాహసాలకు పాల్పడితే భారీ మూల్యం తప్పదు

మీడియా సమావేశంలో డీజీఎంవో రాఘవ్ ఘయ్

యుద్ధంలో నష్టాలూ భాగమే.. మన పైలట్లు తిరిగొచ్చారు

డీజీఏవో ఎయిర్ మార్షల్ ఏకే భార్తీ వ్యాఖ్యలు

పాక్ విమానాలు కొన్ని కచ్చితంగా కూలాయని స్పష్టీకరణ

కరాచీ సహా.. భూమ్మీద, సముద్రంలో ఎంపిక చేసిన

లక్ష్యాలపై దాడికి అరేబియా సంద్రంలో యుద్ధనౌకలు

పాక్ నేవీ హార్బర్‌కే పరిమితమైంది: వైస్ అడ్మిరల్ ప్రమోద్



మీడియా సమావేశంలో ఆపరేషన్ సిందూర్ వివరాలు వెల్లడిస్తున్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ ప్రతినిధులు

న్యూఢిల్లీ, మే 11: ఏ లక్ష్యాలను ఉద్దేశించి 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టామో వాటిని సాధించామని మన త్రివిధ దళాల అధికారులు తెలిపారు. అత్యంత అధునాతనమైన సాంకేతికతతో కూడిన పాక్ యుద్ధవిమానాలను కూల్చేయడం, ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్‌కు సమీపంలో ఉన్నవాటితో సహా పలు కీలక సైనిక స్థావరాలను ధ్వంసం చేయడం ద్వారా పాకిస్థాన్‌కు భారీ నష్టం చేకూర్చామని వారు వెల్లడించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్ (డీజీఏవో) ఎయిర్ మార్షల్ అవధేష్ కుమార్ భార్తీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ నేవల్ ఆపరేషన్స్ వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ ఎస్ఎస్ శారద.. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను ఆదివారం మీడియాకు వెల్లడించారు. అనంతరం భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాక్ చేసిన దాడులను ఎలా తిప్పికొట్టిందీ వివరించారు. "చొరబాటుదారులను, ఉగ్రవాదులను, ఉగ్రదాడుల వెనుక సూత్రధారులను శిక్షించడం, వారి స్థావరాలను ధ్వంసం చేయాలన్న స్పష్టమైన సైనిక లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్‌ను రూపొందించాం" అని డీజీఎంవో రాజీవ్ ఘయ్ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాక్, పీవోకేలోని తొమ్మిది కీలక ఉగ్రస్థావరాలను గుర్తించి.. వాటిపై అత్యంత కచ్చితమైన దాడులు

మిగతా 13వ పేజీలో...

అలా ఎలా విరమిస్తారు?

కాల్పుల విరమణకు ఒప్పుకోవడంపై పలువురి వ్యతిరేకత

యుద్ధంలో పైచేయి మనదే ఐనా విరమణ ఏంటని ధ్వజం

పాక్‌పై దొరికిన పట్టును బిగిద్దామని.. ప్రధాని మోదీ

12 నేతృత్వంలో జరిగిన భేటీలో నిర్ణయం!

అంతలోనే వెనక్కి తగ్గడంపై సర్వత్రా సందేహాలు

ఆపరేషన్ సిందూర్

కొనసాగుతోంది

మాకు అప్పగించిన బాధ్యతలను కచ్చితత్వంతో

13 నిర్వర్తించాం: భారత వైమానిక దళం

మధ్యవర్తిత్వం చేస్తా!: ట్రంప్

కశ్మీర్ విషయంలో ఎవరి జోక్యం అక్కర్లేదు

పీవోకేను అప్పగించడంపైనే మాట్లాడతాం: భారత్

ట్రంప్ ఆఫర్‌ను స్వాగతించిన పాకిస్థాన్

14

ట్రంప్ ఎలా ప్రకటిస్తారు?

ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో

చర్చించాలి.. మోదీకి రాహుల్, ఖర్గే లేఖలు


ఉన్నతస్థాయి సమావేశంలో ప్రధాని మోదీ

పీవోకేను తిరిగి ఇవ్వాల్సిందే..

ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాలి

ఇవి జరిగితేనే పాకిస్థాన్‌తో చర్చలు

మాపై దాడి జరిగితే.. తీవ్రంగా స్పందిస్తాం

మాకు ఎలాంటి మధ్యవర్తిత్వం అక్కర్లేదు

అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్‌కు మోదీ స్పష్టం

చేసినట్లు సీఎన్ఎన్, ఇండియాటుడే కథనాలు

ఇంటెలిజెన్స్ హెచ్చరికలతోనే మోదీకి వాన్స్ ఫోన్

వైట్‌హౌస్ వర్గాలను ఉటంకించిన సీఎన్ఎన్

ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించిన మోదీ

పాక్ నుంచి బుల్లెట్లొస్తే శతఘ్నులతో బదులు!

కాల్పుల విరమణ ఉల్లంఘన జరిగితే

ఆర్మీ చీఫ్‌కు సర్వాధికారాలు ఇస్తూ ఆదేశాలు

న్యూఢిల్లీ, మే 11: పాక్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)ను భారత్‌కు తిరిగి ఇవ్వాల్సిందేనని.. చర్చలకు ఇదే ప్రధానమని ప్రధాని మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు తేల్చిచెప్పినట్లు తెలిసింది. పాకిస్థాన్ తమకు ఉగ్రవాదులను అప్పగించాల్సిందేనని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ మేరకు శనివారం ఉదయం జేడీ వాన్స్, మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ వివరాలతో సీఎన్ఎన్, ఇండియాటుడే టీవీ కథనాలను ప్రచురించాయి. "పీవోకేను తిరిగి తీసుకోవడం మా ప్రాథమ్యం. కశ్మీర్‌పై మాకు స్పష్టత ఉంది. ఈ విషయంలో మాకు ఎలాంటి మధ్యవర్తిత్వం అవసరం లేదు" అని వ్యాఖ్యానించినట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే.. మోదీకి జేడీ వాన్స్ ఫోన్ చేయడానికి బలమైన

మిగతా 14వ పేజీలో...

పుల్వామా ఉగ్రదాడి మా పనే!

2019 నాటి దాడి పాకిస్థాన్ 'వ్యూహాత్మక ప్రతిభ'

మా దేశ రక్షణలో రాజీలేదు: పాక్ ఎయిర్ వైస్ మార్షల్ అహ్మద్

మరోసారి బయటపడ్డ దాయాది కపట నాటకాలు 14

నేడు హాట్‌లైన్‌లో భారత్-పాక్ డీజీఎంవోల చర్చలు

13

KNOWLEDGE EMPOWERMENT WORLD

MALLA REDDY UNIVERSITY

(Telangana State Private Universities Act No.13 of 2020 and UGC Recognized, Govt. of India.)
Maisammaguda, Kompally, Hyderabad- 500 100
www.mallareddyuniversity.ac.in

Sri Ch. Malla Reddy
FOUNDER CHAIRMAN
Malla Reddy Group of Institutions

CALL: 94971-94971 91778-78365

B.TECH COURSES OFFERED :
- COMPUTER SCIENCE AND ENGINEERING
- COMPUTER SCIENCE AND ENGINEERING with Specialization in
  - ARTIFICIAL INTELLIGENCE AND MACHINE LEARNING
  - DATA SCIENCE
  - CYBER SECURITY
- INTERNET OF THINGS
- BLOCKCHAIN TECHNOLOGY
- VR & AR (VIRTUAL REALITY & AUGMENTED REALITY)
- INFORMATION TECHNOLOGY
- ELECTRONICS AND COMMUNICATION ENGINEERING

COUNSELLING SCHEDULE FOR B.TECH ADMISSIONS 2025
May 17, 18 & 19-2025

Rank/Percentage Eligibility	Actual Tuition Fee (Rs.)	Offered Tuition Fee Per Year (CSE/AML/DS)	Offered Tuition Fee Per Year (IT/CS/IOT/AR&VR/Blockchain / ECE)
EAPCET Ranks: 1 to 3000 (or) JEE Mains 97% and above	2,00,000/-	Full Tuition Fee Waiver (Free)	Full Tuition Fee Waiver (Free)
EAPCET Ranks: 3001 to 30000 (or) JEE Mains 80 % and above (or) Intermediate/MRUCET/10+2: 90% and above	2,00,000/-	1,80,000/-	1,10,000/-
EAPCET Ranks: 30001 to 60000 (or) JEE Mains 70% to 80% (or) Intermediate / MRUCET /10+2: 80% to 90%	2,00,000/-	1,90,000/-	1,25,000/-
EAPCET Ranks: 60001 and above (or) JEE Mains qualified candidates (or) Intermediate / MRUCET /10+2: 70% to 80%	2,00,000/-	2,00,000/-	1,40,000/-

Students Experiencing "Work Integrated Learning Program" Starting from First Year Onwards
BANK LOAN FACILITY AVAILABLE FOR ALL THE STUDENTS

COUNSELLING VENUES - MAY 17, 18 & 19 - 2025
HYDERABAD / RANGA REDDY / MEDCHAL: MALLA REDDY UNIVERSITY, Maisammaguda, Kompally, Hyderabad - 500 100
KHAMMAM: KHAMMAM LAKEVIEW CLUB, Kaviraj Nagar, Beside Gorlla Park, Khammam - 507002
NALGONDA: SREE VENKATESHWARA FAMILY RESTAURANT, Banquet Hall, Ramgiri, Nalgonda - 508001
NIZAMABAD: HOTEL NIKHIL SAI INTERNATIONAL, Devi Theatre 'X' Road, Nizamabad-1
KARIMNAGAR: HOTEL PRATHIMA REGENCY, Bustand Road, Mukarapura, Karimnagar- 505001
WARANGAL: SUPRABHA HOTEL, Beside Chennai Shopping Mall, Nakkalagutta, Hanamkonda - 506001
MAHBUBNAGAR: HIMALAYA FAMILY BANQUET HALL, Padmavathi Colony, Mahbubnagar - 509001

PLEASE SCAN QR CODE FOR REGISTRATION

MALLA REDDY (MR)
(DEEMED TO BE UNIVERSITY)
Maisammaguda, Dhulapally (Post, Via Kompally) Medchal - Malkajgiri. Pin - 500100
Formerly MALLA REDDY ENGINEERING COLLEGE (Main Campus) (Campus-I)
+91-8712020867, 8712020868 +91-8712020869, 9348161303
admin@mrec.ac.in
www.mrec.ac.in

Sri Ch. Malla Reddy
FOUNDER CHAIRMAN
Malla Reddy Group of Institutions

MR-COUNSELLING SCHEDULE FOR B.TECH ADMISSIONS 2025
May 17, 18 & 19-2025

CSE & CSE (AI & ML)

Entrance Exam (Rank/ Percentage)	Actual Fees	Fee Concession	Offered Fees
TGEAPCET Rank (1- 3000)(or) JEE Mains / JEE Advance (above 97%)	2,75,000/-	2,75,000/-	Full Tuition Fee Waiver (Free)
TGEAPCET Rank (3001 – 30000) (or) JEE Mains & Advanced (above 90%) (or) Intermediate marks (above 90%)	2,75,000/-	75,000/-	2,00,000/-
TGEAPCET Rank (30001 – 70000) (or) JEE Mains & Advanced (above 80%) (or) Intermediate marks (above 80%)	2,75,000/-	50,000/-	2,25,000/-
TGEAPCET Rank (above 70000) (or) Intermediate marks (above 70%)	2,75,000/-	25,000/-	2,50,000/-

CSE (DATA SCIENCE) Eligibility is same like the above and the student will get Rs. 25,000/- extra Concession.

Courses Offered	Fee Structure per year
IT / CSE (CS) / Comp. Sci. & App. Maths	1,50,000/-
ECE	1,25,000/-
EEE / CIVIL / Mechanical	1,00,000/-
Bio Technology / Construction Engg. & Mgmt.	1,00,000/-
BBA / BCA / MBA / MCA	1,00,000/-

Students Experiencing "Work Integrated Learning Program" Starting from First Year Onwards
BANK LOAN FACILITY AVAILABLE FOR ALL THE STUDENTS

COUNSELLING VENUES - MAY 17, 18 & 19 - 2025
HYDERABAD / RANGA REDDY / MEDCHAL: MALLA REDDY (MR) - (DEEMED TO BE UNIVERSITY) CAMPUS - I, Maisammaguda, Dhulapally, Kompally, Hyderabad - 500 100 8712020867/0868/0869
KHAMMAM: KHAMMAM LAKEVIEW CLUB, Kaviraj Nagar, Beside Gorlla Park, Khammam - 507002 7036463699, 9063802000
NALGONDA: SREE VENKATESHWARA FAMILY RESTAURANT, Banquet Hall, Ramgiri, Nalgonda - 508001 9052760536, 9701426350
NIZAMABAD: HOTEL NIKHIL SAI INTERNATIONAL, Devi Theatre 'X' Road, Nizamabad-1 9345799777, 9247278110
KARIMNAGAR: HOTEL PRATHIMA REGENCY, Bustand Road, Mukarapura, Karimnagar- 505001 9491369993, 9291368261
WARANGAL: SUPRABHA HOTEL, Beside Chennai Shopping Mall, Nakkalagutta, Hanamkonda - 506001 9502390514, 8309175449
MAHBUBNAGAR: HIMALAYA FAMILY BANQUET HALL, Padmavathi Colony, Mahbubnagar - 509001 9676076033, 9985555713

PLEASE SCAN QR CODE FOR REGISTRATION

MALLA REDDY VISHWAVIDYAPEETH
(DEEMED TO BE UNIVERSITY)
Recognised under section 3 of The UGC Act, 1956 vide Notification No.9-4/2024-U.3(A) by Department of Higher Education, Ministry of Education Government of India.
Approved by AICTE, New Delhi
Maisammaguda, Dhulapally, Medchal (Dist) Hyderabad - 500100, Telangana

Sri Ch. Malla Reddy
FOUNDER CHAIRMAN
Malla Reddy Group of Institutions

CALL: 90631-34643 90631-34644

MRV - ENGINEERING COUNSELLING SCHEDULE FOR B.TECH ADMISSIONS - 2025
MAY 17TH, 18TH & 19TH

Rank/Percentage Eligibility	Actual Tuition Fee Per Year	Scholarship	Tuition Fee Per Year
TGEAPCET Rank (1 - 3000)(or) MRVCET-2025 /JEE Mains (above 97%)	2,50,000/-	2,50,000/-	Full Tuition Fee Waiver (Free)
TGEAPCET Rank (3001 – 30000) (or) MRVCET-2025 & JEE Mains(above 80%)(or) Intermediate marks (above 90%)	2,50,000/-	70,000/-	1,80,000/-
TGEAPCET Rank (30001 – 60000) (or) MRVCET-2025 & JEE Mains(70% - 80%) (or) Intermediate marks (80% - 90%)	2,50,000/-	50,000/-	2,00,000/-
TGEAPCET Rank (60001 – 80000) (or) MRVCET-2025 Qualified (or) Intermediate marks (70% - 80%)	2,50,000/-	25,000/-	2,25,000/-

Students Experiencing "Work Integrated Learning Program" Starting from First Year Onwards
BANK LOAN FACILITY AVAILABLE FOR ALL THE STUDENTS
www.mrvv.edu.in
admissions.engineering@mrvv.edu.in

COUNSELLING VENUES - MAY 17, 18 & 19 - 2025
HYDERABAD / RANGA REDDY / MEDCHAL: Malla Reddy Vishwavidyapeeth, Maisammaguda, Dhulapally, Medchal(Dt.) Hyderabad - 500 100
KHAMMAM: KHAMMAM LAKEVIEW CLUB, Kaviraj Nagar, Beside Gorlla Park, Khammam - 507002
NALGONDA: SREE VENKATESHWARA FAMILY RESTAURANT, Banquet Hall, Ramgiri, Nalgonda - 508001
NIZAMABAD: HOTEL NIKHIL SAI INTERNATIONAL, Devi Theatre 'X' Road, Nizamabad-1
KARIMNAGAR: HOTEL PRATHIMA REGENCY, Bustand Road, Mukarapura, Karimnagar- 505001
WARANGAL: SUPRABHA HOTEL, Beside Chennai Shopping Mall, Nakkalagutta, Hanamkonda - 506001
MAHBUBNAGAR: HIMALAYA FAMILY BANQUET HALL, Padmavathi Colony, Mahbubnagar - 509001

PLEASE SCAN QR CODE FOR REGISTRATION



ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులు

2 విభాగాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకులు నారాయణవే!

» టాప్ 10 లోపు 5, 100 లోపు 54 ర్యాంకులు

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఎప్‌సెట్-2025 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రి & ఫార్మసీ రెండు విభాగాల్లోనూ స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో చరిత్ర సృష్టించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు సింధూర నారాయణ, శరణి నారాయణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. టాప్ 10 లోపు 5 ర్యాంకులు, టాప్ 100లోపు 54 ర్యాంకులు, 500 లోపు 265 ర్యాంకులు తమ విద్యార్థులే సాధించారని వారు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో భరత్ చంద్ర, అగ్రి & ఫార్మసీ విభాగంలో పి. సాకెత్ రెడ్డి స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌లను సాధించారని వెల్లడించారు. తమ రెగ్యులర్ విద్యా ప్రణాళిక వల్లనే తమ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాటవాలను ప్రదర్శించారని తెలిపారు.



రామచరణ్‌రెడ్డి, సాయిసూర్యకార్తీక్, లలిత్ వరేణ్య, చాడ అక్షిత్

ఇంజనీరింగ్‌లో నెం.1 గా శ్రీ చైతన్య

» అగ్రి, ఫార్మాలో టాప్ 10లోపు 7 ర్యాంకులు

హైదరాబాద్, మే 11(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్‌లో నెం.1 గా, టాప్ 10 లోపు 6 ర్యాంకులు, టాప్ 100 లోపు 50 ర్యాంకులు, అగ్రి, ఫార్మాలో టాప్ 10లోపు 7 ర్యాంకులు శ్రీ చైతన్య విద్యార్థులు సాధించినట్లు సంస్థ డైరెక్టర్ సుష్మ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎప్‌సెట్-2025 ఫలితాల్లో ఇంజనీరింగ్, అగ్రి, ఫార్మాలో టాప్ ర్యాంకులతో నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ 100 లోపు మొత్తం 50 ర్యాంకులు, అగ్రి, ఫార్మా విభాగాల్లో టాప్ 20 లోపు 17 ర్యాంకులు, టాప్ 100లోపు మొత్తం 70ర్యాంకులు తమ విద్యార్థులే సాధించారని తెలిపారు. నిపుణులైన అధ్యాపక బృందం శిక్షణ వల్లే ఈ ఫలితాలు వచ్చాయన్నారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో అల్ఫోర్స్ అధినేత వి. నరేందర్‌రెడ్డి

ఎప్‌సెట్ ఫలితాల్లో అల్ఫోర్స్ విజయభేరి

సుభాష్‌నగర్ (కరీంనగర్), మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థలు విజయభేరి మోగించాయి. బి. వర్షిత్ (203), అది బాపిర్డోజ్ (206), ఎం. ప్రణీత్ (250), కె. మనోజ్‌కుమార్ (286), బి. శ్రీనిత్య (296), జి. కౌషల్‌ప్రియ (339), జి. రిషిత (438), జె. అనూష (447), కె. అర్చన (485), ఎండి అబ్దుల్‌జీషాన్ (551), సిహెచ్. శ్రీనిధి (567), ఎంజ రోహిత్‌రెడ్డి (606), అబుఉమేర (614), హాస్నమహావిష్ (639), పి. శ్రీనిత్యరెడ్డి (704), కె. శ్రీరామ్‌చరణ్ (732), కె. హాసిని (735), రాంసకోరిన్ (738), డి. సుమగ్నయ (752) ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్‌రెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఇందిరా గాంధీని గుర్తు చేసుకున్న సీఎం రేవంత్

భారత ఉక్కుమహిళ అంటూ 'ఎక్స్'లో పాత ఫొటోతో పోస్టు



హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): భారత ఉక్కు మహిళ.. అంటూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ యుద్ధ సమయంలో దేశ సైనికాధికారులతో ఉన్న పాత ఫొటోను సీఎం రేవంత్ రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం, కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో గతంలో ఇవే పరిస్థితుల్లో ఇందిరా గాంధీ వ్యవహరించిన తీరును ఆయన గుర్తు చేసుకున్నారు. కాగా, పహల్గాం ఉగ్ర దాడికి నిరసనగా కొద్దిరోజుల కింద నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలోనూ ఇందిరాగాంధీని దుర్గామాతగా అప్పటి ప్రతిపక్ష నేత వాజ్‌పేయి అభివర్ణించారన్న విషయాన్ని సీఎం ప్రస్తావించిన సంగతి తెలిసిందే..

పుష్కరఘాట్ పనుల్లో నాణ్యత పాటించండి

» మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మహదేవపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం పుష్కరఘాట్ పనుల్లో రాజీ పడొద్దని.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. సరస్వతి నది పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం కాళేశ్వరంలో దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజారామయ్యర్‌తో కలిసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో పనులను పరిశీలించారు. పనులు మందకొడిగా సాగుతుండటంపై అధికారులను మందలించారు. అనంతరం వీఐపీ ఘాట్ వద్ద అధికారులతో సమావేశం నిర్వహించారు. అవసరమైన శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

బీజేపీ బీసీలకు వ్యతిరేకం: పొన్నం

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): బీసీలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయమే చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఆ పార్టీలో అధికార పదవుల్లో బీసీలకు అవకాశం కల్పించని బీజేపీ.. గతంలో కులగణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించిందన్నారు. బీసీల విషయంలో కాంగ్రె‌స్‌పై బీజేపీ నేత లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఆదివారం ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, సంస్థలు, మేధావులు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను ప్రశంసిస్తుండగా బీజేపీ నాయకులు మాత్రం కాళ్లల్లో కట్టె పెట్టి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

21, 22 మరియు 25 సంవత్సరాల రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీస్ వేలం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ₹2,500.00 కోట్ల (ముఖ విలువ) మొత్తాన్ని వేలం ద్వారా విక్రయించడానికి ప్రతిపాదించింది.

మల్టిపుల్ ప్రైస్ ఫార్మాట్ క్రింద రాబడి ఆధారిత వేలం, భారతీయ రిజర్వ్ బ్యాంక్ కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ (E-Kuber) మీద మే 13, 2025 (మంగళవారం)న నిర్వహించబడుతుంది. పోటీ లేని స్కీమ్ ప్రకారం రిటైల్ డైరెక్ట్ పోర్టల్ (https://rbiretaildirect.org.in) ద్వారా కూడా వ్యక్తిగత ఇన్వెస్టర్‌లు బిడ్‌లు దాఖలు చేయవచ్చు.

మరింత సమాచారం కొరకు మే 09, 2025 (శుక్రవారం) తేదీ నాటి భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారి పత్రికా ప్రకటనను RBI వెబ్ సైట్ (www.rbi.org.in)ను చూడండి.

"మీకు డబ్బు ఆశ చూపుతూ వచ్చే ఇ-మెయిల్స్/ఎస్ఎంఎస్‌లకు/కాల్స్ వల్ల మీరు మోసపోవద్దు"

ఎప్ సెట్‌లో అబ్బాయిల హవా

ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకర్లంతా వారే.. మొదటి మూడు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే

» తెలంగాణ ఎప్‌సెట్-25 ఫలితాల విడుదల

» అగ్రికల్చర్, ఫార్మసీలో 87.82 శాతం, ఇంజనీరింగ్‌లో 73.26 శాతం ఉత్తీర్ణత



భరత్‌చంద్ర, ఇంజనీరింగ్ 1వ ర్యాంక్ | సాకేత్‌రెడ్డి అగ్రి, ఫార్మసీ 1వ ర్యాంక్ | రామచరణ్‌రెడ్డి ఇంజనీరింగ్ 2వ ర్యాంక్ | సూర్యకార్తీక్ ఇంజనీరింగ్ 3వ ర్యాంక్

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్‌సెట్-2025లో అబ్బాయిలు సత్తా చాటారు. ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకుల్లో అంతా బాలురే నిలిచారు. అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో తొమ్మిది ర్యాంకులను వారు కైవసం చేసుకున్నారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు 2,07,190 మంది విద్యార్థులు హాజరు కాగా.. 1,51,779 మంది (73.26%) ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 81,198 మంది హాజరు కాగా, 71,309 మంది విద్యార్థులు (87.82%) అర్హత సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్-10 ర్యాంకుల్లో మొదటి మూడు ర్యాంకులూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులకే దక్కాయి. వీరిలో పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుణానుపురం గ్రామానికి చెందిన పల్లా భరత్‌చంద్ర 150.05 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. నంద్యాల జిల్లా కోనాపురం గ్రామానికి చెందిన ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి 148.28 మార్కులతో రెండో ర్యాంకు సాధించాడు. ఇతడు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్‌లో ఇంటర్మీడియట్ చదివాడు. కాగా, విజయనగరం జిల్లాకు చెందిన పమ్మిన హేమసాయి సూర్య కార్తీక్ 147.08 మార్కులతో మూడోస్థానం పొందాడు. కాగా, ఫార్మసీ, అగ్రికల్చర్‌లో హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి 141.68 మార్కులతో టాపర్‌గా నిలవగా, కరీంనగర్ విద్యార్థి సబ్బాని లలిత్ వరేణ్య 140.47 మార్కులతో రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన చాడ అక్షిత్ 140 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు.

ఉత్తీర్ణత శాతంలో అమ్మాయిలదే పైచేయి

ఎప్‌సెట్‌లో రెండు విభాగాల్లోనూ అమ్మాయిల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా నమోదైంది. ఇంజనీరింగ్ విభాగంలో బాలురు 72.79%, బాలికలు 73.88% మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక అగ్రికల్చర్, ఫార్మసీలో బాలురు 86.29%, బాలికలు 88.32% ఉత్తీర్ణత సాధించారు. కాగా, మొత్తం ఫలితాల్లో గత మూడేళ్లతో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం తగ్గింది. 2024లో ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణత 74.98 శాతం నమోదు కాగా, 2023లో 80.34%, 2022లో 80.42% ఉంది. అగ్రికల్చర్, ఫార్మసీలో 2024లో 89.67%, 2023లో 86.31%, 2022లో 88.34 శాతం నమోదైంది.

సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

ఎప్‌సెట్ ఫలితాల్లో గురుకుల విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. సాంఘిక సంక్షేమ గురుకులాల నుంచి ఇంజనీరింగ్ విభాగంలో 953 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై అందరూ ఉత్తీర్ణత సాధించారని గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో 859 మంది విద్యార్థులు హాజరు కాగా, 857 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో నార్సింగ్ కాలేజీకి చెందిన బి.ప్రవళిక రాష్ట్రస్థాయిలో 1091 ర్యాంకు, ఫలక్‌నుమా కాలేజీకి చెందిన చైతన్య 1769 ర్యాంకు సాధించారని వెల్లడించారు. ఐదువేల లోపు 13 మంది, 10 వేల లోపు ర్యాంకులు 45 మంది, 20 వేలలోపు ర్యాంకులు 136 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు. అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో 1000లోపు ర్యాంకులు 19 మంది, 5వేలలోపు 67 మంది, 10 వేలలోపు 183 మంది, 20 వేలలోపు ర్యాంకులు 387 మంది సాధించినట్లు వివరించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు, అధ్యాపకులకు గురుకుల కార్యదర్శి అభినందనలు తెలిపారు. ఇక గిరిజన గురుకుల విద్యాసంస్థల నుంచి 750 మంది ఎప్‌సెట్‌కు హాజరుకాగా.. 24మంది విద్యార్థులకు 5వేల లోపు, 34మంది 10 వేల లోపు ర్యాంకులు సాధించారని ఎస్టీ గురుకుల సెక్రటరీ సీతాలక్ష్మి తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో విద్యావతి యషశ్విని 649 (వరంగల్), కేతావత్ అఖిల 901 (దేవరకొండ) ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు.

ఇంజనీరింగ్ టాప్-10 ర్యాంకర్లు, మార్కులు

1. పల్లా భరత్‌చంద్ర - 150.05
2. ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి - 148.28
3. పమ్మిన హేమసాయి సూర్య కార్తీక్ - 147.08
4. లక్ష్మీభార్గవ్ మెండె - 146.15
5. మంత్రిరెడ్డి వెంకటగణేష్ రాయల్ - 144.05
6. సుంకర సాయిరిశాంత్ రెడ్డి - 143.72
7. రుష్మిత్ బండారి - 142.57
8. బనిబ్రత మాజీ - 141.08
9. కొత్త ధనుష్‌రెడ్డి - 140.24
10. కొమ్మ శ్రీకార్తీక్ - 138.25

అగ్రి, ఫార్మసీ టాప్-10 ర్యాంకర్లు, మార్కులు

1. సాకేత్‌రెడ్డి పెద్దక్కగారి - 141.68
2. సబ్బాని లలిత్ వరేణ్య - 140.47
3. చాడ అక్షిత్ - 140
4. పెద్దింటి రాచల శాయినంద్ - 138.82
5. బ్రహ్మణి రెండ్ల - 138.71
6. గుమ్మడిదల తేజస్ - 137.82
7. కొలన్ అభిరానంద్ రెడ్డి - 137.63
8. భానుప్రకాష్‌రెడ్డి సాధు - 136.70
9. అర్జా శామ్యూల్ సాత్విక్ - 136.67
10. శశికిరణ్‌రెడ్డి ఎద్దుల - 136.49

టాపర్ల చూపంతా జాతీయ విద్యాసంస్థల వైపే!

హైదరాబాద్ సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఫలితాల్లో టాప్ ర్యాంకులు సాధించిన వారిలో అత్యధిక మంది గ్రేటర్ హైదరాబాద్‌కు చెందినవారే ఉన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో 8 మంది, అగ్రికల్చర్, ఫార్మసీలో ఏడుగురు నగరానికి చెందిన విద్యార్థులు టాప్-10 ర్యాంకుల్లో నిలిచారు. అయితే.. వీరిలో ఎవరూ రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విద్యాసంస్థల్లో చదివేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇంజనీరింగ్ విభాగంలో టాపర్లంతా జాతీయ విద్యాసంస్థలైన ఐఐటీలు, ఐఐఐటీల వైపు చూస్తుండగా, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాపర్లుగా నిలిచినవారంతా డాక్టర్లుగా స్థిరపడాలనే అభిప్రాయాలతో మెడికల్ కాలేజీల వైపు చూస్తున్నారు.

విజయనగరం విద్యార్థికి మూడో ర్యాంకు


ఎప్‌సెట్‌లో ఏపీలోని విజయనగరం జిల్లాకు చెందిన బి.హేమసాయి సూర్యకార్తీక్ మూడోర్యాంకు సాధించాడు. విజయనగరంలోని అయ్యన్నపేటకు చెందిన కార్తీక్ జేఈఈ మెయిన్స్‌లో ఆలిండియాలో 75 ర్యాంకు పొందాడు.

డాక్టర్‌ను అవుతా

ఎప్‌సెట్ ఫలితాల్లో మొదటి ర్యాంకు రావడం సంతోషంగా ఉంది. అయితే.. నీట్ పరీక్షలో మంచి ర్యాంకుతో ఎంబీబీఎస్ చదివి డాక్టర్‌ను కావాలనేది నా కల. మా తల్లి దండ్రులు శ్రీకాంత్‌రెడ్డి, సుదీషణ.. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు.

- సాకేత్‌రెడ్డి, అగ్రికల్చర్, ఫార్మసీ టాప్ ర్యాంకర్

లోకం తీరు



'మన్యం' విద్యార్థికి టాప్ ర్యాంక్

జియ్యమ్మవలస: తెలంగాణ ఎప్‌సెట్ ఇంజనీరింగ్ విభాగంలో ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా విద్యార్థి సత్తా చాటాడు. కొమరాడ మండలం గుణానుపురం గ్రామానికి చెందిన పల్లా భరత్‌చంద్ర మొదటి ర్యాంకు సాధించాడు. మొత్తంగా 99.99 శాతం మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. జేఈఈ మెయిన్స్ 2025లో భరత్‌చంద్ర ఆలిండియా 121వ ర్యాంకు, ఆలిండియా ఓబీసీ కోటాలో 17వ ర్యాంకు సాధించాడు. భరత్‌చంద్ర తండ్రి రామకృష్ణ విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలో ఉన్న మెరైన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. తల్లి దమయంతి శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలంలోని బెలమం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. మదర్స్‌డే రోజున తన కుమారుడు మంచి బహుమతి ఇచ్చాడంటూ భరత్‌చంద్ర తల్లి దమయంతి 'ఆంధ్రజ్యోతి'తో సంతోషాన్ని పంచుకున్నారు.

ముంబై ఐఐటీలో చదువుతా

ఇంజనీరింగ్ రెండో ర్యాంకర్ రామచరణ్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ: ఎప్‌సెట్‌లో రెండో ర్యాంకు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని రామచరణ్‌రెడ్డి అన్నాడు. అయితే ముంబై ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదవటమే తన తదుపరి లక్ష్యమని చెప్పాడు. జేఈఈ మెయిన్స్‌లో 51వ ర్యాంకు సాధించిన రామచరణ్ రెడ్డి ప్రస్తుతం అడ్వాన్స్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నాడు. రామచరణ్‌రెడ్డి స్వస్థలం నంద్యాల జిల్లా కోనాపురం గ్రామం. కాగా, హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఇంటర్మీడియట్ చదివాడు. రామచరణ్ తండ్రి కృష్ణారెడ్డి నంద్యాలకు సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తుండగా, తల్లి సచివాలయం ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు.

సీఎం రేవంత్, కాంగ్రెస్‌పై మళ్లీ నోరు జారితే..

నడిరోడ్డుపై బట్టలిప్పి గుంజీలు తీయిస్త

» ఇప్పటికైనా నల్లికుట్ల రాజకీయం మానుకో

» నియోజకవర్గ సమస్యలపై సీఎంను ఏనాడైనా కలిశావా?

» నీ పార్టీలో పదవి రాక సైకోలా మారావు

» నువ్వు పార్లమెంటరీ భాషలో ప్రశ్నిస్తే

» అదే భాషలో సమాధానం ఇస్తాం

» బూతులు మాట్లాడితే.. బూతులతోనే సమాధానం

» నువ్వు అడవిలో తుపాకులు పడితే..

» మేము జనంలోనే తుపాకులు పట్టినోళ్లం

» కాంగ్రెస్ పార్టీ జోలికొస్తే.. ఊడదీసుడే!

» ఈటల రాజేందర్‌పై జగ్గారెడ్డి ఫైర్



హైదరాబాద్, మే 11(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీలపై మరోమారు మళ్లీ నోరు జారితే బట్టలిప్పి నడిరోడ్డుపై గుంజీలు తీయిస్తానంటూ బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైనా ఆయన నల్లికుట్ల రాజకీయాలు మానుకోవాలంటూ హితవు పలికారు. గాంధీభవన్‌లో ఆదివారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌పైన ఈటల రాజేందర్ తన పరిధిని దాటి మాట్లాడాడని, అందుకే తానూ పరిధిని దాటి సమాధానం ఇస్తున్నానన్నారు. నియోజకవర్గ సమస్యలపైన సీఎం రేవంత్‌రెడ్డిని ఈటల ఏనాడైనా కలిశారా అంటూ నిలదీశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కావాలని కలలు కన్న ఈటల రాజేందర్‌కు అవి రాకపోయే సరికి సైకోలాగా మారాడన్నారు. తన పార్టీలో పదవి కోసమే సీఎం రేవంత్‌ను తిడుతున్నాడని పేర్కొన్నారు. "ఏదైనా విషయం ఉంటే సీఎంను ప్రశ్నించు.. డిమాండ్ చేయి! అంతే కానీ.. సీఎంను పట్టుకుని కొడకా అంటావేంటిరా? ఏం భాషరా అది? సీనియర్ నాయకుడు.. బాధ్యత గల ఎంపీ లెక్క నీ మాటలు లేవు. రెగ్యులర్‌గా గంజాయి తాగే వాడే ఇలాంటి భాష మాట్లాడతడు. ఏం.. నిన్ను అనలేమా.. కొడకా అని? మేము తిట్టడం మొదలెడితే ఉరేసుకుని చస్తవు!" అంటూ ఈటలపై ఫైర్ అయ్యారు. పదవి రాక నిరాశతో మాట్లాడుతున్నాడన్న జాలితో ఈటల రాజేందర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి వదిలేస్తుండొచ్చునని, కానీ తాము అలా వదిలేయమన్నారు. ఈటల.. పార్లమెంటరీ భాషలో ప్రశ్నిస్తే అదే భాషలో సమాధానం ఇస్తామని చెప్పారు. బూతులు మాట్లాడితే బూతులతోనే సమాధానం చెబుతామన్నారు. గతంలో ఎప్పుడూ కులం గురించి చెప్పుకోని ఈటల రాజేందర్.. ఈ మధ్య కుల రాజకీయాలూ చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రూపాయి తెప్పించే సోయి కూడా లేదన్నారు. "ఎంపీసీ.. నేను తోపుని అనుకోకు. అడవిలో తుపాకులు పట్టిన అని అనుకుంటున్నవేమో! మేము జనంలోనే తుపాకులు పట్టినోళ్లం. ఇంకోసారి సీఎం రేవంత్, కాంగ్రెస్ జోలికి వస్తే ఊడదీసుడేనంటూ హెచ్చరించారు. తాము సాఫ్ట్‌గా ఉంటే. సాఫ్టుగాను, మొరటుగా ఉంటే మొరటుగాను సమాధానం ఇస్తామని జగ్గారెడ్డి అన్నారు.

ఈటల వ్యాఖ్యలు సరి కాదు

ఆ నోటీసులతో హైడ్రాకు సంబంధం లేదు: రంగనాథ్

హైదరాబాద్ సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బాచుపల్లి తహశీల్దార్ స్థానికంగా ఉన్న రెండు అపార్ట్‌మెంట్లకు ఇచ్చిన నోటీసులతో హైడ్రాకు సంబంధం లేదని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ నోటీసులను హైడ్రాకు ముడిపెడుతూ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు సబబు కాదని ఆదివారం ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. తహశీల్దార్ నోటీసులు ఎందుకిచ్చారో తెలుసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. ప్రతి నోటీసు, కూల్చివేతను హైడ్రాకు ఆపాదించి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం దురదృష్టకరమన్నారు. బడా భూకబ్జాదారుల విషయంలో కఠినంగా వ్యవహరించే హైడ్రా.. సామాన్యులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. సచివాలయంలో కలిసినప్పుడు వచ్చిన చర్చలో హైడ్రా కార్యకలాపాలను తాను ఈటలకు స్పష్టంగా వివరించానన్నారు. హైడ్రా పని తీరుపై ప్రజలు స్పష్టతతో ఉన్నారని, అనవసరమైన ఆరోపణలు చేసి ప్రజలను అయోమయానికి గురి చేయొద్దని సూచించారు. 2024 జూలై 24 కంటే ముందు నిర్మించిన నివాసాలు, అనుమతులు తీసుకున్న వాణిజ్య సముదాయాల జోలికి హైడ్రా వెళ్లదని ఆయన చెప్పారు.

మతి తప్పి మాట్లాడుతున్నడు: ఆది శ్రీనివాస్

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్.. మర్యాదస్తుడనుకుంటే.. మతి తప్పి మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. తన పార్టీలో పదవుల కోసం సీఎం రేవంత్‌రెడ్డిపై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. 'బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలంటే పార్టీ అధిష్ఠానాన్ని కాకా పట్టుకోవాలే కానీ.. మా సీఎం రేవంత్‌ను తిడితే పదవి వస్తుందనుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనం. ఈటల నీచ భాషను ఆపకపోతే.. మేం ఆ భాషలోకే దిగాల్సి వస్తుంది' అంటూ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీ నుంచి వచ్చేదెలా?

» భారత్, పాక్ ఉద్రిక్తతలతో వర్సిటీలకు సెలవులు

» రైళ్లు కిటకిట.. రిజర్వేషన్ దొరక్క విద్యార్థుల కష్టాలు

» విధిలేక ఏపీ భవన్‌కు విద్యార్థులు

» వసతి కల్పిస్తున్న అధికారులు

విజయవాడ/న్యూఢిల్లీ, మే 11 (ఆంధ్రజ్యోతి): భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని పలు యూనివర్సిటీలు బీటెక్ రెండో సెమిస్టర్ పరీక్షలను రద్దు చేశాయి. ఆగస్టుకు పరీక్షలను వాయిదా వేశాయి. విద్యార్థులకు సెలవులిచ్చి, వారి స్వస్థలాలకు వెళ్లిపోవాలని ఆదేశించాయి. ఏపీలోని ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన వందలాది మంది విద్యార్థులు ఢిల్లీలోని పలు యూనివర్సిటీల్లో చదువుకుంటున్నారు. వీరంతా స్వస్థలాలకు రావడానికి రైళ్లలో రిజర్వేషన్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్సిటీల్లోని హాస్టళ్లను కూడా మూసివేయడంతో విద్యార్థుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఢిల్లీతోపాటు హరియాణా, ఛండీగఢ్, పంజాబ్‌లలోని వివిధ వర్సిటీల్లో చదువుకుంటున్న కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల విద్యార్థులదీ ఇదే పరిస్థితి. కొంతమంది విద్యార్థులు వారి తల్లిదండ్రుల సూచన మేరకు ఏపీ భవన్‌కు చేరుకుంటున్నారు. ఏపీ భవన్‌లో అధికారులు వసతి కల్పించి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి అధికారులే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైళ్లలో రిజర్వేషన్ కల్పించి, విద్యార్థులను స్వస్థలాలకు పంపిస్తున్నారు. ఢిల్లీ నుంచి రావాల్సిన విద్యార్థులు వందల సంఖ్యలో ఉండటంతో రాజధాని, జీటీ ఎక్స్‌ప్రెస్ తదితర రైళ్లలో అసలు రిజర్వేషనే దొరకడం లేదు. దీంతో విద్యార్థులు తక్షణం రావాలంటే విమానాలను ఆశ్రయించాల్సి వస్తోంది. విమానాలకు డిమాండ్ ఏర్పడటంతో ఇదే అదనుగా చార్జీలు పెంచేశారు. ఢిల్లీ నుంచి విజయవాడ వరకు రూ.7,500 ఉండే చార్జీని రూ.9,000 నుంచి రూ.10,000 వరకు వసూలు చేస్తున్నారు. అంత భారీ ఖర్చు పెట్టలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్లను నడపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఏపీ భవన్‌కు మరో 100 మంది

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో ఏపీ విద్యార్థులు ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్‌భవన్‌కు చేరుకుంటున్నారు. ఆదివారం సుమారు 100 మంది విద్యార్థులు ఏపీభవన్‌కు చేరుకున్నారు. ఇప్పటివరకు 350 మంది విద్యార్థులు రాగా, వారిలో 90 మందిని రాష్ట్ర ప్రభుత్వం స్వస్థలాలకు పంపించింది. ప్రస్తుతం 260 మంది విద్యార్థులు ఏపీభవన్ సంరక్షణలో ఉన్నారు. వారంతా స్వస్థలాలకు చేరుకునేందుకు రైలు టికెట్ కన్ఫర్మేషన్ చేయించడంతోపాటు స్థానిక ప్రయాణ ఖర్చులు కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. కాగా, తెలంగాణ భవన్‌కు ఇప్పటి వరకు 86 మంది విద్యార్థులు చేరుకోగా, వారిలో 26 మందికి రవాణా సౌకర్యాలు కల్పించి ఇళ్లకు పంపించామని తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. విద్యార్థులకు వసతి, భోజనం, ఇతర సౌకర్యాల కల్పనలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు.

ప్యాలెస్ నుంచి ఎప్‌సెట్ ఫలితాల విడుదలా?

రేవంత్ అహంభావానికి నిదర్శనం: హరీశ్

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఎప్‌సెట్-2025 ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి తన జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి విడుదల చేయడం అహంభావానికి నిదర్శనమని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఈ చర్య రేవంత్ పాలనావిధానం, విద్యార్థులపై ఆయనకున్న చులకన భావం తెలియజేస్తోందని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు. గతంలో సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని, ప్రాజెక్టుకు అనుమతుల్లేవని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చేస్తున్న అబద్ధపు ప్రచారం.. పరాకాష్టకు చేరుకుందన్నారు.

బాధపడొద్దు.. బాధ్యత తీసుకుంటా

గల్ఫ్ బాధిత కుటుంబానికి కేటీఆర్ భరోసా

సిరిసిల్ల/హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): సౌదీ అరేబియాలో 15 రోజుల క్రితం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన మంద మహేశ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండేపల్లిలో ఉన్న మహేశ్ కుటుంబసభ్యులను ఆదివారం పరామర్శించారు. సొంత ఖర్చులతో మహేశ్‌ను భారత్‌కు తీసుకొచ్చి అన్ని విధాలుగానూ ఆదుకుంటానని బాధపడొద్దని భరోసా ఇచ్చారు. మహేశ్‌తో ఫోన్‌లో మాట్లాడి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కాగా, ఈ విశ్వంలో అత్యంత గొప్ప ప్రేమను పంచేది తల్లి మాత్రమేనని.. ఎంతో గొప్పవారిని మనకు అందించిన మాతృమూర్తులకు వందనం అంటూ కేటీఆర్ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఎక్స్ వేదికగా.. అమ్మలను అభినందించారు.

నేటి నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో స్లాట్ బుకింగ్

- వచ్చే నెలాఖరుకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు
- అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్, మే11 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రారంభించిన స్లాట్ బుకింగ్ విధానం సోమవారం(12వ తేదీ) నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలులోకి రానుంది. అలాగే, జూన్ నెలాఖరు కల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఓ ప్రకటన చేశారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని తొలుత 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రారంభించామని, దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రద్దీ, పని ఒత్తిడి అధికంగా ఉన్న కార్యాలయాల్లో అదనపు సబ్ రిజిస్ట్రార్‌లను నియమిస్తున్నామని చెప్పారు. కుత్బుల్లాపూర్‌లో ఇద్దరు అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమించామని తెలిపారు. ఉప్పల్, మహేశ్వరం, మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు సిబ్బందిని నియమించడం ద్వారా స్లాట్ బుకింగ్ అమలు చేయనున్నామని వివరించారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో ఉంచుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని పునర్‌వ్యవస్థీకరిస్తున్నామని, అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ క్రమంలోనే రంగారెడ్డి జిల్లా చంపాపేట, సరూర్‌నగర్ పరిధిని విలీనం చేశామని, షాద్‌నగర్, ఫరూక్‌నగర్ కలిపామని, సిద్దిపేట, సిద్దిపేట రూరల్ సబ్ రిజిస్ట్రార్‌లను విలీనం చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

హక్కులను హరిస్తున్న పాలకులు

- పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్

వడ్డెపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): పాలకులు రాజ్యాంగం ద్వారా పౌరులకు సంక్రమించిన హక్కులను హరిస్తున్నారని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా మూడో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆదివాసీలపై అకృత్యాలు చూడలేకే మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన తీసుకొచ్చారన్నారు. మావోయిస్టులకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా డెడ్‌లైన్ పెట్టడం సబబు కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం అపారమైన ఖనిజ సంపదను కొల్లగొట్టేందుకు కుయుక్తులు పన్నుతోందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు ఆరోపించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, మావోయిస్టులతో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో పాటు కేంద్రం చర్చలు జరుపాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పి.రమేశ్‌చందర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

నేడు బుద్ధవనానికి అందాల భామలు

నాగార్జునసాగర్‌కు మిస్‌వరల్డ్ ప్రతినిధుల రాక.. ప్రత్యేక బస్సుల్లో తీసుకెళ్లనున్న అధికారులు

- 2 వేల మంది పోలీసులతో బందోబస్తు

హైదరాబాద్/నాగార్జునసాగర్, మే 11(ఆంధ్రజ్యోతి): మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొంటున్న వివిధ దేశాల సుందరీమణులు సోమవారం బుద్ధపూర్ణిమను పురస్కరించుకొని నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని సందర్శించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 110 దేశాలకు చెందిన అందగత్తెలు మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొంటుండగా.. ఆసియా దేశాల నుంచి వచ్చినవారు మాత్రం బుద్ధవనం సందర్శనకు వెళ్లనున్నారు. బౌద్ధమతంపై విశ్వాసం, బుద్ధుని చరిత్ర తెలుసుకోవాలనే ఆసక్తి గల 30 దేశాలకు చెందిన మిస్‌వరల్డ్ పోటీదారులు బౌద్ధ థీమ్‌పార్క్‌లోని స్థూపంలో బుద్ధుని విగ్రహాల చెంత జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రత్యేకించి ఆయా దేశాల ఆచారాలు, సంప్రదాయాల ప్రకారం ప్రార్థనలు నిర్వహించనున్నారు. సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి భారీ బందోబస్తు మధ్య పర్యాటక అభివృద్ధిసంస్థ ప్రత్యేక బస్సులో వీరిని నాగార్జునసాగర్‌కు తీసుకువెళ్లనున్నారు. మధ్యలో నల్లగొండ జిల్లా చింతపల్లి సమీపంలోని అతిథిగృహం వద్ద కొంతసేపు ఆగుతారు. అక్కడ పర్యాటక సంస్థ విజయ్ విహార్‌లో కొంతసేపు విశ్రాంతి తీసుకుని ఫొటో సెషన్ తర్వాత అక్కడినుంచి నేరుగా బుద్ధవనం చేరుకుంటారు. లంబాడా కళాకారులు మిస్‌వరల్డ్ ప్రతినిధులకు సంప్రదాయ నృత్యంతో స్వాగతం పలుకుతారు.



హైదరాబాద్ హైటెక్స్‌లో సందడి చేస్తున్న వివిధ దేశాలకు చెందిన అందాల భామలు

ఆచార్య నాగార్జునుడు నడయాడిన నేల..

బుద్ధుని ప్రియశిష్యుడు ఆచార్య నాగార్జునుడు నడయాడిన కృష్ణా నదీతీరం నాగార్జునసాగర్ జలాల సమీపంలో 274 ఎకరాల విస్తీర్ణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా బుద్ధవనం, బౌద్ధ థీమ్ పార్క్‌ను అభివృద్ధి చేశాయి. ఇక్కడ బుద్ధుని జీవితం, బోధనలు, బౌద్ధకళ, సంస్కృతిని ప్రదర్శించే పలు నిర్మాణాలు పూర్తి చేశారు. మిస్‌వరల్డ్ పోటీదారులు ఇక్కడ ధ్యానం చేసిన తర్వాత 25 మంది బౌద్ధ సన్యాసులు బైలికుప్ప మహాబోధి పూజలు నిర్వహిస్తారు. పురావస్తు నిపుణుడు శివనాగిరెడ్డి బుద్ధవనం ప్రాజెక్టు ప్రాముఖ్యత, ప్రాశస్త్యంను వివరిస్తారు. కాగా, బుద్ధవనం ప్రాజెక్టునకు ప్రపంచ వ్యాప్తంగా ప్రాధాన్యం లభించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అందాల భామల క్షేత్రస్థాయి పర్యటనలకు కార్యాచరణ రూపొందించారు. వీరు బుద్ధవనం ప్రాజెక్టును సందర్శించడం ద్వారా తెలంగాణలో పర్యాటక రంగం మరింత బలపడడానికి, విదేశీ సందర్శకుల సంఖ్యను పెంచుకునేందుకు తద్వారా సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందాల భామల రాక నేపథ్యంలో పర్యాటక శాఖ అధికారులు బుద్ధవనాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. మహాస్థూపం, బుద్ధ పాదాలవద్ద లేజర్ లైట్లు, జతాక వనంలో ఓపెన్ థియేటర్ ఏర్పాటు చేశారు. స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఐదు పడకలతో ప్రత్యేక వార్డును సిద్ధం చేశారు. కాగా, మిస్ వరల్డ్ పోటీదారుల రాక సందర్భంగా 2వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు.

పోలీసుల డ్రెస్ రిహార్సల్స్

తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో నేటి నుంచి మిస్ వరల్డ్ పోటీదారులు పర్యటించనున్నారు. పర్యాటక, చారిత్రక ప్రదేశాలను వారు సందర్శించనున్నారు. 14 ప్రాంతాల్లో మిస్ వరల్డ్ పోటీదారులు పర్యటించనున్న నేపథ్యంలో ఆయా జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు ఇప్పటికే అప్రమత్తమయ్యారు. బుద్ధవనం, లాడ్‌బజార్, చౌమహల్లా ప్యాలెస్, రామప్పగుడి, యాదగిరిగుట్ట,పోచంపల్లి, ఏఐజీ ఆసుపత్రి, పిల్లలమర్రి, రామోజీ ఫిలింసిటీ, తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, ఉప్పల్ స్టేడియం,శిల్పారామం తదితర ప్రాంతాల్లో మిస్ వరల్డ్ పోటీదారులు బృందాలుగా పర్యటించనున్నారు. ఒకొక్క పర్యటనలో కనీసం 25 మంది ఉండేలా షెడ్యూల్ ఖరారయినట్లు సమాచారం. ఈ క్రమంలో అత్యంత హైసెక్యూరిటీ ఏర్పాట్లు జరిగాయని, అనుక్షణం భద్రతను డీజీపీ జితేందర్ సమీక్షిస్తున్నారని తెలుస్తోంది. మరోవైపు మిస్‌వరల్డ్ పోటీలకు సంబంధించి నోడల్ ఆఫీసర్ అయిన స్టీఫెన్ రవీంద్ర కంట్రోల్ కమాండ్ సెంటర్ నుంచి పర్యటనను పర్యవేక్షించనున్నారు.



నీరా సేవించిన భామలు

మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన అందాల భామలు కొంతమంది తెలంగాణలోని తాటి ముంజలు తిన్నారు. కల్లు నుంచి వచ్చే నీరాను కూడా సేవించారు. రుచి బాగుందంటూ లొట్టలేసుకుంటూ ముంజలు తినడం అక్కడున్నవారికి కూడా నోరూరించింది.



విద్యుద్దీపాల వెలుగుల్లో నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం

రేపు అందాల భామల హెరిటేజ్ వాక్

హైదరాబాద్ సిటీ/చార్మినార్: హైదరాబాద్ నగర వారసత్వాన్ని, సాంస్కృతిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో మిస్ వరల్డ్-2025 హెరిటేజ్ వాక్ ను ఈ నెల-13న హైదరాబాద్ చార్మినార్‌లో నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం కోసం పర్యాటకశాఖ సంచాలకులు జెడ్.హన్మంతు, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, అదనపు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్, సౌత్ జోన్ డీసీపీ స్నేహా మెహరా, జీహెచ్‌ఎంసీ, వైద్య ఆరోగ్య శాఖ, సమాచారం శాఖ అలాగే ఈవెంట్ భాగస్వాములతో కలిసి చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్ ప్రాంతాల్లో సందర్శించి ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించి, ట్రయల్‌రన్ నిర్వహించారు. ఈ మూడు ప్రాంతాల్లో సందర్శించే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా పటిష్ఠ చర్యలతో పాటు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. హెరిటేజ్ వాక్ రూట్ మ్యాప్‌ను అధికారులతో కలిసి సీపీ సీవీ ఆనంద్ పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులు సనా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక వెబ్ మరియు యూట్యూబ్ మీడియా ప్రతినిధులతో సమావేశమై, వాక్ రోజున పాటించాల్సిన అంశాలు, ప్రొటోకాల్‌ను వివరించారు. మిస్ వరల్డ్ పోటీదారులు, 500న మందికి పైగా అతిథులు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు, విదేశీ రాయబారులు తదితరులు చౌమహల్లా ప్యాలెస్‌ను సందర్శించి, అక్కడ నిర్వహించనున్న సంగీత కార్యక్రమం అలాగే విందులో పాల్గొంటారని తెలిపారు

రాష్ట్రంలో నేడు, రేపు వర్షాలు

- రేపు దక్షిణ అండమాన్‌కు నైరుతి రుతు పవనాలు

హైదరాబాద్, మే 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో సోమ, మంగళవారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో అత్యధికంగా 6, పెద్దపల్లిలో 2.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో అత్యధికంగా 41.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదుకాగా, వికారాబాద్‌లో అత్యల్పంగా 39 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. కాగా, నైరుతి రుతుపవనాలు ఈనెల 13వ తేదీన దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఆగ్నేయ బంగాళాఖాతంలో ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఆ తర్వాత 4-5 రోజుల్లో దక్షిణ అరేబియా సముద్రం, కొమరిన్ ప్రాంతం, దక్షిణ, మధ్య బంగాళాఖాతం, అండమాన్‌లో అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయని తెలిపింది.

ఇక మెడికల్ కాలేజీలకు ర్యాంకింగ్స్

- విభిన్న అంశాల్లో రేటింగ్ ద్వారా అంచనా
- ఆన్‌లైన్‌లో అందుబాటులోకి ముసాయిదా

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలలకు ర్యాంకింగ్ ఇవ్వాలనే యోచనతో జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ) ఉంది. ఇందులో భాగంగా వైద్య సంస్థల ప్రమాణాలను అంచనా వేయడానికి ఒక ముసాయిదాను రూపొందించి తన అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. ఈ ప్రణాళికపై ప్రజలు, నిపుణుల నుంచి అభిప్రాయాలు, సూచనలను ఆహ్వానిస్తోంది. మొత్తం 11 రకాల ప్రమాణాలు, 78 పారామీటర్ల ఆధారంగా కళాశాలల ప్రమాణాలను అంచనా వేస్తుంది. ప్రజలు, నిపుణుల నుంచి వచ్చే అభిప్రాయాలను ఎన్‌ఎంసీ పరిగణలోకి తీసుకుని ప్రమాణాలకు సంబంధించిన మార్గదర్శకాలను తుది ముసాయిదాలో విడుదల చేస్తుంది. ఆ మేరకు ప్రమాణాలు, మార్గదర్శకాలు పాటించే వైద్య కళాశాలలకు అక్రిడేషన్, ర్యాంకింగ్స్‌ను ఇవ్వనున్నామని ఎన్‌ఎంసీ వెల్లడించింది.

కరాచీ పేరు మార్పు కోసం బేకరీపై బీజేపీ దాడి

- శంషాబాద్‌లో ఘటన.. కేసు నమోదు
- కరాచీ బేకరీపై దాడి హేయం: మంత్రి సీతక్క

శంషాబాద్ రూరల్/ హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల బేకరీకి గల కరాచీ పేరు మార్చాలని కోరుతూ ఆ బేకరీపై బీజేపీ నేతలు దాడి చేసిన ఘటన రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం పాకిస్తాన్‌లోని కరాచీ పట్టణం పేరుతో మనదేశంలో బేకరీ ఉండకూడదని శనివారం కొందరు బీజేపీ నాయకులు ఆ బేకరీపై దాడి చేశారు. దాని పేరు మార్చాలని డిమాండ్ చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్తాన్ ముర్దాబాద్, భారత్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బీజేపీ నేతలను సముదాయించి.. బేకరీ పేరు కనబడకుండా నల్లని బట్ట కప్పడంతో సమస్య సద్దుమణిగింది. బేకరీ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రాజకీయ లబ్ధి కోసం విద్వేషాలు రెచ్చగొట్టొద్దు: మంత్రి సీతక్క

కరాచీ బేకరీపై బీజేపీ నేతలు దాడి చేయడం హేయమైన చర్య అని మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం విద్వేషాలు రెచ్చగొట్టడం తగదని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశ విభజన సమయంలో హిందువులైన కరంచంద్ కుటుంబం హైదరాబాద్‌కు వచ్చి స్థిర పడటంతోపాటు కరాచీ బేకరీ స్థాపించారని తెలిపారు. ఈ దేశ బిడ్డలదే కరాచీ బేకరీ అని స్పష్టంచేశారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సొంత రాష్ట్రం గుజరాత్‌తోపాటు పలు రాష్ట్రాల్లో వ్యాపారం నిర్వహిస్తున్న కరాచీ బేకరీపై బీజేపీ నేతల దాడి సరికాదన్నారు. కరాచీ బేకరీకి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సీతక్క వెల్లడించారు.


సైన్యానికి అండగా మేము సైతం

- ప్రతిజ్ఞ చేసిన ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్లు

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌లో అవసరమైతే తమ వంతు పాత్ర పోషిస్తామని తెలంగాణ ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్లు స్పష్టం చేశారు. పాకిస్థాన్‌కు దీటుగా బదులిస్తున్న మన సైన్యానికి వైద్య సేవలందించేందుకు సిద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్లు ప్రతిజ్ఞ చేశారు. శనివారం సాయంత్రం కోఠిలోని వైద్య విద్య సంచాలకుల కార్యాలయంలో మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఎటువంటి పరిస్థితుల్లోనైనా సేవలందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

కారు, డీసీఎం ఢీ.. తండ్రి, కూతురు మృతి

- నిర్మల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



అశోక్, కృతిక (ఫైల్)

నిర్మల్ రూరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా నీలాయిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న కారు.. ముందు ఉన్న డీసీఎంను ఢీకొట్టిన ఘటనలో కారులో ఉన్న తండ్రి, అతని కుమార్తె మరణించారు. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో ఆదిలాబాద్‌కు చెందిన బండి అశోక్(49) అతని కుమార్తె కృతిక(21) ప్రాణా లు కోల్పోయారు. ఆదిలాబాద్, రవీంద్రనగర్ కాలనీకి చెందిన బండి అశోక్(49) బ్యాటరీ వ్యాపారం చేస్తుంటారు. ఆయన కుమార్తె కృతిక హైదరాబాద్‌లో బీటెక్ చదువుతుంది. కృతికను ఇంటికి తీసుకురావడానికి డ్రైవర్‌తో కలిసి అశోక్ హైదరాబాద్ వెళ్లి.. కుమార్తెతో కలిసి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో నిద్ర వస్తుందని చెప్పడంతో డ్రైవర్‌ను కారు వెనుక సీటులోకి పంపిన అశోక్ కాసేపు స్వయంగా వాహనాన్ని నడిపారు. నీలాయిపేట సమీపంలో యూటర్న్ వద్ద మలుపు తీసుకుంటున్న డీసీఎంను వేగంగా వస్తున్న వీరి కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ముందుసీట్లలో ఉన్న అశోక్, కృతిక మరణించారు. కారు డ్రైవర్, డీసీఎం డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. డీసీఎం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేపట్టామని రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు.

స్పెయిన్‌లోనే డ్రగ్స్‌కు అలవాటుపడ్డ డాక్టర్ నమ్రత!

- డ్రగ్ డీలర్ వంశీటక్కర్ కోసం ముంబైకి పోలీసు బృందాలు

హైదరాబాద్, మే 11(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలు కొనుగోలు చేస్తూ పట్టుబడిన హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సీహెచ్ నమ్రత కేసు దర్యాప్తులో పోలీసులు కీలక సమాచారం రాబడుతున్నారు. ఆమె నుంచి సేకరించిన సమాచారం మేరకు.. ముంబై నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్న వంశీ టక్కర్‌ను పట్టుకునేందుకు రాష్ట్ర పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన రెండు బృందాలు ముంబై వెళ్లినట్టు తెలుస్తోంది. ఇక, అంకాలజిస్టు అయిన డాక్టర్ నమ్రత ఉన్నత విద్య కోసం స్పెయిన్ వెళ్లినప్పుడు అక్కడ డ్రగ్స్‌కు అలవాటు పడినట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. నమ్రత దాదాపు మూడేళ్లుగా డ్రగ్స్ వినియోగిస్తున్నారని గుర్తించారు. ఇద్దరు పిల్లల తల్లి అయిన నమ్రత మత్తుమందులకు బానిస కావడంతో.. సన్నిహితులే పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమెను పట్టించారని, అలాగైతే ఆమెను పునరావాస కేంద్రానికి పంపించవచ్చని చేశారని తెలుస్తోంది. నమ్రత మత్తుమందుల కోసం ఏడాదిలో రూ.కోటికి పైగా ఖర్చు చేసినట్టు సమాచారం. వంశీ టక్కర్‌కు నమ్రతతోపాటు హైదరాబాద్‌లో ఇంకా చాలామంది కస్టమర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.


పనులు చేయడానికి అప్పులు దొరకట్లేదు!

- చేసిన పనులకు చెల్లింపుల్లేవు
- సీఎంకు కాంట్రాక్టర్ల లేఖ

హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): టెండర్లలో దక్కించుకున్న ప్రభుత్వ పనులు చేయడానికి తమ వద్ద నిధుల్లేవని, అప్పులూ పుట్టడం లేదని కాంట్రాక్టర్లు వాపోయారు. వివిధ శాఖల్లో పనులు దక్కించుకుని పూర్తిచేసిన వాటికి బిల్లులు సమయానికి చెల్లించలేదన్నారు. ఫలితంగా కొత్త పనులు చేయడానికి తమకు అప్పులు దొరకట్లేదని పేర్కొంటూ 'బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' తెలంగాణ రాష్ట్ర శాఖ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం లేఖ రాసింది. ఆర్‌అండ్‌బీ శాఖలోనే రూ.18 వేల కోట్ల పనులు జరుగుతున్నాయని, వీటిలో రూ.8 వేల కోట్ల పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతవేనని, పంచాయతీరాజ్ శాఖలోనూ రూ.10 వేల కోట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయని లేఖలో తెలిపారు. ఏడాదికి సగటున రూ.2 వేల కోట్ల కంటే ఎక్కువగా ఏ ఆర్థిక సంవత్సరంలోనూ చెల్లింపులు జరగలేదని గుర్తుచేశారు. మరోవైపు తీసుకున్న పనులు చేయకపోతే ఎలాగంటూ ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్లపై ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితులు దారుణంగా ఉండడంతో పాటు పనులు చేయాలనే ఒత్తిళ్లతో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కాంట్రాక్టర్ ప్రవీణ్(45) గుండెపోటుతో మృతి చెందాడని తెలిపారు. కాంట్రాక్టర్ల దుస్థితిని దృష్టిలో ఉంచుకుని దశల వారీగానైనా బిల్లులు చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మృతి చెందిన కాంట్రాక్టర్ ప్రవీణ్ చిత్రపటానికి కొండాపూర్‌లోని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డీవీఎన్ రెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.

స్వదేశీ సాంకేతికత అభివృద్ధే లక్ష్యం

- రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు కేంద్రం కృషి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్, మే 11 (ఆంధ్రజ్యోతి): స్వదేశీ సాంకేతికత ఆధారంగా ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు కొత్త ఆవిష్కరణల దిశగా కృషి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా భారతదేశానికి అసాధారణమైన సాంకేతికతను అందించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోఖ్రాన్ అణు పరీక్షల వెనక ఉన్న శ్రమను కొనియాడారు. ఇది మన దేశ శాస్త్రీయ సామర్థ్యాన్ని, సంకల్పాన్ని చాటిన అసాధారణ ఘట్టమని కిషన్‌రెడ్డి ప్రశంసించారు. తెలంగాణ అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించి రహదారుల విస్తరణ చేపట్టిందని తెలిపారు. 2014 నుంచి రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి కోసం రూ. 31,000 కోట్లు కేటాయించిందని చెప్పారు. ఈ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 2,722 కి.మీ. జాతీయ రహదారుల నిర్మాణం, మరో 2,526 కి.మీ. రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా ఉన్నతీకరణ చేశామని వెల్లడించారు. భవిష్యత్‌లో భారతమాల పరియోజన మొదటి దశలో రూ.38,297 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్ర వ్యాప్తంగా మరో 1,719 కి.మీ. జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తామని కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.

వెస్టర్న్ సిడ్నీ వర్సిటీతో కొత్త విద్యా కోర్సులు

- జయశంకర్ వ్యవసాయ వర్సిటీ వీసీ జానయ్య

హైదరాబాద్, రాజేంద్రనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎస్‌ఏయూ)లో రెగ్యులర్‌గా ఉన్న బీఎస్సీ (అగ్రికల్చర్), కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సులకు అదనంగా 2025- 26 విద్యా సంవత్సరం నుంచి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం(డబ్ల్యుఎస్‌యూ)తో కలసి బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సును ప్రారంభించనుంది. విద్యార్థులు నాలుగేళ్ల కోర్సు వ్యవధిలో మూడేళ్లు పీజేటీఏయూలోనూ, ఒక ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలో విద్య అభ్యసిస్తారు. తద్వారా రెండు విశ్వవిద్యాలయాల్లోనూ విద్యనభ్యసించే అవకాశం విద్యార్థులకు కలుగుతుంది. అదే విధంగా విద్యార్థులు ఎమ్మెస్సీ కూడా చదవాలని భావిస్తే మరో ఏడాది వెస్టర్న్ సిడ్నీ వర్సిటీలో చదువాల్సి ఉంటుంది. తద్వారా బీఎస్సీ డిగ్రీ పీజేటీఏయూ నుంచి, ఎమ్మెస్సీ డిగ్రీ వెస్టర్న్ సిడ్నీ వర్సిటీ నుంచి పొందే అవకాశం ఉంటుంది. ఆసక్తి ఉన్న విద్యార్థులు పీజీ తర్వాత కూడా వెస్టర్న్ సిడ్నీ వర్సిటీలో స్కాలర్‌షిప్ సాయంతో పీహెచ్‌డీ పూర్తి చేయొచ్చు. ఈ అంశాలపై రెండు వర్సిటీల మధ్య ఒప్పందం కుదిరే ప్రక్రియ తుది దశలో ఉందని పీజేటీఎస్‌ఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ వెస్టర్న్ సిడ్నీ వర్సిటీ అందించే అన్ని వ్యవసాయ కోర్సులకు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) గుర్తింపు ఉందని జానయ్య పేర్కొన్నారు. ఈ ప్రత్యేక కోర్సుల ప్రవేశాల కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, I&CADD ఇరిగేషన్ సర్కిల్, కె.సి.కాలనీ, వరంగల్-506015
"ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన"
టెండరు ప్రకటన & తేదీ: 03/2025-26 (1వ పిలుపు) తేదీ:09.05.2025 , పని పేరు: I&CADD -చిన్న నీటిపారుదల- O&M FDR 2023-24 వరంగల్ జిల్లా, వర్ధన్నపేట (గ్రా&మం) సమీపంలోని ఆకేరు నదిపై చెక్ డ్యామ్‌కు శాశ్వత మరమ్మతులు. అంచనా వ్యయ విలువ (రూపాయల్లో): రూ.37,97,255/-. టెండరు డాక్యుమెంట్లు లభ్యత: 12.05.2025న ఉ.11.00 గం.ల నుండి. మరిన్ని వివరాలు మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ చేసుకోవడానికి https://tender.telangana.gov.in చూడగలరు. కార్యాలయ ఈమెయిల్ ఐడి: seic.wgl@gmail.com. సంప్రదించాల్సిన నం.(లు) 9490639434 (SE, IC, WGL), 9701578925 (AEE, IC, WGL)
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, I&CADD, ఇరిగేషన్ సర్కిల్, కె.సి.కాలనీ, వరంగల్
DIPR RO No. 1646-PP/CL/ADVT/1/2025-26 తేది:09.05.2025

భారతీయ రిజర్వ్ బ్యాంక్
నియంత్రణ విభాగం, ప్రాంతీయ కార్యాలయం, బెంగళూరు
www.rbi.org.in
బహిరంగ ప్రకటన
M/s. ట్రైడెంట్ మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ (రిజిస్టర్డ్ కార్యాలయం #11-4-189/4, ప్లాట్ నం. 19, 2వ అంతస్తు, రోడ్డు నం. 6, వెంకటేశ్వర కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్, తెలంగాణ – 500035) నవంబర్ 29, 2024 నాటి తన లేఖ ద్వారా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 ('చట్టం') లోని సెక్షన్ 45-IA క్రింద జారీ చేసిన రిజిస్ట్రేషన్ ధృవపత్రమును (CoR) రద్దు చేయమని స్వచ్ఛందంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ ను అభ్యర్థించడమైనది.
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 యొక్క సెక్షన్ 45-IA (6) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్చి 26, 2025 నాటి తన ఉత్తర్వు ద్వారా, సదరు చట్టంలోని సెక్షన్ 45-I(a)లో నిర్వచించిన విధంగా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల వ్యాపారాన్ని నిర్వర్తించుటకు అనుమతిస్తూ ట్రైడెంట్ మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN-U67190TG1996PTC085896) కు ఫిబ్రవరి 24, 2014 తేదిన కల్పించిన CoR No B-09-00440 ను రద్దు చేయడమైనది. కావున, ఈ కంపెనీ చట్టరీత్యా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల వ్యాపార కార్యకలాపాలు నిర్వహించరాదు.
రిజిస్ట్రేషన్ ధృవపత్రమును రద్దు చేయబడిన బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల పేర్లను కలిగి ఉన్న జాబితాను రిజర్వ్ బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ https://rbi.org.in/Scripts/BSNBFCList.aspx, నందు ప్రచురించడమైనది మరియు ఇది నిరంతరం నవీకరించబడుతోంది.
ఈ ప్రకటన ప్రజా ప్రయోజనం కోసం జారీ చేయబడినది.
ప్రదేశం: బెంగళూరు
సంతకం
జనరల్ మేనేజర్

भारतीय रिज़र्व बैंक
विनियमन विभाग, क्षेत्रीय कार्यालय, बेंगलूरु
www.rbi.org.in
सार्वजनिक सूचना
मेसर्स ट्राइडेंट मायक्रोफीन प्राइवेट लिमिटेड, जिसका पंजीकृत कार्यालय #11-4-189/4, प्लॉट सं. 19, दूसरी मंजिल, रास्ता सं. 6, वेंकटेश्वरा कॉलोनी, सरूरनगर, हैदराबाद 500035 है; ने 29 नवम्बर, 2024 के अपने पत्र द्वारा स्वेच्छा से पंजीकरण प्रमाण-पत्र (सीओआर) वापस कर दिया है और भारतीय रिजर्व बैंक से भारतीय रिज़र्व बैंक अधिनियम, 1934 ('अधिनियम') की धारा 45-आईए के तहत जारी किए गए सीओआर को रद्द करने का अनुरोध किया है।
'अधिनियम' की धारा 45-आईए (6) के तहत प्रदत्त शक्तियों का प्रयोग करते हुए, भारतीय रिज़र्व बैंक ने 26 मार्च, 2025 के अपने आदेश द्वारा मेसर्स लैमिना लीजिंग एंड फाइनेंस लिमिटेड (सीआईएन - यू (67190टीजी1996पीटीसी085896) को अधिनियम की धारा 45-आई (ए) में यथा परिभाषित गैर-बैंकिंग वित्तीय संस्थान को व्यवसाय करने के लिए जारी किए गए 24 फ़रवरी, 2014 के सीओआर नंबर बी-09.00440 को रद्द कर दिया है। अतः, उक्त अधिनियम के तहत यह कंपनी गैर-बैंकिंग वित्तीय संस्था का व्यवसाय नहीं कर सकती है।
जिन गैर-बैंकिंग वित्तीय कंपनियों का पंजीकरण प्रमाण-पत्र रद्द किए जाते हैं, उनकी सूची भारतीय रिज़र्व बैंक की आधिकारिक वेबसाइट https://rbi.org.in/Scrpits/BS_NBFCList.aspx पर प्रकाशित की जाती है और इसे नियमित रूप से अद्यतन किया जा रहा है।
इसे लोक हित में जारी किया गया है।
स्थान : बेंगलूरु
हस्ता-
महाप्रबंधक

వివిధ
vividha@andhrajyothy.com
సాహిత్య వేదిక
బొమ్మలు: అక్బర్



మంకెన పూలు

జంబునేరేడు కొప్పెర జారు ముంగురు నొసలుతో
కవ్వించి అల్లుకుపోయే కాటుక తమాలపాకు పొదరేసోన
కాంత వలపుకు వశమైన సంజోగి ఎరుక
పగటింటి పాలరాతి నునుపు గద్దెలకెన్నడర్థమవుతది

అడవి నడిజామున కదునులేల్ల
పాలభాగమున పూసిన
మంకెన పూల పుప్పొడితో సూపులు
సానబెట్టుకొని సాగే
కంబయలి సంచారికి నిదురమానుల కూల్చి నిర్మించె
వంతెనగోడల ఎత్తులతో కొత్తగ ఒరిగేదేముంది

నేలగరిక పాలపుంతల లేకొనల తడిపూత
మేతలనే మేసె సాధుజీవుల రాకడను
పసిగట్టి కదిలే మెఖాల అడుగుల పరికించి
దయాలువై అపరాతిరి గోదరిల్లే తీతువ

పలువరింతకు పదం కలిపే వాడి బోధ
కంపరపు హైనాల చెవిసోకి వెనుదిగిరితె
ఎంత బాగుండు

పొత్తిటిలోని పిట్టగూటికి విష పురుగులతో
చేటు వాటిళ్లకుండ చెమ్మతో కదిలే కొమ్మల
కదలికతో కదును కలిపేవాడికి
నెనరులేని పన్నాగపు ఉచ్చుతాళ్ల కొరికే
ఉడుతల కిటుకు నెరగటం ఓటమేమీ కాదు

నవ్వే నది కొప్పులో పొంగె మెరుపు సుడులను
అవలీలగా ఈది వేగం పొదుముకున్న వాడి
నెలవంక విల్లు
మంచులేపనమద్దుకోవడమంటే మెతకపడటం కాదు
ఏనెదారి కోనలోయల్లో కాసింత
సలువుటెన్నెల వెదజల్లడం

శిశిరము ఆకులను రాల్చినట్టు
వనగుణ రాశిని వరుసపెట్టి మాయంచేసే
మెఖాల మంద ఎగేసే వాడి
యూప మంత్రదండపు హోమ సెగలనాపే
మేఘతారల మీరా పల్లవుల జల్లులు కాసింత రాలిన
చెరిగే నిప్పుల కొలుములు
శంకు భస్మధూపాలవుతాయి

కటు సీకటినైన కరిగించే గొరుకొయ్యల నవ్వును
అమాస పడగవిప్పి అడ్డుకుంటున్న వేళ
చిన్న మిణుగురు కాంతి అయిన దిక్కు చూపె దివ్వెనె

ఇప్పపూల ఈత పండ్లతొ అన్ని మరసి
దవ్వున నేగె మున్నాటి యోగుల నేలకు
నెర్రెలు జేయదలసిన
దిష్టి కళ్ళ ఇంద్రజాలికుని పొరలు

ఏ మెరుపుతీగ ప్రసరింతకైన తొలగి
కరుణ మొగ్గ తొడిగితె బాగుండు

వెదురు బొంగుల మంచెపై పరుసుకున్న
వెన్నెల గుమ్మడి పూతన వాలిన తేనిగ
చిన్ని రెక్కల చిదిమేస్తున్న ఇనుప సువ్వల
వడగాడ్పుల గాంచి కంపించి కదిలిపోయే తీగలెన్నో

ఇరుకు రాతి గోడల ఇటుక పొడిగ మార్చే
తిరగలి దీవెన దీపం సీకటి గుయ్యారపు
దారి పెదవిన వేకువ నవ్వుల వెలిగించేందుకు
కాలం ద్వారక మాయి వైపు పయనిస్తున్నది

■ గోరటి వెంకన్న

'జీవాళి' వ్యాస సంపుటి ఆవిష్కరణ
మరువం చర్చావేదిక, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వయొలిన్ కళాకారులు ద్వారం దుర్గా ప్రసాద రావు సంగీతం సాహిత్యం ఇతర విషయాలపై రాసిన వ్యాస సంపుటి 'జీవాళి' ఆవిష్కరణ సభ, చర్చా కార్యక్రమం మే 16 సా.6 గంటలకు రవీంద్ర భారతి మినీ హాల్, హైదరాబాద్‌లో జరుగుతుంది.
సుమనస్పతి రెడ్డి


'జీవజలం చలం' స్మారకోపన్యాస సభ
చలం జయంతి సందర్భంగా 'జీవజలం చలం' సాహిత్య స్మారకోపన్యాస సభ మే 18 సా.6గంటలకు రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలు, హైదరాబాద్‌లో జరుగుతుంది. చలం 'స్త్రీ', 'ప్రేమలేఖలు' గ్రంథాలపై కె.ఎన్. మల్లీశ్వరి, నెల్లుట్ల రమాదేవి ప్రసంగిస్తారు. మామిడి హరికృష్ణ ఆప్తవాక్యం పలుకుతారు. చలం స్త్రీ, ప్రేమలేఖలలోని కొన్ని ముఖ్య భాగాలను– సలీమా, లక్ష్మీ అసిరెడ్డి, దాసోజు పద్మావతి, శ్రీభాష్యం అనురాధ, నస్రీన్ ఖాన్‌లు వినిపిస్తారు. వివరాలకు: 94404 51960
నాళేశ్వరం శంకరం

భూపతి చంద్ర కథానికా పురస్కారాలు
'భూపతి చంద్ర' మెమోరియల్ ట్రస్ట్ కథానిక పురస్కారాల ప్రదాన సభ మే 18 సా.5.30గంటలకు దేవులపల్లి రామానుజరావు కళామందిరం, తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్‌లో జరుగుతుంది. అధ్యక్షత ఎమ్.ఎల్. కాంతారావు; ముఖ్య అతిథి కె. రామచంద్ర మూర్తి; అతిథులు మన్నవ సత్యనారాయణ, బి. నర్సింగ రావు; సభా నిర్వహణ సి.ఎస్. రాంబాబు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమానాలను వరుసగా చాగంటి ప్రసాద్, మధుపత్ర శైలజ, కొండి మల్లారెడ్డి అందుకుంటారు. ప్రోత్సాహక పురస్కారాలను ఎం. శ్రీనివాసరావు, గొర్తివాణి శ్రీనివాస్, కామరాజుగడ్డ వాసవదత్త రమణ, ఎస్. గంగాలక్ష్మి, పప్పు శాంతాదేవి అందుకుంటారు.
ఎమ్. ఎల్. కాంతారావు

తొలి రోజుల బాపు

"నువ్వు ఎంచుకున్న రంగంలో రోజుకి ఒక గంట పాటు సాధన చేస్తే చాలు, మూడేళ్లల్లో ఆ రంగంలో మంచి స్థానంలో ఉంటావు. ఐదేళ్ళలోపు ఆ రంగంలో దేశం మొత్తమ్మీద నీదే అథారిటీ. ఏడేళ్ళలోకల్లా ప్రపంచం మొత్తమ్మీద ఆ రంగంలోని ప్రముఖుల్లో నువ్వూ ఒకడివి అవుతావు"
– ఎర్ల్ నైటింగేల్

ఈ విషయం 'బాపు'గా ప్రసిద్ధులైన సత్తిరాజు లక్ష్మీనారాయణ (1933–2014)కు సంబంధించి వందశాతమూ నిజం! బి.కామ్, ఎల్.ఎల్.బి. చేసి మద్రాసులో అడ్వకేట్‌గా ఎన్‌రోల్ ఐనా; తర్వాత దశలో తెలుగు, హిందీ సినిమా దర్శకుడిగా రాణించినా– బాపు స్థూలంగా చిత్రకారుడు. తొలి దశలో గంటల తరబడి కృషి చేయడం వల్లనే 'బాల', 'గృహలక్ష్మి', 'ఆనందవాణి', 'పారిజాతం', 'చిత్రగుప్త', 'తెలుగు స్వతంత్ర' ఇత్యాది పత్రికల ద్వారా ప్రతిభ చూపి 1959 కల్లా 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక'లో ప్రవేశించారు. అప్పటికి ఆయన వయసు 26ఏళ్ళు మాత్రమే. నిజానికి ఆయన బొమ్మలు 1945–47 నుంచే పాఠకులకు తెలుసు. ఆంధ్ర పత్రిక వీక్లీ 1960 ఆగస్టు 24 సంచికలో తోటపల్లి నుంచి టి.హెచ్. కృష్ణ అనే పాఠకుడు "కడచిన రెండు సంచికలలో బాపు బొమ్మలు వేయలేదు" అని రాయగా "బాపు చిత్రాలు ప్రచురించని సంచిక ఇంతవరకు వెలవరించలేదు గమనించమని కోరిక" అని ఆ పత్రిక జవాబుగా ప్రచురించింది. అలా మొదలైన బాపు బొమ్మలు, కార్టూన్లు, కథలకు ఇలస్ట్రేషన్లు, పుస్తకాలకు ముఖచిత్రాలతో 2012–13 దాకా, అంటే అరశతాబ్దం మించి కొనసాగాయి.



1955 లో ఆంధ్ర సచిత్ర వారపత్రిక సైజుతో సహా కంటెంట్ సంబంధించి పెద్ద స్థాయిలో మార్పులు జరిగాయి. 'కాంచన ద్వీపం', '80 రోజుల్లో భూప్రదక్షిణం', 'రాజు–పేద', 'రెండు నగరాలు' వంటి అత్యుత్తమ అనువాద నవలలతో పాటు 'తెలుగు వెలుగులు' వంటి శీర్షిక, సినిమా కబుర్లు, రాష్ట్ర రాజకీయాలు.. ఇలా తెలుగు వీక్లీలకు ఒక మోడ్యూలు తయారయ్యింది. ఆ సక్సెస్ ఫార్ములాలో ఎంతోమంది ప్రఖ్యాతుల రచనలతో పాటు, బాపు బొమ్మలూ అంతర్భాగం. 1962 ఆగస్టు 3 సంచికలో ఆంధ్ర పత్రిక వీక్లీ బాపు గురించి ఒక పూర్తి పేజీ వ్యాసం ప్రచురిస్తూ 'రాజు–రైతు', 'బంగారం–సింగారం', 'బుడుగు', 'మనవాళ్లు' వంటి బొమ్మల సిరీస్‌లు ప్రఖ్యాతమైనవనీ; అప్పటికే రేఖ, శేషు, రంగ అనే పేర్లతో కూడా బాపు బొమ్మలేశారని పేర్కొన్నారు.

ఇప్పుడైతే దాచుకోవడానికి సాంకేతిక విజ్ఞానపరమైన సౌలభ్యాలు చాలా ఉన్నాయి కానీ అప్పట్లో అంత సదుపాయంగా ఉండేది కాదు. కనుక బాపు వంటి ఆర్టిస్టు విస్తృతంగా చిత్రించిన కళాఖండాలు చూడాలంటే ఇప్పుడు కష్టమే. 1962 దాకా ఆయన వేసిన బొమ్మలు 'బాపు ఆర్ట్ కలెక్షన్ డాట్ కామ్' (bapuartcollection.com)లో లభ్యమౌతున్నాయి. ఆంధ్ర పత్రిక వీక్లీలో పలు రకాలుగా, పలు సైజుల్లో బాపు వేసిన బొమ్మలను సేకరించడం, పునర్ముద్రించడం కొంత కష్టమైన వ్యవహారమే. వారి కుటుంబ సభ్యులు రంగారావు సారథ్యంలో ఇటీవల కొన్ని అమూల్యమైన సంకలనాలు ప్రచురించారు. అందులో మొదటిది 'ఎప్పుడూ ఇంతే' పేరున 210 పేజీలతో వచ్చింది. ఇందులో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 1959 సెప్టెంబర్ 23 నుంచి 1962 జూన్ 29 సంచిక వరకు వెలువడిన బాపు, అలాగే వారి తమ్ముడు శంకర్ (శంకర నారాయణ) బొమ్మలు ఉన్నాయి. ఇందులో ప్రచురించిన 125 'ఎప్పుడూ ఇంతే' కార్టూన్లు శంకర్ పేరుతో ఉన్నా కేవలం కొన్ని వారాలు మాత్రమే శంకరనారాయణ వేశారు, మిగతా అన్నీ బాపు వేసినవే. సంకలనంలో కొన్ని పేజీలలో చందమామలో వేసిన కార్టూన్లు కూడా జోడించారు. ఈ బొమ్మలను జాగ్రత్తగా గమనిస్తే బాపు ఎంతగా చదివారో, ఎంతగా కష్టపడి సాధన చేశారో సులువుగా బోధపడుతుంది. అదే సమయంలో సామర్థ్యం ఉండి, సాధన చేయగలిగిన కళాకారుడికి ఊతంగా సంస్థలు ఎలా దోహదపడగలవో కూడా అర్థం చేసుకోవచ్చు. కేవలం 25 నయా పైసాల ఖర్చుతో 60 పేజీల వారపత్రిక రకరకాల ప్రయోజనకరమైన అంశాలతో అందుబాటులో ఉండేది. ఇప్పుడు టెక్నాలజీ పుష్కలంగా రావడంతో కళానైపుణ్యంతో పాటు కళాకారులను కూడా పూర్వపక్షం చేసింది. ఇప్పుడు 70, 75 ఏళ్ల వయస్సు ఉన్న వారందరికీ అప్పటి విషయాలు మహాద్భుతంగా స్మృతి పథంలో మెదులుతూ ఉంటాయి. ఆ ఫీల్ రావాలని బాపు కార్టూన్లున్న పేజీలను యథాతథంగా స్కాన్ చేయించి ఈ పుస్తకంలో అందుబాటులోకి తెచ్చారు. చిత్రకళ, కార్టూన్లు, జర్నలిజం సంబంధించిన ధోరణుల పట్ల ఆసక్తి ఉన్నవారందరికీ ఈ సంకలనం దాచుకోదగ్గది.

ఆంధ్ర పత్రిక వీక్లీ 1960 ఆగస్టు 24సంచికలో తోటపల్లి నుంచి టి.హెచ్. కృష్ణ అనే పాఠకుడు "కడచిన రెండు సంచికలలో బాపు బొమ్మలు వేయలేదు" అని రాయగా "బాపు చిత్రాలు ప్రచురించని సంచిక ఇంతవరకు వెలవరించ లేదు గమనించమని కోరిక" అని ఆ పత్రిక జవాబుగా ప్రచురించింది.



■ నాగసూరి వేణుగోపాల్
✆ 94407 32392

ఇస్మాయిల్ ప్రూఫ్‌లు దిద్దారు!

నా మొదటి పుస్తకం

నా తొలి కవితా సంపుటి 'మువ్వల చేతికర్ర'. ఎం.ఎ. రెండో సంవత్సరంలో ఉండగానే మాస్టారు అత్తలూరి నరసింహారావుతో పుస్తకం వేద్దాం అంటే ఒక సంవత్సరం ఆగండి మరిన్ని మంచి కవితలతో వేద్దురు గాని అన్నారు. అలా 1987కి గాని నా కవితా సంపుటి గ్రంథ రూపంలో రాలేదు.

ముందుమాటలు ఎవరితో రాయించాలనుకుంటున్నారు అని అడిగారు. అజంతా, మో, ఇస్మాయిల్, సంజీవ్ దేవ్... ఇలా పేర్లు చెప్పాను. ఆయన వేల్చేరు నారాయణరావుతో ముందుమాట, చంద్రగారితో ముఖచిత్రం వేయిద్దాం అని ప్రయత్నించారు. కానీ ఇద్దరూ దొరకలేదు. చివరికి ఇస్మాయిల్ గారు ఉత్తరం రాస్తే శీలా వీర్రాజు గారు రెండు బొమ్మలు వేసి పంపి నచ్చింది వాడుకోమన్నారు. మో ముందుమాట రాసి రెండు శీర్షికలు పెట్టి పంపారు నచ్చింది తీసుకోమని. 'ఏదారీలేదాయె నాకీ జగాన' శీర్షిక తీసుకున్నాం. ఆంధ్రా యూనివర్సిటీ స్కాలర్స్ హాస్టల్ రూంలో అది అందుకున్న రోజున ఎన్నిసార్లు చదువుకున్నానో!



ఇక ఇస్మాయిల్ ఎంతకీ ముందు మాట రాయడం లేదు. ఒకసారి విశాఖపట్నం నుండి యానాం వెళ్తూ కాకినాడలో దిగి లచ్చిరాజువారి వీధి లోని వారి ఇంటికి వెళ్ళి, 'మీ పీకల మీద కూర్చోడానికి వచ్చాను' అన్నాను. ఆయన చిరునవ్వు నవ్వి 'మీకా శ్రమ అక్కర్లేదు, నా పీకల మీద నేనే కూర్చున్నాను, అయినా పలకడంలేదు' అన్నారు. ఆ తర్వాతెప్పుడో ఇస్మాయిల్ శ్రీమతి నా కవితలు అటూ ఇటూ తిరగేసి, 'ఆ అబ్బాయి బాధపడుతున్నాడు. నాలుగు మాటలు రాసి ఇచ్చేయం'డంటే ఎట్టకేలకు ఇచ్చారు. అత్తలూరి నరసింహారావు 'సంజీవరావు శిఖామణి' అని నా పరిచయ వ్యాసం రాసారు. నేను నా కవిత్వమూ చేసుకున్న అదృష్టం ఏమిటంటే 'మువ్వల చేతికర్ర' కవితా సంపుటికి ఇస్మాయిల్ ప్రూఫ్‌లు దిద్దడం. కాకినాడ మసీదు సెంటర్లో జిలానీ పాన్ షాప్ ఎదురు వీధిలో వరలక్ష్మి ప్రెస్‌లో పుస్తకం కంపోజ్ అవుతోంది. ప్రూఫ్ ఫారాలను మడత పెట్టి సైకిల్ క్యారేజీకి పెట్టి ఇంటికి తీసుకువచ్చి చిలకలు వాలిన చెట్టు లాంటి పచ్చని సిరాతో జాగ్రత్తగా ప్రూఫ్‌లు దిద్ది, మళ్ళీ సైకిల్ మీద తీసుకెళ్లి ప్రెస్‌లో ఇచ్చేవారాయన. ఇది నా కవిత్వం చేసుకున్న అదృష్టంగా ఇప్పటికీ భావిస్తాను.

ఇక అట్టవెనక మంచి ఫోటో కావాలన్నారు. యానాం పిల్లరాయ వీధిలో పట్నాల రమణప్రసాద్ రెయిన్బో స్టూడియో ఉంది. ఆయన కాలేజీలో మాకు సూపర్ సీనియర్. స్టూడియోకి వెళ్తే రెండు మూడు ఏంగిల్స్‌లో ఫోటోలు తీసాడు. అందులో ఒకటి 'మువ్వల చేతికర్ర' వెనక అట్ట మీద వేసాం. పుస్తకం దుబాయ్‌లో ఉన్న మా పెద్దన్నయ్య కర్రి శివాజీ రావు ఆర్థిక సౌజన్యంతో అచ్చయింది. అందుకు అమ్మ లాంటి వదిన ధనలక్ష్మి అభిమానం మర్చిపోలేనిది.



'మువ్వల చేతికర్ర' జూలై 1987లో కాకినాడ శ్రీ వెంకట లక్ష్మీ ప్రింటింగ్ ప్రెస్ లోనూ, మల్టీకలర్ కవర్ పేజీ రాంషా గారి ధర్మచక్ర ప్రెస్, సామర్లకోట లోనూ అచ్చయ్యాయి. ఇక ఆవిష్కరణ సభ 18 అక్టోబర్ 1987న ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ తరఫున యూనివర్సిటీ అసెంబ్లీ హాలులో జరిగింది. తెలుగు శాఖ అధ్యక్షులు డా. లకంసాని చక్రధరరావు అధ్యక్షత వహించగా, స్మైల్ ఆవిష్కరించారు. అంకితం గురువు గారు కందర్ప వెంకట నరసమ్మ, తొలి ప్రతి త్రిపుర స్వీకరించారు. కవిత్వం గురించి చందు సుబ్బారావు, భైరవయ్య, వాడ్రేవు చినవీరభద్రుడు, అత్తలూరి మాట్లాడారు. పల్లికొండ ఆపదరావు ఆహ్వానం పలకగా కోలవెన్ను మలయవాసిని ముగింపు వాక్యాలు పలికారు. మాట్లాడని అతిథులు ఇస్మాయిల్, మో లు సభకు రాలేదు.

సభ రోజు ఉదయం ఒక ప్రమాదం, సాయంత్రం ఒక ప్రమాదం జరిగాయి. ఉదయం ప్రమాదం ఏమిటంటే కాకినాడ నుండి వస్తున్న మిత్రుడు పొట్నూరి ప్రభునాథ్ అనకాపల్లి వద్ద రైలు నుండి జారిపడిపోవడం. ప్రాణాపాయం తప్పింది. ఇక సాయంత్రం ప్రమాదం: స్మైల్ మంచి ఫోటోగ్రాఫర్ కదా! తన కెమెరా ఎవరికో ఇచ్చి ఆవిష్కరించి, ప్రసంగించి, ఫోటోలు తీయడానికి కిందకు వెళ్లిపోయారు. ఓ ఎన్ని క్లిక్‌లో, ఎన్ని ఫ్లాష్‌లో! సభ అయ్యాక కెమెరాలో రీల్ లోడ్ చెయ్యడం మర్చి పోయిన సంగతి తెలిసింది!

'మువ్వల చేతికర్ర' అమలాపురం సరసం అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం, ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, ఉమ్మడిశెట్టి పురస్కారం వంటివి అందుకుంది. అప్పట్లో సాహిత్య వ్యాసాలు, ఇంటర్వ్యూలలో 'మువ్వల చేతికర్ర' ప్రస్తావన లేనివి అరుదు. చేరాతల్లో మువ్వల చేతికర్ర వ్యాసానికి మంచి స్పందన వచ్చింది. ఆ రెండేళ్లు గొప్ప కవిత్వ జ్వరంతో నన్ను భుజాలు పట్టుకుని ఊపేసింది, అప్పటికీ ఇప్పటికీ నన్ను కవిత్వంలో ఐడెంటిఫై చేసి చూపుతోంది నా 'మువ్వల చేతికర్ర'.

ఇస్మాయిల్ ఎంతకీ ముందుమాట రాయడం లేదు. ఒకసారి విశాఖపట్నం నుండి యానాం వెళ్తూ కాకినాడలో దిగి లచ్చిరాజువారి వీధి లోని వారి ఇంటికి వెళ్లి, 'మీ పీకల మీద కూర్చోడానికి వచ్చాను' అన్నాను. ఆయన చిరునవ్వు నవ్వి 'మీకా శ్రమ అక్కర్లేదు, నా పీకల మీద నేనే కూర్చున్నాను, అయినా పలకడంలేదు' అన్నారు.

■ శిఖామణి
✆ 98482 02526

"నన్ను నిలదీస్తున్న కొన్ని అలలే ఈ కథలు"

– చిలుకూరి రామ ఉమామహేశ్వర శర్మ

చిలుకూరి రామ ఉమామహేశ్వర శర్మ కథా సంపుటి 'A' లోని కథల్లో అణచివేయబడిన జీవితాలు, వాటి గుండె చప్పుడు వినిపిస్తుంది. రచయిత భాషా ప్రయోగం పాఠకుడి మేధకు పదును పెడుతునే శిల్ప శైలీ సౌందర్యానికి అబ్బురపడేలా చేస్తుంది. ఈ కాలపు మనిషి లైంగిక నైతికత, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి సంక్లిష్ట అంశాలపై ఈ తొలి కథాసంపుటి లోనే లోతైన దృక్పథంతో ధైర్యంగా చర్చించారు రచయిత. ఈ కథలన్నీ కలిపి చెప్పాలనుకునే "అసలు మాట" ఏమిటి అన్నదే ఈ మా సంభాషణ వెనుక ఉన్న ఉత్సుకత.



మీ గురించి క్లుప్తంగా చెప్పండి?

పుట్టుక భద్రాచలం రాములవారి సత్రంలో. కలివేరులో అడవి పక్కనే మా ఇల్లు. కోయ, సుంకర పిల్లలతోనే ఆట పాటలు. వాళ్ళదే భాష. ఆ ఏజెన్సీలో కూడా ఉత్తమ ఉపాధ్యాయుల విద్యే నాకు భిక్ష. 'ఇదిలా చెయ్యి' అని ఎప్పుడు చెప్పని నాన్న, కథలతో నిద్రపుచ్చుతూ అమ్మ. ఇరవై ఏళ్ల వరకు సంవత్సరానికి పది నెలలు దండకారణ్యంలో, ఓ రెండు నెలలు కోనసీమ అగ్రహారాల్లో. మూడున్నర దశాబ్దాల పోలీసు ఉద్యోగం. 'నేనూ, శాంత కూడా' అనే ఆత్మకథని 2021 లో వెలువరించాను. రిటైరయ్యాక నన్ను అడపాదడపా నిలదీస్తున్న కొన్ని అలలే ఈ కథలు.

ఒక విశ్రాంత పోలిస్ ఉన్నతాధికారిగా మీ అనుభవాలు మీ పరిశీలనాశక్తికీ, ఊహాశక్తికీ అందించిన వాస్తవాలకు కల్పనాత్మక చిత్రణే మీ ఈ తొలి కథా సంపుటి లోని కథలు అనిపిస్తుంది. మీరేమంటారు?

పోలీసులు మనుషులే. సమాజాన్ని అతి దగ్గరగా చూడగలిగే అదృష్టమో మరొకటో వారిది. ఉద్యోగంలో వ్యక్తుల్ని, ఒక ట్రాన్స్‌జెండర్‌ని కానీ, ఒక సెక్స్ వర్కర్‌ని కానీ, ఓ చిరుద్యోగిని కానీ చట్టం కళ్ళతోనే చూడాల్సి వస్తుంది. చూస్తాము. ఇప్పుడు మనమంతా, వాళ్ళతో సహా, ఏదో ఓ గుప్పెట్లో కలసి పాకే చలిచీమలం. అంటే, ఒకప్పటి సానుభూతి ఇప్పటి సహానుభూతి. సంఘర్షణ ఎప్పుడూ ఉన్నదే. అప్పటి స్పందనకి ఏదో ఓ హద్దుండేది. ఇప్పుడది ఓ కథ. ఉదాహరణకి ట్రాన్స్‌జెండర్స్‌ని అప్పుడు చూసాం ఇప్పుడూ చూస్తున్నాం. ఓ రోజు ఓ రైల్వే క్రాసింగ్ దగ్గర కారు అద్దం దింపి చూసినప్పుడు పుట్టిందే 'తాలీ' కథ.



మీ కథల్లో ప్రేమ, వివాహం, శారీరక సంబంధాలు, సామాజిక నైతిక విలువలు వంటి సున్నితమైన అంశాలను చర్చించేటప్పుడు రచయితగా మీలో నైతిక సంకోచాలు ఏమైనా తలెత్తాయా?

మనమంతా ఎంతో కొంత లగేజీని మోసుకుని తిరుగుతూనే వుంటాం, ఔనన్నా కాదన్నా! దాన్ని వీలున్నంత దింపుకునే క్రమంలో పెల్లుబికిన కథలివి. మనం చాలా వరకు నిజాలనుకుంటున్న వాటి గురించి రాసుకుంటున్నప్పుడు సంకోచమన్న ప్రశ్న ఉదయించదు కదా. అలాగే సంఘర్షణ– అంతర్గతమో, బాహ్యమో లేకుండా ఏ కథా, ఏ కళా రూపం బయల్పడదు. నైతిక పరమైన విషయాల్లో మీరన్నట్లు చర్చను లేవనెత్తడమే నా ఉద్దేశం, ఏ పక్షానికో కొమ్ము కాయడం కాదు.

"రంకు పదాన్నైతే నీ భాష నించి తీసేస్తావేమోగాని రంకుని తీసెయ్యగలవుట్రా! అది ఒక దప్పిక పాలికేకో" అని మీ కథలో బామ్మ చేత అనిపించారు. ఇంతటి నిష్కర్షగా, లోతైన అర్థంతో కూడిన ఈ మాటలను ఒక సంప్రదాయ బ్రాహ్మణ వితంతువు పాత్ర ద్వారా చెప్పించారు. ఎందుకని?

ఆ కథలో అరుంధతమ్మ, వీరేశలింగం గారి మాటల్లో, "ఇంచుక విద్యాగంధం గల వితంతువు". కొంత బామ్మకి స్వానుభవం, మనమరాలి మీద మరింత సానుభూతి. ఇక ఆమెని ఆపగలిగేదెవరు? దాపరికానికి, పొలికేకకి మధ్య గీతని తాను చెరిపేసికొని, మనవరాలికి దారి చూపడంలో, ఆ మాటకొస్తే ఏ బామ్మైనా చేసేది అదే కదా. అప్పటి వితంతు పునర్వివాహాల్లో కొంతమంది బామ్మలు మనవరాళ్ల తరఫున గుంభనంగా పని చక్కపెట్టే విషయం తెలిసిందే. అందుకే మన అరుంధతమ్మ బామ్మలందరి స్పోక్స్‌పర్సన్.

'బావరి' అనే కథలో సంస్కృతంతో పాటు పాళీ భాషల మేళవింపు ఒక ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తోంది. 'బావరి' ద్వారా మీరు పాఠకులకు అందించాలనుకున్న అంతర్లీన సందేశం ఏదైనా వుందా?

'పాళి' భాషను బుద్ధవచనం అంటారు. బౌద్ధం తొలి రోజులలో అది థేరవాదుల భాష. తరవాతి కాలంలో మహాయాన బౌద్ధులు సంస్కృతాన్నీ ఎక్కువగా వాడేవారు. 'బావరి' కథలో తెలుగు ఇప్పటిది. ఎంతో కొంత చదివి రాస్తున్నప్పుడు పదాలు, ఏ భాషవైనా వాటికవే వచ్చిపడ్డాయి. తరువాత చూసుకొంటే ఆ మూడు భాషల కలగలుపు కథని కాలం, దేశం, సమూహాల హద్దుల్ని దాటించిందేమో అనిపించింది. ఏది విద్య, ఏది అవిద్య, మూలలెక్కడ, ఆవలి ఒడ్డుకి దారి చూపే సిసలైన వెలుగేది– ఈ ప్రశ్నలు అప్పుడూ ఇప్పుడూ ఉన్నవే. ఎప్పటికీ ఉండబోయేవే. తెలియని దాన్ని ఒప్పుకోవడం, కొంగొత్త వెలుగులని, ఏ వైపువైనా... ఆహ్వానించడం, పరిశీలించడం, అనుభూతించడం, ఆమోదించడం, పంచుకోవడం– ఇంతకంటే వేరే సందేశమేముంటుంది

ఇంటర్వ్యూ ■ అట్లూరి అనిల్
✆ 81426 42638

రే....



నేను కథలు రాయను
మీతో కలిసి థూలా ఆడతాను
కంప్యూటర్ బ్యారల్‌పైకి
కాకమ్మలను పిలుస్తాను
కదనంలో ఉన్నపుడు కనులపైకి
కలలనూ వాలనీయను
అవును.. అవును.. నిజమే.. నిజమే.. అంటూ
తెలియని విద్యలు ఇక్కడ ప్రదర్శించలేం!
యుద్ధాన్ని యుద్ధంగానే చేయాలి
ఆదరాబాదరాగా పుస్తకం తిప్పేసినట్టు కాదుగా
పలకని అంబకు ప్రాంప్టింగ్ ఇచ్చినట్టు కాదుగా
వెయ్యొక్క నేత్రాలు, లక్షన్నర నక్షత్రాల కింద ఉన్నాం
ఎక్కడ దాక్కుంటాయి మన కొంచతనాలు...

ఆదివాసీ రేలా రాత్రి రెయిడ్‌ను
కతలు కతలుగా చెబుతుంది
పట్టణ రేణుక రేగే దుమ్ములో చెంగున
దూకే లేగలతో పందెం వేస్తుంది
జ్ఞానం చెట్టు కింద దొరికేదీ,
పండులా రాలేదే అయితే..
ఎన్నెన్ని చత్రచ్ఛాయల వైబ్రెంట్ అద్భుతమీ అడవి?
గట్టిగిట్టల కింద చరిత్ర పొందిన నునుపు చూద్దుమా!
పుట్టుకది ఏముందిలే అనుకోలేం

అందర్ బహార్ ఒకటే రొద
ఎక్కడైనా ఉండేదేగా ఈ కథ!
కానీ, మా కథలు కంచెలూ, బ్యారక్‌లూ,
డ్రోన్ల పహారాలూ, వేల పర్లాంగులూ దాటేస్తాయి
సర్వనామ రూపసి ఈ యుద్ధంలాగే...

నేను కథలు రాయను
నిజం చెప్పొద్దూ!
పిలిస్తే చొప్పున మీ కథలో చేరిపోతా!

■ రివేరా

గత వైభవకీర్తి
862 వసంతాల వేయి స్తంభాల గుడి
14న మిస్ వరల్డ్ అందాలభామల రాక 7

Keerti Hospital
Women and Children
24/7 OPEN
PEDIATRIC & OBG SERVICES AVAILABLE
50% OFF On LAB & USG SCANS
100% OFF On OUTPATIENT SERVICES
Valid till 31th may, 2025 only *
25 YEARS trusted pediatric expertise
• NICU & ICU CARE
• 50 BEDDED
• HYDROTHERAPY
LED BY DR. MUKKA DILEEP KUMAR
NAIM NAGAR HANAMKONDA
09305 444 555 | 09014 140 455



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

హక్కులను హరిస్తున్న పాలకులు

- ఆదివాసీలపై అకృత్యాలు చూడలేకే మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన
- హోంమంత్రి డెడ్‌లైన్ పెట్టడం సబబు కాదు
- పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

6

రేపు పాలిసెట్

- నగరంలో 12 కేంద్రాలు.. 6,424 మంది విద్యార్థులు..
- పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



వరంగల్ ఎడ్యుకేషన్, మే 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిసెట్-2025 మంగళవారం జరుగనుంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో మొత్తం 12పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, అందులో మొత్తం 6,424 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు జిల్లా పాలిసెట్ కోఆర్డినేటర్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. పరీక్షను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరుగనుంది. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి గంట ముందే నుంచే అనుమతించనున్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా విద్యార్థులను పరీక్షకు అనుమతించరని కోఆర్డినేటర్ స్పష్టం చేశారు. వరంగల్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు బాలికల పాలిటెక్నిక్ కళాశాల, ఏవీవీ జూనియర్ కళాశాల, ఎల్బీ డిగ్రీ కాలేజ్, ఎల్బీ పీజీ కాలేజ్, ఎల్బీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాస్టర్జీ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, చైతన్య డీమ్డ్ టుబీ యూనివర్సిటీ, ఎస్వీఎస్ పాలిటెక్నిక్ కాలేజ్, ఎస్వీఎస్ విద్యా సంస్థలు తదితర పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు కోఆర్డినేటర్ ప్రభాకర్ పేర్కొన్నారు.

India's No.1 Institute from Kota Rajasthan
College Code : 38314
MOTION
18 YEARS OF LEGACY
Junior College with IIT-JEE & NEET
AC CAMPUS | DAY & RESIDENTIAL
Our Results are Testimony of Our Pedagogy..!
EAPCET – 2025 STATE RANKERS
645 Shagufta Mahaveen
701 Bandi Renuka
Courses Offered
MPC + IIT-JEE (Mains & Adv.)
MPC + EAPCET | BiPC + NEET
NEET Long Term (2026)
MOTION HEAD OFFICE Naimnagar, Hanamkonda
ADMISSIONS OPEN FOR 2025-26 IIT-JEE / NEET
Enroll Now 9703000850/51/52
OFFICE : Opp: CMR Shopping Mall, Naimnagar, Hanamkonda.

శివాని విద్యాసంస్థలు
EAPCET MAY - 2025
Enormous Efforts.. Phenomenal Results
1309 RANK A. NISSY
1352 RANK A. HASINI
1852 RANK M. HARIKA
2592 2785 3299 3988 4527 4533 5678
6680 6779 8189 8697 8981 9016 9297
9971 10223 10409 11667 11719 11845 12230
12432 12464 13019 13193 13375 13516 13593
13789 13949 14956
Admissions are in Progress
6281938394 7989529231
BALASAMUDRAM | ASHOKA COLONY | BHEEMARAM | SADHANDHA COLONY - II | ERRAATTU GUTTA

IIT - JEE మరియు IPE లోనే కాకుండా EAPCET-2025 ఫలితాలలోనూ 'షైన్' విద్యార్థుల ప్రభంజనం
State Rank 181 D. Indhu
State Rank 277 K. Sahasra
State Rank 1279 P. Sri Mahesh
1874 2227 2963 3153 4133
4879 5741 5962 6064 6915
7009 7775 8162 8795 9756 11655
11841 12617 12743 14199 14297 14833
14865 15267 16799 17736 17970 18306
SHINE JUNIOR COLLEGES
IIT-JEE | MEDICAL FOUNDATION
Balasamudram | Hunter Road | Naimnagar Contact: 8790956956, 8886691970

విద్యార్థుల కలలే మా లక్ష్యాలు
సాధించిన ర్యాంకులే అందుకు సాక్ష్యాలు
కృష్ణవేణి
TELANGANA EAPCET - 2025
297 Y Geethika Sri H.T. No. 2513H06164
558 P Manichandra Sai H.T. No. 2525H05107
969 T Komali H.T. No. 2512H01017
974 P Siri Mahalaxmi H.T. No. 2512H03002
1899 2317 2387 2548 3019 3182 3291 4828
4890 4924 5411 5439 5524 5556 5722 6442
6564 6611 7053 7353 7728 7837 8075 8175
8360 8538 8779 8945 8979 9163 9514 9519
9563 9617 9714 9718 9843
ఇంటర్ & నీట్ లాంగ్‌టర్మ్ అడ్మిషన్లు జరుగుచున్నవి
IPE - 2025
Junior MPC 468/470 468/470
Junior BiPC 437/440 437/440
Senior MPC 994/1000
Senior BiPC 994/1000
తిరుగులేని ఎంపిక - విజేతల వేదిక
త్రివేణి టాలెంట్ స్కూల్స్ IIT & NEET Foundation
కొత్తగూడెం • ఖమ్మం • హైదరాబాద్
కృష్ణవేణి కాలేజి
• కొత్తగూడెం - 94413 21689
• మణుగూరు - 94418 16116
• పాల్వంచ - 92469 24743
• ఖమ్మం - 86861 47048
• హన్మకొండ - 97056 22299

మాస్టర్స్ అథ్లెట్స్‌లో సత్తా చాటిన
శ్రీధర్‌రెడ్డికి అభినందనలు


మాస్టర్స్ అథ్లెట్ శ్రీధర్‌రెడ్డిని అభినందిస్తున్న కార్పొరేటర్ సిరంగి సునీల్

వరంగల్ స్పోర్ట్స్, మే 11(ఆంధ్రజ్యోతి) : ఇటీవల నేపాల్ దేశంలోని ఫోఖరా నగరంలో నిర్వహించిన సౌత్ ఏషియా మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ, రజత పతకాలు సాధించిన లక్కిరెడ్డి శ్రీధర్ రెడ్డిని పలువురు అభినందించారు. హనుమకొండకు చెందిన శ్రీధర్‌రెడ్డిని ఆదివారం 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ ఘనంగా సన్మానించారు. అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లోని పలు విభాగాల్లో 2 స్వర్ణ, 1రజత పతకాలుని సాధించి జిల్లా ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేసిన శ్రీధర్‌రెడ్డి రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని సునీల్ ఆకాక్షించారు. అనంతరం డివిజన్‌లోని పలువురు శ్రీధర్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి సన్మానించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి అదృశ్యం


గోల్కొండ ప్రసాద్

అడ్డగుట్ట, మే 11 (ఆంధ్రజ్యోతి): పని కోసమని సికింద్రాబాద్‌కు వచ్చిన వరంగల్ వాసి అనుమానాస్పద స్థితిలో అదృశ్యమయ్యాడు. వరంగల్ కరీమాబాద్ ప్రాంతానికి చెందిన గోల్కొండ ప్రసాద్(37) బతుకు దెరువు కోసం సికింద్రాబాద్‌కు చేరుకున్నాడు. నెల కిందట కుటుంబసభ్యులతో మాట్లాడి సికింద్రాబాద్‌లో ఓ హోటల్‌లో పనిచేస్తున్నానని సమాచారం ఇచ్చాడు. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు ప్రసాద్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉందని, సికింద్రాబాద్‌లో ప్రసాద్ కోసం వాకబు చేస్తున్న అన్న, వదిన, తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్, గోపాలపురం పోలీస్‌స్టేషన్ ఇతర పోలీస్‌స్టేషన్లలో ప్రసాద్ మిస్సింగ్ కేసు నమోదు చేసి ఇతడి ఆచూకీ కోసం సికింద్రాబాద్‌లో తిరుగుతున్నారు. వ్యక్తి ఆచూకీ తెలిస్తే 9652497852, 9700121852 నంబరుకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

ముగ్గురు యువకులకు రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ సీఐ దుర్గాభవాని

వరంగల్ క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎన్‌డీపీఎస్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శనివారం రాత్రి హనుమకొండ పరిమళకాలనీ శివారులో తనిఖీలు చేస్తుండగా కుందెల ఇంద్రతేజ, తమ్మె భానుతేజ, బెల్లంఅరవింద్ అనే ముగ్గురు యువకుల దగ్గర గంజాయి లభ్యమైనట్లు హనుమకొండ ఎక్సైజ్ సీఐ దుర్గాభవాని తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. ఉన్నతాధికారుల ఆదేశాలతో తనిఖీలు జరుపుతుండగా ముగ్గురు యువకులు సుమారు రూ.13,000 విలువచేసే 700 గ్రాముల గల ఒక గంజాయి బ్యాగ్‌తో పట్టుబడ్డారు. అదుపులోకి తీసుకొని విచారించగా ముగ్గురి యువకుల్లో ఒకరైన ఇంద్రతేజ తాను తాగడంతో పాటు ఖర్చులకు కోసం విక్రయించేందుకు హైద్రాబాద్ దూల్‌పేటలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కొనుగోలు చేశానని ఒప్పుకున్నారు. మరో ఇద్దరు యువకులు ఇంద్రతేజ వద్ద 50 గ్రాములు చొప్పున కొనుగోలు చేశారు. ఇంద్రతేజ వద్ద నుంచి 600 గ్రాముల గంజాయి, ఇద్దరు యువకులు నుంచి 100గ్రాముల గంజాయి, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై వెంకన్నచందు, పీఅండ్ ఈఎస్సై క్రిష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.



WANTED TEACHERS
★ Wanted Teachers VI to X Class Telugu, Hindi, Biology, 1st to 5th Class Maths, Social, Science, English . Note : Salary Negotiable. Bus Facility Available, Kadipikonda, Kazipet. Contact : 7801025165
AJW-237312

WANTED
★ Good Communication Skills, కలిగిన Nursing Staff & Graduates Resume తీసుకొని శ్రీనివాస పినాకిల్ హాస్పటల్‌ను సంప్రదించండి.
AJW-237227

JOBS / WANTED
★ ప్రముఖ సంస్థ యందు పని చేయుటకు అనుభవజ్ఞులైన Marketing Executies & Electricians అర్జెంటుగా కావలెను. సం॥ప్ర॥ 9392290593
AJW-6612

WANTED
★ హన్మకొండ, కుమార్‌పల్లిలోని శ్రీనివాస బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, కుకింగ్ మాస్టర్స్ మరియు లేడీ వంట మనుషులు కావలెను. సం॥ప్ర॥ 8686163213, 9182832959
AJW-237304

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్ రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటింగ్ అర్జెంట్‌గా కావలెను. జీతం : 8000/- నుండి 10,000/- సం॥ప్ర॥ 6300959432
AJW-237362

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను జీతం : 12000 - 14000 సం॥ప్ర॥ 8309693457
AJW-237361

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

కమర్షియల్ ప్లాట్లు అమ్మబడును
★ Wgl మండిబజార్, జెండాల చెట్టు దగ్గర, H.No : 14-4-177, 178 గల 300 చ॥గ॥ కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించండి సెల్.నెం. 9849140315
AJW-511

HOUSE FOR SALE
★ వరంగల్ మట్టెవాడలోని రేకులపల్లి వాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sq.Yrds పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మబడును. సం॥ప్ర॥ 8331888842
AJW-237309

స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్ కేర్ సర్వీస్
★ స్టార్ ఓల్డ్ ఏజ్ హోమ్ / హోమ్‌కేర్ సర్వీస్ 24గం॥ 12గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని స్త్రీ/పు॥లను పంపించగలము. సం॥ప్ర॥ 8977263124 , 9100116067
AJW-6619

ఉచిత కంప్యూటర్ శిక్షణ
★ ఉచిత కంప్యూటర్ శిక్షణ మరియు Job (Tally, PGDCA)S.S.C పాస్ ఐతే చాలు విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లీ, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply
AJW-6617

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
9985411676
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం


నాగ సిద్ధార్థ
ఎం.వినయ్
అబ్దుల్లా మొహినోద్దీన్
అంజనా సంతోషి

హనుమకొండ, మే 11 (ఆంధ్రజ్యోతి): టీజీ ఈఏపీసెట్-2025 ఫలితాల్లో ఎస్ఆర్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో అదరగొట్టారు. వి.నాగసిద్ధార్థ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 32వ ర్యాంకు సాధించి విజయపతాకాన్ని ఎగురవేశారు. ఎంపీసీ విభాగంలో మేడ కార్తీక్ రాష్ట్రస్థాయిలో 234వ ర్యాంకు సాధించగా, జోగు ఆదిరామ్ 471 ర్యాంకు, బీపీసీ విభాగంలో ఎం.వినయ్ రాష్ట్రస్థాయిలో 149 ర్యాంకు, బీపీసీ విభాగంలో ఎం.డీ. అబ్దుల్లా మోహినోద్దీన్ 162 ర్యాంకు సాధించారు. అలాగే కె. అంజనా సంతోషి 178, పి.సాయి దివ్యాన్ 183, కె.సాయికిరణ్ 200, జి.సాయి హర్షిణి 268, వై.సన్నితారెడ్డి 390, కె.ఏంజిల్ 412, వి.ప్రత్యున్నారెడ్డి, 475, తోట ప్రణయ, 496, మహ్మద్ షాహిద్ రెహమాన్, 513, చల్లా హన్సిక 539 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యావ్యవస్థల్లో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని ఆచరిస్తూ విద్యార్థులకు మంచి సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు సాధించిన ఈ విజయాలకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో విద్యార్థులను మరింత అత్యుత్తమ ర్యాంకులు సాధించేలా తీర్చిదిద్దుతామన్నారు.

రాష్ట్రస్థాయిలో మోషన్ విద్యార్థులకు ర్యాంకులు


బండి రేణుక
షాగుప్త మహవీన్

రాంనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఫలితాల్లో నయీంనగర్‌కు చెందిన మోషన్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్‌లు సాధించినట్లు కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. షాగుప్త మహవీన్ 645, బండి రేణుక 701 ర్యాంక్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు ర్యాంకులు రావడానికి సహకరించిన అధ్యాపక బృందం, తల్లి దండ్రులను అభినందించారు.

రెజోనెన్స్ కళాశాల విద్యార్థుల హవా


ఇక్షవర్
సాయి రోహన్
నాగసాయి అనురాగ్

రాంనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఫలితాల్లో రెజోనెన్స్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కళాశాల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. ఆర్.ఇక్షవర్ 265వ ర్యాంకు, సాయి రోహన్ 467వ ర్యాంకు, ఎ.నాగసాయి అనురాగ్ 806 ర్యాంకుతో పాటు 272 మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులను సాధించిన విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లెక్కల రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి,సీఏవోలెక్కలరమ్య పాల్గొన్నారు.

షైన్ విద్యార్థుల విజయ కేతనం


డి. హిందు
కె.సహస్ర
పి.శ్రీమహేష్

రాంనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ - 2025 పరీక్ష ఫలితాల్లో షైన్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 181, 277, 1279 ర్యాంక్‌లను సాధించినట్లు షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగల రమా, మూగల రమేష్‌లు సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. మొదటి నుంచి షైన్ విద్యాసంస్థలు జేఈఈ మెయిన్స్, నీట్, ఎప్ సెట్‌లో అత్యుత్తమమైన శిక్షణను అందజేస్తున్నామన్నారు. అగ్రికల్చర్ కేటగిరిలో డి.హిందు 181 ర్యాంక్, కె.సహస్ర 277వ ర్యాంక్, బి.సంధ్య 2227, ఎం.రమ్య 2963, ఈ సాహితీ 4879 ర్యాంక్, ఇంజనీరింగ్ కేటగిరిలో పి.మహేష్ 1279, వరుణ్ సందేష్ 3153, సిరి సహస్ర 4133, కె.కస్తూరి 5741, కె.చాణిక్య 5962, కె.విష్ణు 6915, జి.నిగము 7009, ఎస్.శ్రీచైతన్య 8162, ఎం.సుశాంత్ 8795 ర్యాంక్‌లు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు, శ్రీనివాస్, సంధ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

శివానీ విద్యార్థుల విజయదుందుభి


హరికిల్ల నిస్సీ
ఓంచందర్
పాడి శ్రీవాణి

రాంనగర్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఫలితాల్లో హనుమకొండ అశోక కాలనీకి చెందిన శివానీ విద్యార్థులు విజయదుందుభి మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ పి.స్వామి తెలిపారు. హరికల నిస్సీ 1309 ర్యాంక్, ఆరే హాసిని 1352, మార్గమ్ హారిక 1852, కోరే ఓంచందర్ 2592, పాడి శ్రీవాణి 2785, గుగులోతు తరుణ్ 3299, గుగులోతు రమేష్ 3988, సల్మా 4527, మారం లక్ష్మణ్ 4533, తమ్మడబోయిన అభిరామ్ 5678, చంద్రశేఖర్‌రాయ్ 6680, దాడి నవ్య 6779, ఎంబడి సింధు 8189, వంగర ఆదిత్య 8697, గుగులోతు చందన 8981, బాదావత్ సింధు 9016, కావేటి వర్ష 9297, లడే జీవన్ 9971, వరుకోలు అనుష్క 10223, పోరెడ్డి హర్షవర్ధన్ 10409 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భం గా ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎన్.రమేష్, ఎ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డిలు అభినందించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


సంపత్‌రెడ్డి(ఫైల్)

వేలేరు, మే 11 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురైన ఓ రైతు వైద్య ఖర్చుల కోసం తీసుకున్న అప్పులు ఎలా తీర్చాలని మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గుజ్జుల సంపత్‌రెడ్డి (34)అనే రైతుకు ఎకరంన్నర వ్యవసాయ భూమి ఉంది. తన సొంత భూమితో పాటు వేరే రైతుకు చెందిన నాలుగెకరాల వ్యవసాయ భూమి ని కౌలుకు తీసుకుని వరి పంట సాగు చేశాడు. యేడాది కిందట అనారోగ్యం బారిన పడిన సంపత్‌రెడ్డి.. వ్యవసాయంలో పండిన పంటలో వచ్చిన డబ్బులు పోను మరో సుమారు రూ.4లక్షలు తీసుకొచ్చి వైద్యం కోసం వెచ్చించాడు. దీంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలనే దిగులుతో శనివారం తన ఇంటి వద్ద విషగుళికలు వింగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పరిస్థితి విషమిం చడంతో కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి తల్లి గుజ్జుల భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కుమార్తే ఉన్నారు.

రేపటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

వరంగల్ ఎడ్యుకేషన్, మే 11 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మంగళవారం నుంచి 5 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఈవో ఎం. జ్ఞానేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హంటర్‌రోడ్ ఖమ్మం బైపాస్‌రోడ్‌లోని బిర్లా ఓపెన్‌మైండ్ స్కూల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు వారి సబ్జెక్టుల పుస్తకాలతో శిక్షణ కేంద్రానికి ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు. జియోట్యాగింగ్ విధానంలో ఆన్‌లైన్ అటెండెన్స్ విధానం ఉంటుందని, ఒక్కరోజు శిక్షణకు గైర్హాజరైనా వారికి అటెండెన్స్ సర్టిఫికెట్ జనరేట్ కాదని పేర్కొన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు ప్రతీరోజు శిక్షణ తరగతులకు హాజరు కావాలని, గైర్హాజరుకు ఎలాంటి వెసులుబాటు లేదని ఆయన స్పష్టం చేశారు.

కృష్ణవేణి విద్యార్థుల విజయఢంకా


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఖమ్మం ఖానాపురంహవేలి, మే 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం విడుదల చేసిన ఎప్‌సెట్-25 ఫలితాల్లో ఖమ్మం నగరంలోని కృష్ణవేణి ఐఐటీ, మెడికల్ అకాడమీ విద్యార్థులు విజయఢంకా మోగించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. కళాశాలకు చెందిన వై. గీతికాశ్రీ 297, పి. మణిచంద్ర సాయి 558, టి. కోమలి 969, పి. సిరి మహాలక్ష్మి 974, కె. మహేష్‌బాబు 1,899, బి. జోత్స్న 2,317, పి. భార్గవి 2,387, ఎస్‌కే అబ్దుల్ సమద్ 2,548, కె. వైష్ణవి 3,019, పి. యశ్వస్వి 3,182, ఎస్‌కే ఇర్ఫాన్ 3,291, ఆర్. సీతారామకృష్ణ 4,828, కె. హసిని 4,890. టి. దినేష్ 4,924, కె. నవ్యశ్రీ 5,411, కె. భావన 5,439, డి. స్వప్నిక 5,524, కె. కరుణశ్రీ 5,556, కె. గ్యాన మహేశ్వర్ 5,722, ఎస్. సాయి సంజన 6,442, ఈ. సుహాస్ 6,564, ఏ. సాయి నిత్విక 6,611, ఎస్‌కె. బుశ్ర 7,053, మహాతేజ 7,353, జి. పాల్ జాషువా 7,728, పి. నిఖిలేష్ 7,800, జి. ద్రోణితశ్రీ 8,075, జి. రక్షిత 8,175, ఎల్. నాగలక్ష్మి 8,360, ఎండీ సావియా సామర్ 8,538, ఎన్. వివేక్ 8,779, బి. రోహిత్ గని 8,945, జి. అఖిల 8,979, ఎ. భరత్ 9,163, టి. కృష్ణవేణి 9,514, జి. ప్రవీణ 9,519, సృష్టి సాహూ 9,563, అనుమల. భరత్ 9,163, కె. మౌనిక 9,714, టి. ప్రశాంత్ 9,718, ఏ. రోహిత్ 9,843 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


మహాముత్తారం పోలీసుల అదుపులోకి తీసుకొన్న దుప్పి మాంసం వేటగాళ్లు

దుప్పి మాంసం విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

మహాముత్తారం, మే 11 (ఆంధ్రజ్యోతి): దుప్పి మాంసాన్ని వేటాడి చంపి విక్రయిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహాముత్తారం మండలంలోని కోనంపేట గ్రామ సమీపంలో ఆదివారం పోలీసులు వాహనాల నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో ద్విచక్ర వాహనంపై దుప్పి మాంసం తీసుకెళుతున్న ముగ్గురు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ముగ్గురు వ్యక్తులు నిమ్మగూడెం గ్రామానికి చెందిన గావిడి సాయిరాం, గావిడి ఉదయ్‌కిరణ్, దుర్గం రాజశేఖర్‌లు నిమ్మగూడెం యత్నారం అడవుల్లో విద్యుత్ తీగలు అమర్చి దుప్పిని వేటాడి మాంసాన్ని భూపాలపల్లి మండలం నాగారంలో విక్రయించడానికి వెళ్తున్నారని నిర్ధారణ అయింది. వీరిని అదుపులోకి తీసుకుని ఫారెస్టు అధికారులకు అప్పగించినట్లు శిక్షణ ఎస్సై జె.మహేష్ తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజయ్య, కానిస్టేబుళ్లు ఎండీ హుస్సేన్, రమేష్‌నాయక్ మాసూక్‌లు పాల్గొన్నారు. ఇదే విషయమై పెగడపల్లి రేంజర్‌ను వివరణ కోరగా పోలీసులు వేటగాళ్లను పట్టుకొని తమకు అప్పగించారని, పూర్తి విచారణ జరిపి వివరాలు వెల్లడిస్తామమని తెలిపారు.

ఎయిర్ డిఫెన్స్ రెజిమెంట్ వెటరన్స్ మీట్

వరంగల్ క్రైం, మే 11 (ఆంధ్రజ్యోతి) : 28వ ఎయిర్ డిఫెన్స్ రెజిమెంట్‌కు చెందిన వెటరన్స్ మీట్ హనుమకొండ సుబేదారిలోని ఓ సమావేశ మందిరంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రెజిమెంటల్ వారసత్వాన్ని, శాశ్వతమైన స్నేహభావాన్ని గౌరవప్రదంగా జరుపుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పలువురు మాజీ ఆర్మీ ఉద్యోగులు పాల్గొనడం సేవాభావం, సోదర భావానికి నిజమైన నివాళి అని వక్తలు మాట్లాడారు.

హక్కులను హరిస్తున్న పాలకులు

- ఆదివాసీలపై అకృత్యాలు చూడలేకే మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన
- పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్



సదస్సులో పాల్గొన్న పౌరహక్కుల సంఘం నేతలు

వడ్డెపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ద్వారా పౌరులకు సంక్రమించిన హక్కులను పాలకులు హరిస్తున్నారని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా మూడో మహాసభలను ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పి.రమేష్‌చందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఆదివాసీలపై అకృత్యాలు చూడలేకే మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన తీసుకొచ్చారని పేర్కొన్నారు. మావోయిస్టులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా డెడ్‌లైన్ పెట్టడం సబబు కాదని అన్నారు. హక్కులు జీవించడానికే అవసరమని స్పష్టం చేశారు. పోరాటంలో భాగంగా సాధించుకున్న హక్కులను రక్షించుకోవడం, మెరుగుపర్చేందుకు హక్కుల ఉద్యమాల కర్తవ్యమని చెప్పారు. ప్రజా ఉద్యమాలపై జరుగుతున్న అణచివేతను ప్రశ్నించడమే పౌర హక్కుల సంఘం ప్రధాన లక్ష్యం, కర్తవ్యమని స్పష్టం చేశారు. కేవలం రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక, ఆదేశిక సూత్రాలనే కాకుండా పౌర, ప్రజాస్వామిక హక్కుల రక్షణ కోసం, ప్రజాతంత్ర విలువల కోసం పౌరహక్కుల సంఘం నిరంతరం కృషి చేస్తుందని ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ చెప్పారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ, విదేశీ కార్పొరేట్లతో ఆయా అటవీ ప్రాంతాలలో అపారమైన లక్షల కోట్ల విలువగల ఖనిజ సంపదలను దోచుకుని కొల్లగొట్టేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడులు చేస్తోందని దుయ్యబట్టారు. కర్రెగుట్టల ప్రాంతంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్‌తో అమాయక ఆదివాసీలే బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో ఛతీస్‌గఢ్ ప్రభుత్వంతో పాటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పి.రమేష్‌చందర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహా సభలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు వి.రఘునాథ్, గుంటి రవి, దడబోయిన రంజిత్, ప్రజాఫ్రంట్ రాష్ట్ర, జిల్లా నేతలు బి.రమాదేవి, జనగాం కుమారస్వామి, భారత్ బచావో నేతలు వెంగళ్‌రెడ్డి, మార్క శంకర్‌నారాయణ, ఎమ్మీ రాజ్‌మహ్మద్, మదార్ సాహెబ్, సమ్మయ్య రాథోడ్, కోడం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన ఏజేఆర్ ఆటోమోటివ్స్


ఏజేఆర్ ఆటోమోటివ్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, మే 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు మెయిన్‌రోడ్డులో విట్స్ కళాశాల ఎదురుగా బుల్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఏజేఆర్ ఆటోమోటివ్ షోరూమ్ ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి బుల్ మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌత్‌జోన్ హెడ్ వి.సోమసుందరం, బుల్ మిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్టేట్ హెడ్ ఎన్.సురేష్‌బాబు, షోరూమ్ అథరైజ్డ్ డీలర్ అంబటి జోజిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. బుల్ కంపెనీ ఒక స్టాండర్డ్ పోర్టు, స్టాండర్డ్ క్వాలిటీ, మంచి పర్ఫార్మెన్స్‌తో ఉంటుందని తెలిపారు.

కంపెనీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. లోడ్ వర్క్సుగానీ, ఇసుక వర్క్సుగానీ, మట్టి పనులకు ఎక్కడ అవసరం ఉన్నా ఈ కంపెనీని తప్పకుండా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. జోజిరెడ్డి మాట్లాడుతూ.. బుల్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌తో గంటకు లీటర్ డీజిల్ ఆదా అవుతుందన్నారు. ఇతర వెహికిల్స్‌కన్నా మెరుగైన పనితీరు, మెరుగైన క్వాలిటీతో ఉంటుందని తెలిపారు. సేవలు అవసరం ఉన్నవారు వెహికిల్ డెమో బుక్ చేసుకోవాలని కోరారు. అలాగే సర్వీస్ విషయంలో కూడా 100 శాతం క్వాలిటీతో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ జగ్గారెడ్డి, సంతోష్, కంపెనీ ప్రతినిధులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయం

గత వైభవకీర్తి

- 862 వసంతాల వేయి స్తంభాల గుడి
- 14న మిస్ వరల్డ్ అందాలభామల రాక

హనుమకొండ కల్చరల్, మే 11 (ఆంధ్రజ్యోతి): ఓరుగల్లుకే తలమానికంగా పర్యాటకులను ఆకర్షిస్తున్న వేయి స్తంభాల ఆలయం కాకతీయ కట్టడాలలో అరుదైనది. ఇక్కడి శిల్పాకళ సంపద అద్భుతం. సూది మొన పట్టే రంధ్రాలతో కూడిన శిల్పాలు ఇక్కడి శిల్పా వైభవానికి నిలువెత్తుసాక్ష్యం. ఒకే ఆలయంలో శివ, విష్ణు, సూర్య ఆలయాలను ప్రతిష్ఠింపజేసిన క్రమంలో దీనికి త్రికూటాలయంగా పేరుంది. ప్రస్తుతం రుద్రేశ్వరుడు విశేష పూజలు అందుకుంటున్నారు. చారిత్రక ఓరుగల్లుకు మణిహారంగా బాసిల్లుతున్న వేయి స్తంభాల గుడికి గడిచిన జనవరి 19వ తేదీకి 862 సంవత్సరాలు పూర్తైనవి. అందరినీ ఆశ్చర్య ఆనందనాలను కలిగించే ఈ ఆలయ కట్టడం, దాని వెనుక కాకతీయులు వినియోగించిన సాంకేతికతను గుర్తు చేసుకోవాల్సిన సందర్భం. వేయి స్తంభాల ఆలయానికి 14న (బుధవారం) 30 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ అపూర్వ ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఒక్కసారి ఆలయ పూర్వ పరాలు..

కాకతీయ రాజులలో ప్రముఖుడైన రుద్రదేవ మహారాజు 1158-1195 మధ్య కాలంలో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించారు. ఆయన హయాంలో నిర్మాణమైన ఈ ఆలయానికి తనపేరిటే రుద్రేశ్వరాలయంగా నామకరణం చేసినట్లు చరిత్ర చెబుతోంది. ఆలయంలో దేవత ప్రతిష్ఠ చేసిన తర్వాత ఆ దేవుడికి నామకరణం చేయడం ఒక ప్రక్రియ. అప్పుడు ఆ గుడి కట్టించిన రాజు పేరును కూడా కలిపి నామకరణం చేయడం సంప్రదాయం. కాకతీయులు ఆ సంప్రదాయాన్నే పాటించినట్లుగా చరిత్రకారులు చెబుతారు.




నందీశ్వరుడి విగ్రహం

ఆలయ నిర్మాణం

ఆలయ ప్రాంగణంలో తూర్పు ద్వారం వద్దనున్న రుద్రదేవ మహారాజు శాసనాన్ని అనుసరించి ఈ ఆలయ ప్రతిష్ఠ శాలివాహన శకం 1084 చిత్రభాను సంవత్సర మాఘశుద్ధ త్రయోదశి శనివారం (జనవరి 19 ,1183) ప్రతిష్ఠ జరిగింది. ఇది త్రికూటాలయం. ఇందులో ఒకే వేదిక మీద మూడు దిక్కుల్లో మూడు గర్భాలయాలు నిర్మించబడ్డాయి. అవి రుద్రేశ్వరుడు, వాసుదేవుడు, సూర్యదేవుడు ఆలయాలు శాసనం ఆధారంగా తెలుస్తోంది. ఆలయంలో తూర్పున అద్భుత రుద్రేశ్వరుడు (లింగం) ఉత్తర ముఖంగా వాసుదేవ, పశ్చిమాన సూర్యదేవర విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. ఒకే వేదిక మీద శివకేశవ ఆలయాలను నిర్మించడం చాలా విశేషమే. ఆ రోజుల్లో శైవ, వైష్ణవ మతస్థులు పరస్పర విద్వేషాలతో ఒకరిని ఒకరూ చంపుకునే స్థితికి వచ్చినట్లు స్వయంగా పాల్కురి సోమన రాసిన గ్రంథాలే సాక్ష్యం. అలాంటి పరిస్థితుల్లో కాకతీయ రాజులు మత సామరస్యాన్ని చాటడానికి ఒకే ప్రాంగణంలో శివకేశవులను ప్రతిష్ఠింప జేయడం ఈ ఆలయానికి ప్రత్యేకం.

అద్భుత శిల్పం..

కాకతీయ శిల్ప శైలిని చాటేందుకు రుద్రేశ్వరాలయంగా సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. త్రిచక్ర ఆకారంలో ఎత్తైన వేదికలు, ఆలయం చుట్టూ ప్రదక్షిణ పటం, ఆలయంలోని స్తంభాలు చెక్కబడిన విధానం, స్తంభాలన్నింటినీ వృత్తాకారంలో నిలుపడం మధ్యలో తీర్చిదిద్దిన రంగ మండపం, ద్వారంపైన విశిష్టమైన రీతిలో చెక్కబడిన మకర తోరణాలు, గుమ్మం పైభాగంలో గణపతి గజలక్ష్మి విగ్రహాలు గర్భాలయం ముందు భాగంలో అర్ధ మండపం, గర్భాలయం ప్రధాన ద్వారా బంధాలు, అందమైన శిల్పాలతో తీర్చిదిద్దడం, అందమైన రాతి పద్మాలు, ఇటీవలే చెక్కినారా అనిపించే పాలిష్ స్తంభాలు వీటన్నింటికీ తోడు కాకతీయులు శైలికి పరాకాష్టగా నిలిచిన అత్యద్భుత శిల్పకళతో నందీశ్వరుడి విగ్రహం ఆలయ సందర్శకులను కనువిందు చేస్తుంది.



వేయి స్తంభాల ఆలయ ఆవరణంలో ఉన్న కోనేరు

రుద్రేశ్వరాలయంలో కోనేరు

రుద్రేశ్వరాలయానికి ప్రాచీన పుష్కరిణి కోనేరు ఉంది. ఎప్పటికీ నీళ్లు ఉండడం దీని ప్రత్యేకత. ఆలయంలో స్తంభాలను నిలిపిన తీరు అమోఘం. అనాటి రోజుల్లోనే ఇంజనీరింగ్ విజ్ఞానానికి నిదర్శనంగా స్యాండ్ బాక్స్ టెక్నాలజీలో నిర్మించిన తీరు ప్రశంసనీయం. కొన్నేళ్ల క్రితం నీళ్లలో తేలియాడే ఇటుకలు ఇక్కడ లభ్యమయ్యేవని చరిత్రకారులు చెప్పిన మాటలు గమనిస్తే బరువు తక్కువగా ఉండే ఇటుకలను ఆలయ గోపురాలకు వాడేవారని తెలుస్తోంది. దేశ సంస్కృతి, వైభవానికి కమనీయ నృత్యాల శిల్పకళకు ఓరుగల్లు రాజుల వైభవానికి సాక్ష్యంగా కాజీపేట, హనుమకొండ, ఓరుగల్లు నగరాలకు హృదయ బిందువు. ఈ నగరాన్ని సందర్శించే వారిని తప్పక సందర్శించేలా అపూర్వ దర్శనీయ కేంద్రం వేయి స్తంభాల ఆలయమే అనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవలే కల్యాణ మండపం పునఃనిర్మాణ పనులను పూర్తి చేసుకుని సగర్వంగా సందర్శకులకు స్వాగతం పలుకుంది. ప్రపంచ సుందరీమణుల పర్యటన నేపథ్యంలో వేయి స్తంభాల గుడి మరోసారి ప్రపంచ స్థాయిలో తన చరిత్రను చాటనుందనడంలో సందేహం లేదు.

కాకతీయుల కళా వైభవం

- వారి శిల్ప సౌందర్యం కనువిందు
- 14న కోటకు రానున్న సుందరీమణులు

ఖిలావరంగల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ కేంద్రంగా సువిశాల సామ్రాజ్యాన్ని ఓరుగల్లు కేంద్రంగా కాకతీయులు పాలించారు. ఈ ప్రాంతంలో వారి వైభవానికి దర్పణంగా కీర్తి తోరణాలు దర్శనమిస్తాయి. కాకతీయులు ఇష్టంగా పూజించే (శివుడు) స్వయంభూ-శంభులింగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం వారి కళాతృష్ణకు సాక్ష్యంగా నిలుస్తాయి. అద్భుత రాతికట్టడం కుష్‌మహల్ పర్యాటకులకు స్వాగతం పలుకుతుంది. అద్భుత శిల్పాలు ఒకనాటి వైభవానికి నిదర్శనంగా పర్యాటకులకు కనువిందు చేస్తాయనడంలో సందేహం లేదు. రాతి శిల్పం నుంచి సరిగమలు పలికించిన ఖ్యాతి వారికే దక్కింది. ఆనాటి శిల్పుల ప్రభకు తార్కాణంగా నిలుస్తాయి. సుమారు 1000 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ నేలను ఇప్పటికే ప్రపంచ నలుమూలల నుంచి వచ్చి సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో అనేకమార్లు ఇక్కడ కాకతీయ ఉత్సవాలకు వేదికైంది. అనేక సినిమా షూటింగ్‌లకు అలవాలమైంది.

ఇదిలాఉండగా ఈసారి మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో సుమారు 30 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14న ఇక్కడికి రానున్నారు. దీంతో ఈ ప్రాంతం ప్రపంచ వ్యాప్తంగా వార్తల్లోకి ఎక్కింది. హైదరాబాద్‌లో ఈ నెల 10న ప్రారంభమైన మిస్‌వరల్డ్ పోటీల్లో భాగంగా 14న చారిత్రక ఓరుగల్లును సందర్శిస్తారు. ఈ ప్రాంతమంతా అందాల భామల కోసం అందంగా ముస్తాబు చేస్తున్నారు.




ఖిలా వరంగల్‌లోని కాకతీయుల కీర్తితోరణం



మధ్యకోట వద్ద ఉన్న ద్వారం

నాటి శిల్పుల కళాకృతులు అమోఘం

క్రీ.శ 11వ శతాబ్దంలో కాకతీయుల కాలంలో నిర్మించిన కీర్తి తోరణాలు, దేవాలయాలు, కట్టడాలతో పాటు అద్భుత శిల్పసౌందర్యాలు, కళాఖండాలు, రాళ్లపై నాడు శిల్పులు చెక్కిన కళాకృతులు అమోఘం. వాస్తవంగా ఖిలావరంగల్ మధ్యకోటలోని శిల్పాల ఆవరణ ఒకప్పుడు శంభులింగేశ్వరాయం. ఢిల్లీ రాజులు దక్షిణ భారతదేశంపై దండయాత్ర చేసినప్పుడు కాకతీయులు నిర్మించిన దేవాలయాలు, నిర్మాణాలను కూల్చివేశారు. స్వాతంత్ర్యం వచ్చాక భారతీయ పురావస్తు శాఖ పురాతన కట్టడాలు, నిర్మాణాలను తమ ఆధీనంలోకి తీసుకుంది. నాటి అద్భుత కట్టడాలను పరిరక్షిస్తుంది.



ఖుష్‌మహల్

సుందరీమణుల సందర్శన స్థలాలు

14న సుందరీమణులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రామప్ప, వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్ కోటను సందర్శించనున్నారు. దీంతో కాకతీయ రాజులు పరిపాలించిన కోట ప్రాంతానికి ప్రాచుర్యం ఏర్పడింది. వారం రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులు, కలెక్టర్, వివిధ శాఖల అధికారులు ఖిలావరంగల్ మధ్యకోటలోని శిల్పాల ఆవరణ , కీర్తితోరణాలు, కుష్‌మహల్, ఏకశిల గుట్ట, శృంగారపు బావి తదితర కట్టడాలను విద్యుత్‌దీపాలతో ముస్తాబు చేస్తున్నారు. సుందరీమణులు మధ్యకోటలోని శిల్పాల ఆవరణలోని పాత్‌వే ద్వారా లోనికి వచ్చి స్టాల్స్, చేనేత దరీస్‌లను తిలకిస్తారు. ముందుగా స్టేజీ పై పేరిణీ నృత్య ప్రదర్శనను తిలకిస్తారు. పర్యాటక శాఖ వారి ఆధ్వర్యంలో ప్రదర్శించబడుతున్న కాకతీయుల కాలంనాటి చరిత్రను తెలియజేసే లైట్ సౌండ్‌షోను ఇల్యూమినేషన్ లైట్‌తో కోటలోని శిల్పకళాఖండాలను తిలకిస్తారు. అనంతరం కీర్తితోరణం, నంది తదితర విగ్రహాల వద్ద గ్రూప్ ఫొటో తీసుకొని ఖిలావరంగల్ నుంచి హనుమకొండకు తరలివెళ్తారని సంబంధిత అధికారులు తెలిపారు.



మధ్యకోటలోని కాకతీయుల కట్టడం



మధ్యకోటలోని నంది విగ్రహం

పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలి

- పనులు పెండింగ్ ఎందుకు పెట్టారు..?
- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మహదేవపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. కాళేశ్వరంలో వీఐపీ ఘాట్, సరస్వతి మాత విగ్రహం, జ్ఞాన తీర్థం, నదిలో భక్తుల స్నానమాచరించు ప్రదేశం, టెంట్ సిటీ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రాక బందోబస్తు, పనులు పూర్తి చేసే అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని మీరే జవాబు చెప్పాలన్నారు. పట్టణం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని 12 రోజులు పండుగ వాతావరణం ఏర్పాటు చేయాలని సూచించారు. సరస్వతీ మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు. పిండ ప్రధాన భవనం అసంపూర్తిగా ఉందని దేవాదాయ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి స్నానాలకు వెళ్లడానికి తాత్కాలిక రహదారి ఏర్పాటుతో పాటు క్వియర్ మాట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

పకడ్బందీగా కార్యక్రమం

భక్తులు నదిలోకి వెళ్లకుండా బారికేడ్స్, ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నదిలో 50 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు నాటు పడవలను సిద్ధంగా ఉంచాలని సూచిం చారు. పుష్కరాలు సందర్భంగా మొట్టమొదటిసారిగా కాళేశ్వరంలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమాలు సజావుగా, సక్రమంగా పకడ్బందీగా జరిగేందుకు మినట్ టూ మినట్ కార్యక్రమం తయారు చేయాలని సూచించారు. హారతి కార్యక్రమం పర్యవేక్షణకు దేవాదాయ శాఖ నుంచి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. సీఎం ప్రారంభోత్సవానికి వస్తున్నారని, అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవపూర్ నుంచి వీధి దీపాలు ఏర్పాటుతో డివైడర్లు మధ్యలో లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు సూచించారు. రహదారులకు మరమ్మతులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండొద్దని ఆర్ అండ్ బీ జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. తాత్కాలిక బస్టాండ్ వద్ద తాత్కాలిక లైటింగ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ 30 నిమిషాలకు పరిశుభ్రం చేసేలా పర్యవేక్షకులను నియమించాలని ఆయన ఆదేశించారు. పనులు పర్యవేక్షణకు నియమించిన నోడల్ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఒక్క నిమిషం కూడా కరెంటు పోవద్దని కాటారం, బీరసాగర్ నుంచి విద్యుత్ సరఫరా తీసుకోవాలని అన్నారు. 125 కేవీ జనరేటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులకు ప్రతీరోజు అన్నదానం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు నదిలోకి వెళ్లె సందర్భంలో ఎండకు కాళ్లు కాలకుండా మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రంగులు వేసేందుకు ప్రత్యేకంగా జేఎన్‌టీయూ నుంచి సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెయిన్ ఘాట్ వద్ద ఆర్చి స్లాబు వేసినట్లు దేవాదాయ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కరాలు దగ్గర పడుతున్న సమయంలో ఎందుకు స్లాబు వేశారని పని ఎలా అయిపోతుందని చెప్పండి అంటూ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. స్లాబ్ చేయకుండా ఉండాల్సిందని భక్తులు నదిలోకి ఎలా వెళ్తారని మందలించారు. ట్రాఫిక్ ప్లాన్ పక్కాగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే, దేవాదాయ శాఖ రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య ఆర్ అండ్‌బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



పుష్కరఘాట్ వద్ద పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం

- స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటుకు సీఎం ప్రత్యేక దృష్టి
- సింగరేణి సీఎండీ బలరాంనాయక్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, సీఎండీ

కృష్ణకాలనీ, మే 11 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే అనేక ఉద్యోగాలు కల్పించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పైలట్‌కాలనీలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరాంనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ సెంటర్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొత్తంగా 38 రకాల కోర్సుల్లో అభ్యర్థులకు శిక్షణ ఉంటుందని, శిక్షణ సమయంలో ఉచిత మధ్యాహ్నా భోజనం సాయంత్రం స్నాక్స్ అందించనున్నట్లు వెల్లడించారు. భూపాలపల్లిలో ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన సీఎం, డిప్యూటీ సీఎం, జిల్లా మంత్రికి, సింగరేణి యాజమాన్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు సెంటర్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ పా), భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, ఓస్ ఓటూ జీఎం కవీంద్ర, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి, ఐఈడీ జ్యోతి, సింగరేణి అధికార ప్రతినిధి కావూరి మారుతి తదితరులు పాల్గొన్నారు. నిరుద్యోగులకు త్వరితగతిన ఉద్యోగాలు కల్పించే కోర్సులే స్కిల్‌డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ ఇస్తున్నట్లు సీఎండీ బలరాంనాయక్ తెలిపారు. సెంటర్ ప్రారంభోత్సవ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా సోలార్ ఉపయోగం పెరిగిందని, సింగరేణి సంస్థలో సైతం సోలార్ ఉపయోగం ఉందని, ఇలాంటి వాటిపై సైతం శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. ప్రధానమైన 38 కోర్సులను ఎంపిక చేసినట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకున్న యువత తప్పనిసరిగా ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని స్పష్టం చేశారు. గత ఆరు నెలల క్రితం నుంచి స్థానిక శాసన సభ్యులు ఈ సెంటర్ ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేశారని కొనియాడారు. భవిష్యత్తులో సింగరేణి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు ఈ ఏరియా పరిధిలో చేపడుతామని సీఎండీ బలరాం నాయక్ స్పష్టం చేశారు.

సరస్వతీ ఘాట్‌కు పుష్కరఘాట్‌గా నామకరణం

- 15న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటిస్తారు..
- 12 రోజుల పాటు సరస్వతీ హారతి

ఆంధ్రజ్యోతితో రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

మహదేవపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి) : పుష్కరాలను విజయవంతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, గోదావరి నది వద్ద ఉన్న పుష్కరఘాట్‌కు సరస్వతీ ఘాట్‌గా నామకరణం చేయనున్నామని, ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి పేరు ప్రకటిస్తారని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. ఆదివారం కాళేశ్వరం వద్ద పుష్కరఘాట్ వద్ద పనులను పరిశీలించడానికి వచ్చిన ఆమె ఆంధ్రజ్యోతితో పలు విషయాలు మాట్లాడారు.



మాట్లాడుతున్న శైలజా రామయ్యర్

12 రోజుల పాటు నదీ హారతి

కాళేశ్వరంలో ప్రతీ పౌర్ణమి నాడు, ప్రత్యేక రోజుల్లో అఖండ గోదావరి హారతి నిర్వహిస్తుంటారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా 12 రోజుల పాటు సరస్వతి నదికి, గోదావరి నదికి ప్రత్యేక హారతి ఉంటుంది. సరస్వతి మాతకు చీర, సారెతో పాటు ప్రదోషకాలం హారతి ఇవ్వడం చాలా గొప్ప ఆవిష్కరణ అంశం.. ఈ విషయంపై వేద పండితులు, స్వాములతో చర్చించాక నిర్ణయం తీసుకున్నాం.

ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాం..

సరస్వతి పుష్కరాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాం.. రేపటి నుండి సోషల్ మీడియా, వాట్సాప్ , ఫేస్‌బుక్, రేడియో, టీవీల ఆధారంగా ప్రచారం చేస్తాం.. ఇప్పటికే వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల ద్వారా ఉమ్మడి వరంగల్‌తో పాటు అన్ని జిల్లాల్లో సరస్వతి పుష్కరాల గురించి ప్రచారం చేశాం.. ఈ సారి రోజుకు 50 వేల నుండి లక్ష మంది దాకా భక్తులు వస్తారని అంచనా ఉంది.

అన్ని ఏర్పాట్లు సిద్ధం..

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. తాగునీటి వసతి చలువ పందిళ్లు, మరుగుదొడ్లు, పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఏర్పాట్లు చేశాం. నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం. రాజమండ్రి నుంచి 200 మంది కార్మికులు వచ్చారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తున్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మే 22, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములను మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్- రాజీవ్ నగర్	
664862601900	గుమ్మరిపెల్లి రాజా
664862601904	పమిడి శ్రీధర్
శాఖ పేరు: ఆర్మూర్	
069562012638	గంగాధర్ జి
శాఖ పేరు: భైంసా	
395562006093	ఎండి జోసెఫ్ అహ్మద్
395562006106	కొత్మంద శిరీష
శాఖ పేరు: భువనగిరి	
380162005165	[illegible] రాజు
శాఖ పేరు: భూపాలపల్లి	
440062003117	[illegible]
శాఖ పేరు: బోధన్	
376962007254	షేక్ మునీరొద్దీన్
376962006982	[illegible]
శాఖ పేరు: బోయిన్‌పల్లి	
756262000732	బొమ్మెర సాయి కుమార్
756262000790	బొమ్మెర సాయి కుమార్
శాఖ పేరు: [illegible]	
221862002308	[illegible]
శాఖ పేరు: గద్వాల్	
092062013689	బోయ నిర్మలమ్మ
092062015479	జి. నరేష్
శాఖ పేరు: గోదావరిఖని	
068262006881	అబ్దుల్ రహీం మహ్మద్
068262009645	మాకల సంధ్యా రాణి
శాఖ పేరు: గుడిపల్లి	
221962000647	[illegible] బంగారయ్య
శాఖ పేరు: [illegible]	
431462004218	జక్కా హైమావతి
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
728662001083	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
470362000039	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్	
180462008578	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- అబిడ్స్	
041062006081	ఉషా బాయి జలాన్
శాఖ పేరు: హైదరాబాద్- బంజారాహిల్స్ నం.1	
540962000019	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- బర్కత్‌పుర	
112262002350	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- ఖైరతాబాద్	
000862028361	చింతమనేని మాధవి
శాఖ పేరు: హైదరాబాద్ - నల్లకుంట	
037062008571	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- సంతోష్ నగర్	
103562003399	మహ్మద్ సల్మాన్ ఖురేషీ
శాఖ పేరు: హైదరాబాద్- టోలిచౌకి	
112462002666	మహేంద్ర బాబు సింగంశెట్టి
శాఖ పేరు: జమ్మికుంట	
412762002664	దొంగల రాజకొమురు
శాఖ పేరు: జనగాం	
070362017549	[illegible]
శాఖ పేరు: కామారెడ్డి	
069662019329	[illegible]
శాఖ పేరు: కరీంనగర్	
043862007115	నాగిశెట్టి మహేష్
శాఖ పేరు: కరీంనగర్- టవర్ సర్కిల్	
756462000852	దుర్గం శేఖర్
శాఖ పేరు: కోదాడ- తెలంగాణ	
363362000567	[illegible]
శాఖ పేరు: [illegible]	
222262001735	గుడిసె నారాయణమ్మ
శాఖ పేరు: కోరుట్ల	
775562000419	[illegible]
775562000977	[illegible]
శాఖ పేరు: మంథని	
771962001215	[illegible]
771962001396	[illegible]
771962001404	[illegible]
శాఖ పేరు: మెదక్	
069062023753	మహ్మద్ తౌఫిక్ అహ్మద్
069062024837	[illegible]
శాఖ పేరు: ముధోల్- ఆంధ్రప్రదేశ్	
204562005426	[illegible]
204562006331	[illegible]
శాఖ పేరు: నాగర్‌కర్నూల్	
377762005641	[illegible]
శాఖ పేరు: నల్గొండ	
059962009822	బోయినపల్లి సత్యనారాయణరావు
శాఖ పేరు: నరసంపేట	
092162036842	[illegible]
092162035626	[illegible]
092162036928	[illegible]
092162038416	మహేందర్ ఎ
శాఖ పేరు: నారాయణపేట	
753562001736	శ్రీనివాస్ శ్రీనివాస్
శాఖ పేరు: నిర్మల్	
153362013835	[illegible]
శాఖ పేరు: పరకాల	
749262002924	[illegible]
శాఖ పేరు: [illegible]	
130462002184	[illegible]
శాఖ పేరు: రామంతాపూర్	
223462000560	[illegible]
శాఖ పేరు: [illegible]	
286562001822	పంజాల ప్రభాకర్
286562002053	[illegible]
శాఖ పేరు: సత్తుపల్లి	
792562000117	[illegible]
792562000120	[illegible] సూర్యనారాయణ
శాఖ పేరు: సిద్దిపేట	
069162020934	[illegible]
069162023364	[illegible]
శాఖ పేరు: [illegible]	
221162001379	[illegible]
శాఖ పేరు: సిరిసిల్ల - తెలంగాణ	
363262007028	[illegible]
363262008424	ఉడుతల తిరుపతి
శాఖ పేరు: [illegible]	
221262001248	భోగం ప్రభాకర్
శాఖ పేరు: తాండూరు	
379862007141	[illegible]
శాఖ పేరు: [illegible]	
221362001113	[illegible]
శాఖ పేరు: వికారాబాద్	
395862003716	యాదవగొల్ల రఘుపతి
395062003700	[illegible]
శాఖ పేరు: వనపర్తి	
131162021157	[illegible] వెంకట్ రెడ్డి
శాఖ పేరు: వరంగల్	
020162012374	బండా లింగమూర్తి
శాఖ పేరు: వరంగల్- [illegible]	
488862000104	వెంకటశివరాం కృష్ణారెడ్డి కోట
శాఖ పేరు: వరంగల్ - [illegible]	
092262008619	[illegible] శివకుమార్
శాఖ పేరు: జహీరాబాద్	
083662016012	[illegible]
083662016525	ఎస్ శంకర్ రావు
083662016526	[illegible]
శాఖ పేరు: [illegible]	
065262006506	[illegible]
శాఖ పేరు: [illegible]	
214262002143	సునీల్ కుమార్ [illegible]

తేది : 12.05.2025
ప్రదేశం: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, జయశంకర్ (భూపాలపల్లి), వరంగల్, జనగాం, హనుమకొండ, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), నారాయణపేట, ఖమ్మం, నాగర్‌కర్నూల్, వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

శ్రీనివాస్‌రెడ్డికి సాహిత్య పురస్కారం

హసన్‌పర్తి, మే 11 (ఆంధ్రజ్యోతి): ఏలూరులో కళావేదిక ఆధ్వర్యంలో మే 10, 11వ తేదీలలో జరిగిన ప్రపంచ తెలుగు సంబురాల్లో సిందూరమే అనే కవిత గానం చేసినందుకు భీమారం మాతృశ్రీ డిగ్రీ, పీజీ కళాశాల డైరెక్టర్ సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డికి సాహిత్య పురస్కారం అవార్డు లభించింది. ఈ సందర్భంగా కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా శ్రీనివాస్‌రెడ్డికి మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ కార్యవర్గం శ్రీనివాస్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.



జ్ఞాపిక అందుకుంటున్న శ్రీనివాస్‌రెడ్డి

ముఖాముఖి



డాక్టర్ కొట్టె భాస్కర్, కోఆర్డినేటర్, లాంగ్వేజెస్, ఎస్డీఎల్‌సీఈ కేయూ

లాంగ్వేజెస్ అభ్యర్థులకు ఎస్డీఎల్‌సీఈ వరం

ఆంధ్రజ్యోతి : కేయూ దూరవిద్య కేంద్రంలో లాంగ్వేజెస్ కోర్సులు ఏమేమీ ఉన్నాయి ?

కో ఆర్డినేటర్ : దూరవిద్య కేంద్రంలో యూజీ, పీజీ కోర్సుల్లో సంస్కృతం, తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లిష్ కోర్సులున్నాయి.

ఆంధ్రజ్యోతి : డిగ్రీ, పీజీ ప్రవేశాలకు అర్హతలు ఏమిటి ?

కో ఆర్డినేటర్ : డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఇంటర్ ఉత్తీర్ణత సాధించాలి. పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలి.

ఆంధ్రజ్యోతి : ఫీజులు ఎలా ఉంటాయి ?

కో ఆర్డినేటర్ : డిగ్రీ కోర్సులను బట్టి రూ.4500 నుంచి రూ.9200 వరకు ఉంటుంది. అలాగే పీజీ కోర్సులకు రూ. 6వేల నుంచి 15 వేల వరకు ఉంటుంది. వివరాలన్నీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : ఏటేటా అడ్మిషన్ల నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుంది?

కో ఆర్డినేటర్ : ప్రతీఏడాదికి రెండు దఫాలుగా అడ్మిషన్ల నోటిఫికేషన్ వస్తుంది. ఉదాహరణకు జనవరి, జూలైలో రెగ్యులర్‌గా వస్తుంది.

ఆంధ్రజ్యోతి : యూజీ, పీజీ కోర్సుల వ్యవధి ఎంత కాలం ?

కో ఆర్డినేటర్ : యూజీ కోర్సులు మూడేళ్లు.. పీజీ కోర్సులు రెండేళ్లు.. యూజీలో లాంగ్వేజెస్ కోర్సులను కలుపుకుని డిగ్రీ పూర్తి చేయవచ్చు.. యూజీ మూడేళ్లకు ఆరు సెమిస్టర్లు.. పీజీ రెండేళ్లకు నాలుగు సెమిస్టర్లు.. ఏడాదికి రెండు సెమిస్టర్ల చొప్పున నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి : లాంగ్వేజెస్ కోర్సులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎలా ఉంటాయి ?

కో ఆర్డినేటర్ : లాంగ్వేజెస్ కోర్సుల్లో త్వరగా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఉపాధ్యాయులుగా, లెక్చరర్లుగా స్థిరపడవచ్చు. ఎస్డీఎల్‌సీఈలో చదివిన అనేక మంది ఉన్నత స్థాయిలో ఉన్నారు.

ఆంధ్రజ్యోతి : ఫీజు రాయితీలు ఏమైనా ఉంటాయా ?

కో ఆర్డినేటర్ : మహిళలకు ఎస్సీ, ఎస్టీలకు మొత్తం ఫీజుల్లో రూ 300ల వరకు ప్రత్యేక రాయితీ కల్పిస్తారు.

ఆంధ్రజ్యోతి : తరగతుల నిర్వహణ ఎలా ఉంటుంది ?

కో ఆర్డినేటర్ : అడ్మిషన్లు పొందిన అభ్యర్థులందరికీ తరగతులు నిర్వహిస్తాం. అలాగే ప్రామాణికమైన స్టడీ మెటీరియల్‌ను అందజేస్తాం.

- కేయూ క్యాంపస్ (ఆంధ్రజ్యోతి)

పార్కులపై పట్టింపేది ?

- తుప్పుపట్టిన జిమ్ పరికరాలు
- అస్తవ్యస్తంగా వాకింగ్ ట్రాక్‌లు
- వాకర్స్‌కు తప్పని కోతుల బెడద

వడ్డెపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండలోని వివిధ డివిజన్లలోని పార్కులు ఆహ్లాదానికి ఆమెడ దూరంలో మగ్గుతున్నాయి తుప్పు పట్టిన జిమ్ పరికరాలు, అస్తవ్యస్తంగా ఉన్న వాకింగ్ ట్రాక్‌లతో వాకర్స్ నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కోతుల బెడద పార్కుల్లో నిత్యకృత్యమైంది.

ఆహ్లాదం ఆవిరి

హనుమకొండలోని కనకదుర్గాకాలనీ, పరిమళ కాలనీ, శ్యామల దుర్గాదాస్ కాలనీ, వడ్డెపల్లిలోని ప్రణయ్ పార్కుల్లో ప్రజలకు ఆహ్లాదం కొరవడింది. శారీరక దారుఢ్యతను పెంచుకునేందుకు, ఆహ్లాదంగా గడపడానికి నిత్యం ప్రజలు పార్కులకు వస్తుంటారు. పార్కుల్లో కనీస సౌకర్యాలు లేక వాకర్స్ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారు. కనకదుర్గాకాలనీ పార్కుతోపాటు పరిమళ కాలనీ పార్కులో చెత్త కుప్పలుగా పేరుకుపోయాయి. అంతే గాకుండా రాత్రివేళల్లో పార్కుల్లో మందుబాబులు మద్యం సేవించి బీరు, వాటర్, సోడా బాటిళ్లను అక్కడే వేసి వెళ్తున్నారు. పోలీసుల గస్తీ లేక పార్కులు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

తుప్పు పట్టిన జిమ్ పరికరాలు

హనుమకొండ వడ్డెపల్లిలోని ప్రణయ్‌పార్కులో చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన పరికరాలు తుప్పు పట్టి పోయాయి. కనకదుర్గా కాలనీలోని పార్కులో అమర్చిన జిమ్ పరికరాలు సైతం ఎండకు ఎండి వానకు తడిసి పాడైపోయి పనిచేయకుండా మారాయి. మునిసిపల్ సిబ్బంది ఆలనా పలనా లేక జిమ్ పరికరాలు పనిచేయక వాకర్స్ ఎన్నో అవస్థలను ఎదుర్కొంటున్నారు.



ప్రణయ్ పార్క్‌లో తుప్పు పట్టిన పిల్లల ఆట పరికరం



గుంతలు, అపరిశుభ్రంగా మారిన గోపాల్‌పూర్ చెరువుకట్టపై వాకింగ్ ట్రాక్



కనకదుర్గా కాలనీ పార్క్‌లో పేరుకుపోయిన చెత్త

అస్తవ్యస్తంగా వాకింగ్ ట్రాక్‌లు

హనుమకొండ వడ్డెపల్లిలోని ప్రణయ్ పార్కుతో పాటు ఎక్సైజ్ కాలనీలోని రాజీవ్‌పార్కులో మట్టి వాకింగ్ ట్రాక్‌లు లేవు. వాకింగ్ ట్రాక్‌లలో టైల్స్ ఏర్పాటుచేయడం వల్ల వాటిపై నడిచే తమకు మోకాళ్ల నొప్పులు వస్తున్నాయని పలువురు వాకర్స్ వాపోతున్నారు. హనుమకొండ గోపాల్‌పూర్ ఊర చెరువుతో పాటు అరకలసాయి కుంట కట్టలపై వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేయలేదు. ఈ కట్టలు గుంతలమయంగా మారడంతో నడక నరక యాతనగా మారుతోందని పలువురు వాకర్స్ వాపోతున్నారు.

కోతుల బెడద

హనుమకొండలోని వివిధ పార్కుల్లో వాకింగ్‌కు వెళ్లే వాకర్స్ కోతుల బెడదను నిత్యం ఎదుర్కొంటున్నారు. కోతులు గుంపులుగుంపులుగా పార్కుల్లో సంచరిస్తూ వాకర్స్‌పై దాడి చేస్తున్నాయి. దీంతో వాకింగ్‌కు వెళ్లడానికే వాకర్స్ జంకుతున్నారు. కనకదుర్గాకాలనీ పార్కులో కోతుల బెడద తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. కాలనీ పార్కులో కోతులను బంధించేందుకు మునిసిపల్ సిబ్బంది బోన్లను సైతం ఏర్పాటు చేసింది. కోతులను పట్టి ఆహ్లాదమైన వాతావరణాన్ని కల్పించాలని వాకర్స్ మహా నగర పాలక సంస్థ అధికారులను కోరుతున్నారు.



కనకదుర్గా కాలనీ పార్క్‌లో కోతులను పట్టేందుకు ఏర్పాటు చేసిన బోను

పార్కుల్లో సౌకర్యాలు కల్పించాలి

తాళ్లపల్లి విజయ్, వాకర్, వడ్డెపల్లి



హనుమకొండలోని వివిధ డివిజన్లలో గల పార్కుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి. వాకింగ్ ట్రాక్‌లలో టైల్స్‌కు బదులు మట్టితో కూడిన అధునాతనమైన టెక్నాలజీతో రూపొందించిన ట్రాకింగ్‌లను ఏర్పాటు చేయాలి. కోతుల బెడదను అరికట్టాలి. పార్కుల్లో తాగునీటితోపాటు మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పోలీసులు పార్కుల్లో గస్తీ పెంచాలి.

మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న రాగుల రమేష్

వరంగల్ ఎడ్యుకేషన్, మే 11 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లాలోని పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు ఇవ్వొద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ పాఠశాలలో మధ్యాహ్నభోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె. శాంత అధ్యక్షతన మధ్యాహ్నభోజన కార్మికులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ... హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారులు మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వడానికి నిర్ణయించడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇరవై ఏళ్లగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని వండిపెడుతూ ఉపాధి పొందుతున్న కార్మికులు రోడ్డు మీద పడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలనెలా బిల్లులు, వేతనాలు రాకపోయినా కష్టనష్టాలకోర్చి వండిపెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టకొట్టడం అధికారులకు సరికాదని హితవు పలికారు. జిల్లా విద్యాశాఖాధికారుల నిర్ణయాన్ని నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులను కలిసి సమస్యను వివరిస్తామన్నారు. ఈ నెల 14న హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించి, మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్‌ను కేటాయించాలని ఆందోళనతో కూడిన పోరాటాలు చేస్తుంటే.. అధికారులు మాత్రం కార్మికులు పొట్టలుకొట్టే నిర్ణయాలు తీసుకోవడమేంటని ప్రశ్నించారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల అధికారుల నిర్ణయం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖాధికారులు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి నిడిగొండ రజిత, నాయకులు సక్కుబాయి, కవిత, స్వప్న, రాణి, విజయ, శారద, వసుంధర, తస్లీమ్, సరిత, రజిత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నియామక పత్రాలను అందజేస్తున్న తిరుమల్‌రావు

ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎస్‌వీఎస్ విద్యార్థులు ఎంపిక

హసన్‌పర్తి, మే 11 (ఆంధ్రజ్యోతి): ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్‌లో జరిగిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఇదే కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్లు ఎస్‌వీఎస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు తెలిపారు. హైదరాబాద్‌కి చెందిన ఎల్లాడి క్లౌడ్ సొల్యూషన్ అనే కంపెనీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ గ్రూప్‌నకు చెందిన ముగ్గురికి రూ.2.5లక్షలతో, ఏఐఎంఎల్ కోర్సు చదువుతున్న ఇద్దరికి రూ.8.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు లభించడంపై డాక్టర్ తిరుమల్‌రావు హర్షం వ్యక్తం చేసి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. అలాగే ఇటీవల జరిగిన ప్లేస్‌మెంట్స్‌లో 234 మంది వివిధ గ్రూపుల విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు.



సీపీఐ జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు

బహిరంగ సభను విజయవంతం చేయాలి

సీపీఐ సీనియర్ నాయకుడు రాజమౌళి

హసన్‌పర్తి, మే 11 (ఆంధ్రజ్యోతి): హసన్‌పర్తిలో మే 26న జరిగే సీపీఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ సీనియర్ నాయకుడు నేదునూరి రాజమౌళి పిలుపునిచ్చారు. మండలంలోని సుబ్బయ్యపల్లిలో వస్కుల భరత్ అధ్యక్షతన జరిగిన శాఖ మహాసభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సీపీఐ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బహిరంగ సభతో పాటు మే 27న శుభమస్తు గార్డెన్‌లో మహాసభ 300 ప్రతినిధులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాట రూపకల్పన చేయడం, నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. సీపీఐ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సుబ్బయ్యపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పుట్ట రాజు, కమిటీ సభ్యులు పుట్ట ప్రశాంత్, శేఖర్, పుట్ట లక్ష్మణ్, పుట్ట మనోజ్, రాళ్లబండి రాజు, చుంచు బన్ని, పుట్ట రవీందర్, చుంచు కొమురయ్య, పుట్ట తిరుపతి పాల్గొన్నారు.

శ్వేతార్కలో నరసింహస్వామి జయంతి

కాజీపేట, మే 11 (ఆంధ్రజ్యోతి): కాజీపేట శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో ఆదివారం నరసింహస్వామి జయంతిని వైభవంగా జరిగాయి. స్వామివారికి మంగళస్నానం, పంచామృతం పంచవర్ణ పానాభిషేకం నిర్వహించారు. స్వామివారికి మూలమంత్ర హవన కార్యక్రమం నిర్వహించారు. ఐనవోలు సాయికృష్ణ, దేవాలయ అర్చకులు రోహిత్ వర్మ హరికృష్ణలు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాద వితరణ, అన్నపూర్ణ భవన్‌లో అన్నదానం చేశారు. ఈ పూజల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మహిళా కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గం

వడ్డెపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ గచ్చిబౌలిలో ప్రారంభమైన అందాల పోటీలను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన మహిళా కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గమని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ జె. కళావతి, కోకన్వీనర్లు అనిత, రమ పేర్కొన్నారు. ఆదివారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. భారత స్త్రీల శరీరాలను అంతర్జాతీయ పెట్టుబడిదారులకు సరుకుగా ఉపయోగించుకోవడానికి, విలాస వస్తువుగా మార్చడానికే ఈ అందాల పోటీలను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పహల్గాం సంఘటనతో భారత సమాజం తీవ్ర భావోద్వేగంలో ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అందాల పోటీలను నిర్వహించడం ఎంత వరకు సమంజసమని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

సాధు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ



వడ్డెపల్లి, మే 11 (ఆంధ్రజ్యోతి) : సాధు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా హనుమకొండ పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. సాధు రక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు అంబికేశ్వరానంద భారతి ఈ మేరకు ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గోసంరక్షణ, సాధు సంరక్షణ, గీతా సంరక్షణ, వేద సంరక్షణ, సనాతన పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు.

కనుల పండువగా దొప్ప నర్సింహుడి కల్యాణం



దొప్ప లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణంలో పాల్గొన్న మహిళలు

హనుమకొండ కల్చరల్, మే 11 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ బ్రాహ్మణవాడలోని కాకతీయుకాలం నాటి ప్రాచీన దొప్ప లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం వైశాఖ శుద్ధ పౌర్ణమి వేళ నృసింహ జయంతిని పురస్కరించుకొని నేత్రపర్వంగా స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు బూరుగుపల్లి చంద్రశేఖర శర్మ, సునీత దంపతుల ఆధ్వర్యంలో స్మార్త సంప్రదాయం ప్రకారం కల్యాణం నిర్వహించారు. ప్రముఖ వేద పండితుడు గంగాధర ఫణిభూషణ శర్మ ప్రధాన యాగ్నికులుగా వినోద్ శర్మ, కార్తికేయ శర్మ, గోపీక్రిష్ణ శర్మ, ప్రశాంతాచార్యులు, శ్రవణ్ తదితర అనేకమంది వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల మధ్య కల్యాణ తంతు నిర్వహించారు. శనివారం స్వామివారి జయంతి వేడుకల్లో భాగంగా 108 కళశాలతో వైభవంగా అభిషే కం, సుదర్శన హోమం నిర్వహించారు. ఉపనిషత్ సేవాకాలం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఆదివారం శ్రీ లక్ష్మి నర్సింహుడి కల్యాణోత్సవంతో పాటు భక్తులకు విశేష అన్నదానం నిర్వహించారు. కల్యాణంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పుష్పయాగంతో జయంతి వేడుకలు పరిసమాప్తం అయ్యాయి. మహిమాన్వితుడైన నృసింహస్వామి భక్తుల పాలిట కొంగుబంగారంలా భాసిల్లుతున్నాడని ఆలయ అర్చకుడు బూరుగుపల్లి చంద్రశేఖర శర్మ తెలిపారు.

చీరల పంపిణీ

న్యూశాయంపేట, మే 11 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని కరుణ మైత్రి పాజిటివ్ పీపుల్ సర్వీస్ సొసైటీలో ఆదివారం సామాజికవేత్త పొన్నెజు అశోక్‌కుమార్ - శ్రీదేవి దంపతులు ఎయిడ్స్ బాధిత మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తమ 41వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేశామన్నారు. అనంతరం సొసైటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రవీందర్, లావణ్య, మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులకు మోక్షమెప్పుడో ?

- అసంపూర్తిగా ఈదులవాడు కల్వర్టు నిర్మాణం
- నెల రోజులుగా రాకపోకలు బంద్
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు, వాహనదారులు



బెడ్ వరకే నిర్మాణమై నిలిచిపోయిన కల్వర్టు పనులు

వరంగల్ కార్పొరేషన్, మే 11 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్‌లో జరగాల్సిన కల్వర్టు పనులు ఆదిలోనే ఆగిపోయాయి. అభివృద్ధి పనులు బెడ్‌వరకే అసంపూర్తిగా మిగిలి పోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. గతంలో కొత్తూరుజెండా బైపాస్‌రోడ్డు ప్రారంభం వద్ద మంగళివాగులో మురుగు నీరు కలిసేందుకు కల్వర్టు నిర్మించాలని బల్దియా అధికారులు నిర్ణయించుకున్నారు.

ఇందుకు రూ.19లక్షలు కేటా యించారు. బల్దియాకు చెందిన ఓ కాంట్రాక్టర్ నామినేటెడ్ వర్క్ కింద పని దక్కించుకుని నెల కిందట రోడ్డును జేసీబీతో తవ్వి పెద్ద గుంత చేశాడు. అయితే పనులు తొలిదశలోనే ఆగిపోయాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు నెల రోజులుగా కొత్తూరురోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి.

మంగళివాగు మాదే..

ప్రస్తుతం మంగళివాగుగా చెప్పుకుంటూ కల్వర్టు పనులు నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌కు పెద్ద సమస్య వచ్చిపడింది. ఈ మంగళివాగు భూమి మొత్తం తమ సర్వే నెంబర్‌లోనే ఉందని పనులు చేయాలంటే తమ భూమికి ఖరీదు కట్టించాలని స్థానికులు కొందరు పనులను అడ్డుకున్నట్టు తెలుస్తోంది. కల్వర్టు పనులు నిర్వహించే కూలీలను సైతం బెదిరింపులకు పాల్పడుతూ మెటీరియల్ సైతం రాత్రి సమయాల్లో తీసుకెళ్లినట్టు తెలిసింది. నెల రోజులుగా ఈ రచ్చ జరుగుతున్నప్పటికీ కార్పొరేటర్, ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంలో పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు బొక్కలగడ్డ, ఈదులవాగు, రెడ్డికాలనీ, సుభాష్‌కాలనీలలో ఇరుకు గల్లీల నుంచి ప్రయాణం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బల్దియా అధికారులు, కార్పొరేటర్ స్పందించి కల్వర్టు పనులు పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

చేపల మార్కెట్ లేక నానా అవస్థలు

ప్రస్తుతం నిర్మిస్తున్న కల్వర్టు పక్కనే సుమారు 50మంది మహిళలు చేపల విక్రయాలు జరుపుతున్నారు. దీంతో కేయూ, పెద్దమ్మగడ్డ ప్రధాన రోడ్డును పైనే కొనుగోలుదారులు వాహనాలు పార్కింగ్ చేయడం ఇబ్బందిగా మారుతోంది. కల్వర్టు నిర్మాణం నిలిచిపోవడం, పక్కనే చేపల మార్కెట్ అడ్డుగా ఉండడంతో అటుగా ప్రయాణించే ప్రజలకు నరకయాతనగా మారింది. చేపల వ్యాపారులకు మరోచోట స్థలం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



రోడ్డుకు అడ్డంగా పోసిన మట్టికుప్పలు

రాకపోకలకు ఇబ్బందిగా మారింది..

శాతిరి భిక్షపతి, బిల్డర్, హనుమాన్‌నగర్



నెల రోజులులుగా ఇక్కడి కల్వర్ట్ పనులు పెండింగ్‌లో ఉండడం వల్ల హనుమకొండకు వెళ్లి వచ్చేందుకు ఇబ్బందిగా ఉంది. మా ప్రాంతంలో నివసించే ప్రతీ ఒక్కరు నగరానికి వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గం గుండానే ప్రయాణిస్తాం. అధికారులు స్పందించి ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి.

నెల రోజులుగా రాకపోకలు లేవు..

రాపాక రాజు, ఎలక్ట్రీషన్, పెద్దమ్మగడ్డ



ప్రతీరోజు పెద్దమ్మగడ్డ నుంచి హనుమకొండలో జరుగుతున్న పనుల కోసం నాతోపాటు ఈ ప్రాంత ప్రజలు ఈదులవాగు, కొత్తూరుజెండా రోడ్డు గుండా ప్రయానిస్తాం. నెల రోజులుగా ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నా ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. త్వరగా కల్వర్టు పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలి.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : హన్మకొండ

Hanamkonda ACO - 9985410935,
Hasanparthy SR - 9059882000, Hanamkonda - 9704361601
Parkal SR- 7396327489, Kazipet SR - 8519926489
ACM - 9985411664

నవ్య
కుటుంబ కదంబం
సోమవారం • 12 మే 2025



ఈ సోషల్ మీడియా యుగంలో ఒకరి వద్ద ఉన్న ఉత్పత్తులను, సేవలను ప్రపంచం ముందు ఉంచటానికి 'యూట్యూబ్', 'ఎక్స్', 'ఫేస్‌బుక్', ఆన్‌లైన్ మార్కెటింగ్ లాంటి అనేక సాధనాలు ఉన్నాయి. అయితే చాలా మందికి వీటిని ఎలా ఉపయోగించుకోవాలో తెలీదు. అలాంటి వారి కోసం హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ మణి పవిత్ర - 'క్రియేటర్ వెర్స్' పేరిట ఒక వినూత్న ప్రయోగం చేస్తున్నారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

వారి ప్రశ్నలకు సమాధానాలివే..

"నేను వృత్తిరీత్యా డాక్టర్‌ని. కానీ ఐఎస్‌బీలో కోర్సు చేసిన తర్వాత- ఔత్సాహిక వ్యాపారవేత్తలకు తమ వ్యాపారం ఎలా పెంచుకోవాలనే విషయంపై సలహాలు ఇవ్వటం మొదలుపెట్టాను. కొన్ని సంస్థలకు సలహాదారుగా కూడా పనిచేస్తున్నా. నా పదేళ్ల అనుభవంలో అనేకమంది వ్యాపారవేత్తలు నా దగ్గరకు వస్తూ ఉండేవారు. వారికి తాము చేసే వ్యాపారం పట్ల చాలా స్పష్టత ఉంటుంది. అయితే దాన్ని ఎక్కువమంది దగ్గరకు ఎలా తీసుకువెళ్లాలో తెలియదు. గత ఐదేళ్లగా మన దేశంలో సోషల్ మీడియా క్రియేటర్స్ సంఖ్య బాగా పెరిగింది. తాజా గణాంకాల ప్రకారం 2020లో మన దేశంలో సుమారు 10 లక్షల మంది ఉంటే - 2024 నాటికి వీరి సంఖ్య 40 లక్షలకు పెరిగింది. అయితే వీరిలో చాలా మంది నిపుణులు కారు. చూడటానికి బావుంటారు కాబట్టి, వినోదం అందించగలరు కాబట్టి తాము వీడియోలు చేసి ఆన్‌లైన్‌లో పెడుతూ ఉంటారు. వీరితోపాటు డాక్టర్లు, ఔత్సాహిక వాణిజ్యవేత్తలు లాంటి వారు సోషల్ మీడియాను ఉపయోగించుకోవచ్చనే ఆలోచనతో 'క్రియేటర్స్ వెర్స్'ను ప్రారంభించాను.

రకరకాలుగా...

రీల్స్, యూట్యూబ్ వీడియోలు ఇళ్లలో చిత్రీకరించటం కష్టం. బయటి శబ్దాలు వినిపిస్తూ ఉంటాయి. హఠాత్తుగా ఎవరో ఒకరు వచ్చేస్తూ ఉంటారు. అంతేకాకుండా వీడియోలో మనం ఎలా కనిపిస్తున్నామో కూడా మనకు తెలియదు. ఇలాంటి కష్టాలేవీ లేకుండా 'క్రియేటర్స్ వర్స్'లో సుమారు 30 రూములు ఉన్నాయి. 60 దాకా బ్యాక్‌డ్రాప్స్ ఉన్నాయి. అంటే ఒకోచోట రకరకాలుగా వీడియోలు చేసుకోవచ్చు. దీని వల్ల బ్యాక్‌డ్రాప్‌ల సమస్య తీరిపోతుంది. ఇక విగిలింది స్క్రిప్ట్. దీని కోసం మూడు రోజుల ఆన్‌లైన్ శిక్షణ ఇస్తాం. ఇక్కడ ఒక విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలి. ప్రతి వ్యాపారానికి కస్టమర్స్ ఉంటారు. వారికి అనేక ప్రశ్నలు



ఉంటాయి. వ్యాపారం పెరుగుతున్న కొలది ఈ ప్రశ్నలు కూడా పెరుగుతూ ఉంటాయి. కానీ చాలా సందర్భాలలో సమయాభావం వల్ల వినియోగదారుల ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పలేరు. అందువల్ల కస్టమర్లు వేసే ప్రశ్నలన్నింటినీ ఒకో చోట రాసుకొని రమ్మని చెబుతాం. ఈ ప్రశ్నలకు సమాధానాలను తయారుచేయటంలో మేము వారికి సహకరిస్తాం. అంటే వారి ప్రశ్నలకు వీడియోల ద్వారా సమాధానాలిస్తాం. మేము సహాయపడటమే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) నుంచి సాయం ఎలా తీసుకోవాలో నేర్పుతాం. చాలామందికి ఏఐ అనేది మన పని సులువు చేసే సాధనంగా మాత్రమే తెలుసు. కానీ దాన్ని అనేక రకాలుగా వినియోగించుకోవచ్చు. ఈ విధంగా స్క్రిప్ట్‌లు పూర్తయిన తర్వాత మూడు నుంచి నాలుగు రోజుల్లో వేర్వేరు బ్యాక్‌డ్రాప్స్‌లో సుమారు 100 వీడియోలు చేయిస్తాం. ఈ వీడియోలన్నింటినీ ఆ తర్వాతి 21 రోజుల్లో ఎడిట్ చేయించి, అప్‌లోడ్ చేసుకోవటానికి సిద్ధం చేయిస్తాం. అంటే రోజుకు ఒక వీడియో చొప్పున అప్‌లోడ్ చేసుకున్నా- మూడు నెలల పాటు ఎటువంటి సమస్య ఉండదు.

ఇలాంటి కథలెన్నో...

నా దగ్గరకు శిక్షణకు వచ్చే వారిలో డాక్టర్లు, వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించేవారు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు... ఇలా అనేక మంది ఉన్నారు. నా ఉద్దేశంలో ప్రతి వ్యక్తికి ఒక కథ ఉంటుంది. ఒక నైపుణ్యం ఉంటుంది. ఆ నైపుణ్యం ఉందనే సంగతి వారికి కూడా తెలియదు. ఇలాంటి ఒక ఉదాహరణ చెబుతాను. నా దగ్గర ఒకామె శిక్షణ పొందారు. ఆమె భర్త చనిపోయారు. ఆమె పిల్లవాడికి ముంబాయిలో సీటు వచ్చింది. దాంతో వాళ్లు హైదరాబాద్ నుంచి ముంబాయికి మకాం మార్చాల్సి వచ్చింది. ఆమెకు ముంబాయిలో ఎవరు తెలియదు. అందువల్ల ఆమె ఇంటి కోసం రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ దగ్గరకు వెళ్లి మాట్లాడుతూ ఉండేవారు. అలా తన అనుభవాలన్నింటినీ వీడియోల రూపంలో యూట్యూబ్‌లో పెట్టడం మొదలుపెట్టారు. ఈ వీడియోలు చూసి సమాచారం కోసం కొందరు ఆమెకు ఫోన్లు చేయడం

> చాలామంది మాతృభాషలో కాకుండా ఇంగ్లీషులో వీడియోలు చేయటానికి ఇష్టపడుతూ ఉంటారు. కానీ నా అనుభవంలో ఎవరి మాతృభాషలో వారు వీడియోలు చేస్తేనే ఎక్కువ ఆదరణ లభిస్తుంది. నా దగ్గరకు వచ్చిన వారందరినీ తెలుగు, హిందీలలోనే వీడియోలు చేయమని ప్రోత్సహిస్తూ ఉంటాను.

ప్రారంభించారు. ఇలా ఆమె సుమారు 100 వీడియోల దాకా చేశారు. గత వారం ఆమె ఒక ఏజెంట్ ద్వారా 3.5 కోట్ల విలువైన ఇంటిని అమ్మించారు. తనకు రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసే సామర్థ్యం ఉందనే విషయం ఆమెకు కూడా తెలియదు. ఇలాంటి కథలెన్నో! మన చుట్టూ ఉన్న సమాజంలో నైపుణ్యం ఉన్న వ్యక్తులు అనేక మంది ఉన్నారు. వీరందరూ తమ నైపుణ్యాలను ప్రపంచానికి తెలియజేయటానికి, ఎంతో కొంత డబ్బు అదనంగా సంపాదించుకోవటానికి సోషల్ మీడియా సరికొత్త అవకాశాలు కల్పిస్తోంది. వీటిని వాడుకోగలిగిన నాడు మరింత పురోగతిని సాధించగలుగుతాం."

మిస్ వరల్డ్



అందాల పోటీల్లో అందానికే తొలి ప్రాధాన్యం కాబట్టి అందం ఉంటే చాలు అందాల కిరీటం ఎగరేసుకుపోవచ్చు అనుకుంటాం. కానీ నిజానికి ఆ స్థాయికి చేరుకోవడం కోసం అందగత్తెలు పడే పాట్ల గురించి బయటి ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువ. మాజీ భారతీయ ప్రపంచ సుందరి విజేతలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. వాళ్లు కైవసం చేసుకున్న కిరీటాల వెనకున్న కథలివి...

మాజీల వెనక మజిలీలు

ప్రపంచ సుందరి కిరీటం సొంతం చేసుకోడానికి అందంతో పాటు తెలివితేటలు, ఆర్థిక స్థోమత, పట్టుదలలు కూడా మెండుగా ఉండాలి. వీటిలో ఏ ఒక్కటి లోపించినా కిరీటం చేజారిపోతుంది. మన భారతీయ ప్రపంచ సుందరులైన రీటా ఫారియా, డయానా హేడెన్, ఐశ్వర్యా రాయ్, యుక్తా ముఖీలు కూడా అందలాల్ని అందుకోవడం కోసం ఎన్నో అవరోధాలను అధిగమించారు.

శ్వాసం,

అరువు దుస్తులతో అందలానికి

1966లో మహారాష్ట్రకు చెందిన ఒక యువతి ఈత దుస్తుల్లో ర్యాంప్ మీద నడిచి, ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఏదో సరదా కోసం అందాల పోటీలో పాల్గొనాలనుకున్న ఆమె, పర్సులో మూడంటే మూడు పౌండ్లతో, స్నేహితుల దగ్గరి నుంచి అరువు తెచ్చుకున్న దుస్తులు, చెప్పులు నింపిన సూట్‌కేసుతో లండన్‌కు ప్రయాణించింది. ఆమే... ప్రపంచ సుందరి కిరీటాన్ని పొందిన మొట్టమొదటి ఆసియా వాసి, రీటా ఫారియా. రీటాకు ఆ పోటీల్లో పాల్గొనడానికి తగిన ఆర్థిక స్థోమత ఒక్కటే కాదు. అందుకు తగిన ముందస్తు శిక్షణ, దుస్తులు, పాస్‌పోర్టు కూడా లేవు. అసలు ర్యాంప్ మీద నడిచేటప్పుడు ఏ దుస్తులు వేసుకోవాలో కూడా తెలియదామెకు. ఆ విషయంలో రీటాకు తల్లి



సహాయపడింది. ఆమె తన స్నేహితుల నుంచి కొన్ని చీరలను, పెర్సిస్ ఖంబట్టా అనే నటి నుంచి ఈత దుస్తులను అరువు తెచ్చి కూతురికి అందించి, పోటీలకు సాగనంపింది. చివరకు వాళ్ల శ్రమ వృథా పోలేదు. అంతిమంగా 1966 ప్రపంచ సుందరి పోటీల్లో, ఒక వైద్యురాలిగా భారత దేశ జనాభా నియంత్రణ ఆవశ్యకత గురించిన తన సంచలనాత్మకమైన సమాధానంతో చరిత్ర సృష్టించి, ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకోగలిగింది రీటా ఫారియా. అందాల పోటీలో విజయం సాధించినప్పటికీ, రీటా, తన వైద్య వృత్తిని కొనసాగించి, ఐరిష్ వ్యక్తిని పెళ్లాడి, ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో గైకాలజిస్టుగా స్థిరపడిపోయింది.

హైదరాబాద్‌కు వన్నె తెచ్చి...

1997 ప్రపంచ సుందరి అందాల పోటీలో గెలవడం ద్వారా, ప్రపంచానికి హైదరాబాద్‌ను పరిచయం చేసిన అందాల భామ, డయానా హేడెన్! ప్రపంచ సుందరి బిరుదుతో పాటు అదే అందాల పోటీలో, మిస్ వరల్డ్ ఆసియా అండ్ ఓషనియా, మిస్ ఫొటోజెనిక్ అండ్ స్పెక్టాక్యులర్ స్విమ్‌వేర్ అనే మరో మూడు బిరుదులను కూడా పొందిన అరుదైన భామ ఆమె. డయానా, 14 ఏళ్ల వయసులోనే బడి మానేసి, కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఉద్యోగం చేయడం మొదలుపెట్టిందనే విషయం ఎంతో కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఉద్యోగం పొందడం కోసం వయసుతో పాటు, తన విద్యార్హతల గురించి కూడా ఆమె అబద్ధాలు చెప్పవలసి వచ్చింది. ప్రపంచ సుందరి పోటీల్లో గెలుపు తర్వాత, ఆత్మవిశ్వాసం, గ్రూమింగ్‌కు సంబంధించిన తన అనుభవాలను పంచుకుంటూ, సాటి అందాల భామలకు మార్గదర్శిగా మారిందామె. వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్‌కు సంబంధించి ఎన్నో సెమినార్లు, వర్క్‌షాప్స్ కూడా నిర్వహించింది.

గౌన్ జిప్ ఊడిపోయినా...

1994 ఫెమినా మిస్ ఇండియా పోటీలో సుస్మితా సేన్ చేతిలో పరాజయం పాలైన ఐశ్వర్యా రాయ్, అదే ఏడాది ప్రపంచ సుందరి పోటీ నెగ్గి తన తడాఖా చాటుకుంది. ఆ రెండు వేడుకల్లో చోటు చేసుకున్న ఏకరూప సంఘటనలను గుర్తు చేసుకుంటూ, మిస్ ఇండియా, మిస్ వరల్డ్ పోటీల చివరి ట్రయల్‌లో తన గౌన్‌కు జిప్ ఊడిపోవడం గురించీ, ఆ రెండు సందర్భాల్లో కురిసిన కుంభవృష్టి గురించీ మీడియాతో ప్రస్తావించింది. చివరిగా తన విజయాన్ని ప్రస్తావిస్తూ... "ఏదేమైతేనేం భారతదేశం మళ్లీ గెలిచింది" అని నినదించి, ప్రపంచ సుందరి పోటీలకే వన్నె తీసుకొచ్చింది.

కిరీటాన్ని తెచ్చిపెట్టిన తెలివైన సమాధానం

అందాల కిరీటాన్ని సొంతం చేసుకోవడమొక్కటే కాదు, దేశం గర్వించేలా ప్రపంచ వేదిక మీద భారతీయ సంస్కృతి సంప్రదాయాలను చాటడం చాలా ముఖ్యం. 1999 ప్రపంచ సుందరి విజేత యుక్తా ముఖీ అదే చేసింది. ఒక కూతురిగా తన తల్లితండ్రులకిచ్చే ముఖ్యమైన సలహా ఏదనే ప్రశ్నకు, "ఏది ఏమైనా నేను మీకు అండగా ఉంటాను. మీరు నాకు నేర్పిన విలువలకు కట్టుబడి నడుచుకుంటూ, కుటుంబ విలువలను చాటడంలో మనదరం కలిసిమిగతా ప్రపంచానికి ఆదర్శవంతంగా నిలుద్దామని నా తల్లితండ్రులకు చెప్తాను" అని సమాధానమిచ్చింది యుక్తా ముఖీ! ప్రపంచ సుందరి కిరీటాన్ని గెలుచుకోవడంలో ఆమెకు ఈ సమాధానమే తోడ్పడింది. 2000 సంవత్సరంలో ప్రియాంకా చోప్రా మరొక తెలివైన సమాధానంతో ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకుంది. 18 ఏళ్ల వయసుకే ప్రపంచ సుందరిగా ఎంపికైన ప్రియాంక, చివరి రౌండ్‌లో ఒక ప్రశ్నకు సమాధానంగా, మదర్ థెరెసాను తానెంతో ఆరాధిస్తాననీ, ఆ కరుణామయి నిస్వార్థ గుణం, అంకితభావాలే తనకు ప్రేరణలని చెప్పి అందర్నీ మెప్పించి, ప్రపంచ సుందరి కిరీటాన్ని గెలుచుకోవడం విశేషం.

మరింత స్త్రీత్వం ఉట్టిపడేలా...

2017లో ప్రపంచ సుందరి కిరీటాన్ని గెలుచుకున్నప్పుడు మానుషి చిల్లర్ ఆనందానికి పట్టపగ్గాలే లేకుండా పోయాయి. అయితే ఆ సమయంలో తన ప్రతిస్పందన మరింత స్త్రీత్వం ఉట్టిపడేలా ఉంటే బాగుండేదని బాధపడింది మానుషి. పోటీల తదనంతరం వీడియోలో తన ప్రతిస్పందనను పలు మార్లు పరిశీలించాననీ, ఆ సమయంలో తాను మరికాస్త స్త్రీత్వం ఉట్టిపడేలా ప్రవర్తించి ఉంటే బాగుండేదనీ, కానీ ఆ సమయంలో తాను సహజసిద్ధంగా ప్రతిస్పందించాననీ మీడియాతో చెప్పుకుంది.

కౌన్సెలింగ్

ఆ మచ్చలు ప్రమాదకరమా?

నాకు 35 ఏళ్లు.. ఈ మధ్యకాలంలో నా చర్మంపై నల్లటి మచ్చలు వస్తున్నాయి. క్యాన్సర్ అనే అనుమానంతో భయమేస్తోంది. ఈ మచ్చలు పోయేందుకు పరిష్కారమేదైనా ఉందా?

కొందరికి వయస్సుతో పాటుగా చర్మంపై నల్లటి మచ్చలు వస్తూ ఉంటాయి. అయితే అన్ని మచ్చలు క్యాన్సర్‌ను సూచించవు. మన చర్మంలో మెలెనిన్ అనే పదార్థం ఎక్కువ ఉత్పత్తి అయితే ఈ మచ్చలు ఏర్పడతాయి. ఎక్కువగా ఎండలో తిరుగుతూ ఉన్నా.. హార్మోన్ సమస్యలు ఏర్పడినా ఈ మచ్చలు వచ్చే అవకాశం ఉంది. హార్మోన్ సమస్యల వచ్చే మచ్చలు సాధారణంగా బుగ్గల మీద.. ముక్కు మీద.. నుదుటి మీద ఏర్పడతాయి. కొన్ని సార్లు ఎగ్జిమా వంటి చర్మ వ్యాధుల వల్ల కూడా మచ్చలు వచ్చే అవకాశముంది. ఈ మధ్య కాలంలో లేజర్ చికిత్సల ద్వారా ఈ మచ్చలను తొలగించటానికి వీలవుతోంది. ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా స్పష్టంగా చెప్పాలి. ఈ మచ్చల పరిమాణం పెరగకపోతే పర్వాలేదు. కానీ అవి పెరుగుతూ ఉన్నా.. దురద పెడుతున్నా.. వాటి నుంచి రసి కారుతున్నా వెంటనే డాక్టర్‌కు చూపించుకోవాలి. లేకపోతే అవి ప్రమాదకరంగా మారే అవకాశముంది.

మెడపై గీతలు వస్తున్నాయా...

వాతావరణంలో మార్పులు, జీవన విధానాల వల్ల మెడ మీద సన్నని గీతలు ఏర్పడుతూ ఉంటాయి. వీటివల్ల మెడ అందం పాడవుతూ ఉంటుంది. చిన్న చిట్కాలతో ఈ గీతలను పోగొట్టి మెడను ఆకర్షణీయంగా మార్చుకోవచ్చు...



- ప్రతిరోజూ కనీసం అయిదు గ్లాసుల నీళ్లు తాగాలి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. అప్పుడే చర్మానికి తేమ అందడంతోపాటు చర్మం మృదువుగా మెరుస్తుంది. సాగే గుణం పెరుగుతుంది. దీనివల్ల చర్మం మీద గీతలు ఏర్పడకుండా ఉంటాయి.
- బయటికి వెళ్లడానికి అరగంట ముందు మెడకు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. దీనివల్ల సూర్యకిరణాల నుంచి రక్షణ ఏర్పడి మెడ మీద గీతలు రావు.
- మొబైల్, ల్యాప్‌టాప్ వినియోగించేటప్పుడు మెడను ముందుకు చాచడం వల్ల కూడా గీతలు ఏర్పడుతూ ఉంటాయి. కాబట్టి సరైన భంగిమలో కూర్చోవాలి. తరచూ భుజాలను, మెడను అటూ ఇటూ తిప్పడం వల్ల అక్కడి కండరాలు బలోపేతమవుతాయి. రక్తప్రసరణ సజావుగా జరిగి గీతలు, ముడతలు మాయమవుతాయి.
- ఆకు కూరలు, గింజలు, చేపలను తరచూ తింటూ ఉండాలి. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారపదార్థాలు తీసుకోవాలి. వీటివల్ల చర్మానికి పోషణ లభిస్తుంది.
- మెడమీద మురికి చేరకుండా చూసుకోవాలి. వారానికి ఒకసారి సున్నిపిండితో రుద్ది శుభ్రం చేసుకోవాలి. తరచూ మాయిశ్చరైజర్ రాసుకుంటూ ఉండాలి. విటమిన్-ఇ ఆయిల్ రాసుకున్నా ప్రయోజనం ఉంటుంది.
- నిద్ర సరిపోకపోతే చర్మం మీద ముడతలు, గీతలు ఏర్పడతాయి. అందుకే ప్రతిరోజూ కనీసం ఎనిమిది గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలి.

"సంప్రదాయాన్ని ధిక్కరించాలనుకోలేదు. దానిలో భాగం కావాలనుకున్నాం" అంటున్నారు అశ్వతీ జితిన్, అర్చనా అనూప్. ప్రతిష్ఠాత్మకమైన త్రిసూర్ పూరమ్ ఉత్సవాల ఊరేగింపులో చెండా వాద్యకారులైన తొలి మహిళలుగా వారు చరిత్రకెక్కారు. వందల ఏళ్ళుగా పురుషులకే పరిమితమైన ఈ అవకాశాన్ని అందుకున్న ఈ ఇద్దరు గృహిణుల బాటలో పయనించేందుకు మరెందరో మహిళలు సిద్ధమవుతున్నారు.

చెండా మోగించి చరిత్రకెక్కారు...

"పూరమ్ వేడుకలకు సంబంధించి నా జ్ఞాపకాలు బాల్యం నాటివి. మా నాన్న నందకుమార్ ఒకప్పుడు పూరమ్ సమన్వయ కమిటీకి సెక్రటరీ. ఆయనతో కలిసి ఉత్సవాలకు వెళ్ళేదాన్ని. వివిధ వాయిద్యాల ధ్వనులు నన్ను ఎంతో ఆకర్షించేవి. జితిన్‌తో వివాహమయ్యాక ఆ ఇష్టం మరింత పెరిగింది. ఎందుకంటే జితిన్ చెండా వాద్యకారుడే కాదు, శిక్షకుడు కూడా. మా అబ్బాయిని కూడా అందులో నిష్ణాతుణ్ణి చేసేందుకు ఆయన ఎంతో శ్రమించారు" అంటారు 35 ఏళ్ళ అశ్వతి. తమ కుమారుడు అద్వైత్ అరంగేట్రానికి సిద్ధమవుతున్న సమయంలో... తను కూడా చెండా వాద్యాన్ని నేర్చుకోవాలనిపించింది. అందుకు జితిన్ అంగీకరించడమే కాదు... తగిన శిక్షణ కూడా ఇచ్చారు. చెండా వాయిద్యంపై పలికించడంలో ఆమె నైపుణ్యం సాధించారు. మరి అర్చనా అనూప్ ఆమెకు ఎలా జత అయ్యారు?

ఆయన ప్రోత్సాహంతో...

అర్చన 42 ఏళ్ళ నాట్యకళాకారిణి. ఆమె భర్త అనూప్ మోహన్ మర్చెంట్ నేవీలో కెప్టెన్. జితిన్ దగ్గర చెండా



వాద్యాన్ని వారి కుమారుడు నేర్చుకొనేవాడు. తరగతులకు అతనికి తోడుగా వెళ్ళే అర్చనకు ఆ వాయిద్యం మీద ఆసక్తి పెరిగింది. "అప్పటికే జితిన్ దగ్గర అశ్వతి శిక్షణ పొందినట్టు నాకు తెలిసింది. నేనూ నేర్చుకోవచ్చా?" అని అడిగాను. "తప్పకుండా అంటూ ఆయన, అశ్వతి... నన్ను ప్రోత్సహించారు. అలా ఏడాదిన్నరపాటు శిక్షణ పొందాను" అని గుర్తు చేసుకున్నారు అర్చన. డోలును పోలి ఉండే చెండా... బరువుగా ఉండే వాయిద్యం. కేరళ, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల్లో చెండా మేళం పేరిట దేవాలయ ఉత్సవాల్లో, వేడుకల్లో ఈ వాయిద్యం ప్రధానంగా ఉంటుంది. దీనిలో శిక్షణ సాధారణంగా చిన్నప్పుడే ప్రారంభిస్తారు. కానీ అశ్వతి, అర్చన... మూడు పదుల వయసు దాటిన తరువాత అభ్యాసం ప్రారంభించడమే కాదు, నైపుణ్యాన్ని కూడా సాధించారు. పురుష కళాకారులకే పరిమితమైన త్రిసూర్ పూరమ్ వేడుకల్లో తమ ప్రతిభను ప్రదర్శించాలన్న ఆలోచన వారికి రావడానికి కారణం... హృదయ అనే అమ్మాయి.



జీవితం చరితార్థం...

"వేణు వాదనలో ప్రతిభావంతురాలైన హృదయకు కిందటి ఏడాది పూరమ్ ఉత్సవాల్లో ప్రదర్శన ఇచ్చే అవకాశాన్ని నిర్వహణ కమిటీ కల్పించింది. దాంతో మేము కూడా చెండాలో మా నైపుణ్యాన్ని అందరిముందూ ప్రదర్శించాలని అనుకున్నాం. మా ఆలోచనను జితిన్ ముందు ఉంచాం. అయితే 228 ఏళ్ళ చరిత్ర ఉన్న త్రిసూర్ పూరమ్ వేడుకల నిర్వహణలో కాని, ప్రదర్శనల్లో కాని మహిళల చాలా పరిమితం. ప్రధాన ఊరేగింపులో చెండా వాద్యకారులు ఇప్పటివరకూ కేవలం పురుషులే. ఇప్పుడు మహిళలకు అవకాశం ఇస్తే... ఉత్సవ నిర్వహణ కమిటీ అన్నివైపుల నుంచి విమర్శలు ఎదుర్కోవచ్చు. ఈ సందేహాలు ఉన్నప్పటికీ... కమిటీ ప్రతినిధులతో జితిన్ మాట్లాడారు. ఆలయ వర్గాలతో, అధికారులతో సంప్రతింపులు జరిపిన తరువాత... కమిటీ అంగీకరించింది. అది 36 గంటలసేపు సాగే వైభవోపేతమైన ఉత్సవం. శ్రీ వడక్కున్నాథన్ ఆలయానికి అనుబంధంగా ఉండే పది ఆలయాల నుంచి బ్రహ్మాండమైన ఊరేగింపులు జరుగుతాయి. ఈ ఏడాది మే అయిదు నుంచి ఏడు వరకూ నిర్వహించిన ఈ ఉత్సవాల్లో... కనిమంగళం శాస్తా ఆలయ దక్షిణ గోపురం దగ్గర రెండో రోజైన మంగళవారం జరిగిన ఊరేగింపులో భాగమైన 'పండి మేళం'లో... చెండా వాయిద్యాలు పలికించాం. దీనితో మా జీవితం చరితార్థం అయిందని భావిస్తున్నాం" అని చెప్పారు అశ్వతి, అర్చన.

అప్పుడు ఇంకేదీ గుర్తుండదు...

"ఈ ఉత్సవాలో ప్రధాన వాయిద్యమైన 'చెండా' బరువు దాదాపు 14 కిలోలు ఉంటుంది. దాన్ని భుజాలకు తగిలించుకున్నప్పుడు మొదట్లో కష్టంగా ఉంటుంది. భుజాలు బాగా నొప్పెడతాయి. అయితే క్రమంగా అలవాటుపడ్డాం. మా దృష్టంతా లయ మీద కేంద్రీకరించినప్పుడు ఇంకేదీ గుర్తుండదు. మేము ఉత్సవాల్లో ప్రదర్శన ఇస్తున్నామని తెలిసిన వారందరూ అభినందనలు తెలిపారు. ప్రోత్సహించేలా మాట్లాడారు. మాకు వచ్చిన ఈ అవకాశం గురించి తెలిశాక... ఎంతోమంది యువతులు, గృహిణులు చెండా నేర్చుకోడానికి ముందుకు వస్తున్నారు. ఇప్పటికే పదిహేను మందికి పైగా జితిన్ దగ్గర శిక్షణ కోసం చేరారు" అని చెప్పారు అశ్వతి. మరోవైపు... త్రిసూర్ పూరమ్ పూర్తయిన తరువాత... త్రిప్రయార్ ఆలయంలో, వడక్కుమ్‌నాథన్ ఆలయంలో జరిగే విష్ణు పంచరి వేడుకల్లో మరికొందరు మహిళలతో కలిసి వారు ప్రదర్శనలు ఇవ్వబోతున్నారు.

మానసిక బలాన్ని ఇలా పెంచుకుందాం!



అకస్మాత్తుగా అపజయాలు ఎదురైనప్పుడు అనుకున్నది సాధించలేకపోయామన్న భావన వేధిస్తుంది. ఇలాంటి సందర్భాల్లో మానసిక బలాన్ని పెంపొందించుకోవడానికి నిపుణులు చెబుతున్న చిట్కాలివి...

- మానసికంగా బలంగా ఉండాలంటే సానుకూల దృక్పథాన్ని అలవరచుకోవాలి. అనుకున్నది జరగనప్పుడు కుంగిపోకుండా వైఫల్యానికి కారణాలను తెలుసుకోవాలి.
- ఏదైనా కొత్త పనిని తలపెట్టినప్పుడు పాత విధానాన్ని కాకుండా విభిన్న మార్గాన్ని ఎంచుకోవాలి.
- పనులను వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు వాటిని పూర్తిచేయడం అలవాటు చేసుకోవాలి.
- చుట్టూ ఉన్న పరిస్థితులను అంగీకరించడం నేర్చుకోవాలి. మార్చలేని, నియంత్రించలేని అంశాల గురించి అతిగా ఆలోచించి సమయం వృథా చేసుకోకూడదు.
- గతంలో సాధించిన విజయాలను గుర్తుచేసుకోవాలి. దీనివల్ల మళ్లీ ప్రయత్నించాలనే భావన కలుగుతుంది.
- తోటివారితో స్నేహంగా మెలగడం అలవాటు చేసుకోవాలి. . భావోద్వేగాలను నియంత్రించుకోవాలి.
- ఇష్టమైన ఆటలు ఆడడం, సంగీతం వినడం, నృత్యం చేయడం, స్నేహితులతో సరదాగా ముచ్చటించడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుంది. ఆందోళన తగ్గుతుంది.

SCHOLARSHIP ALERT

VAIBHAV Fellowship 2025

Description: VAIBHAV Fellowship 2025 is an initiative of the Department of Science and Technology (DST), Ministry of Science and Technology, Government of India. It aims to connect Indian overseas scientists to universities, colleges, and government-funded research places in India for collaboration on ongoing research projects.
Eligibility: This is open to PhD/M.D./M.S./M.Tech degree holders. Applicants must be a Non-Resident Indian (NRI), overseas, or a Person of Indian Origin (PIO). They must be engaged in active research and should have at least 5 years of work experience in a foreign institute/university.
Prizes & Rewards: Up to 4,00,000 per month & other benefits.
Last Date: 30-05-2025 ***Application mode:*** Online only
Short Url: www.b4s.in/aj/VAIF1

The Rhodes Scholarships for India

Description: The Rhodes Scholarships for India 2026 is the initiative of Rhodes Trust in partnership with the second-century founder of McCall MacBain Foundation (NGO), John McCall MacBain OC for Indian postgraduate applicants to pursue full-time studies at the University of Oxford.
Eligibility: This is open to Indian citizens aged 18 to 27 as of 1 October 2025.

- Applicants must have completed their undergraduate studies by July 2026 and have at least 4 years of formal education in India within the last 10 years (including secondary school exams or an undergraduate degree from an Indian university.)
- They must also possess an offer for a postgraduate taught course at the University of Oxford.

Prizes & Rewards: Course fee, a living stipend of £19,800 per annum, and other costs.
Last Date: 23-07-2025 ***Application mode:*** Online only
Short Url: www.b4s.in/aj/TRSI3



buddy4study.com

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సర్కిల్ బేస్డ్ ఆఫీసర్స్

ఖాళీలు **2964**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2964 ఉద్యోగాలతో భారీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీని ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ ఖాళీలను భర్తీ చేస్తారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ సర్కిల్ 233 ఖాళీలు, అమరావతి సర్కిల్‌లో 186 ఖాళీలు ఉన్నాయి.
ఖాళీలు: 2600 + బ్యాక్‌లాగ్ పోస్టులు 364 మొత్తం 2964
సర్కిల్స్: హైదరాబాద్ సర్కిల్ 233, అమరావతి సర్కిల్ 186
అర్హత: గ్రాడ్యుయేషన్, ఏదైనా బ్యాంకులో 2 సంవత్సరాల ఉద్యోగ అనుభవం ఉండాలి
వయస్సు: 2025 ఏప్రిల్ 30 నాటికి 21 నుంచి 35 సంవత్సరాల మధ్యలో ఉండాలి(1995 మే 1 -2004 ఏప్రిల్ 30 తేదీల మధ్యలో జన్మించి ఉండాలి). ఎస్సీ ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీలను మూడేళ్లు, పీడబ్ల్యూడీ వారికి పది సంవత్సరాలు.
ఎంపిక విధానం: ఆన్‌లైన్ రాత పరీక్ష, స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ, స్థానిక భాష పరీక్ష ఆధారంగా ఎంపిక చేస్తారు.
ప్రిలిమినరీ పరీక్ష: ఆబ్జెక్టివ్ విధానంలో 120 మార్కులకు ఉంటుంది. దీనిని రెండు గంటల్లో పూర్తి చేయాలి. ఈ పరీక్షలో నాలుగు భాగాలు ఉంటాయి. ఇంగ్లిష్ భాషా 30 ప్రశ్నలు(30 మార్కులు), బ్యాంకింగ్ నాలెడ్జ్ 40 ప్రశ్నలు(40 మార్కులు), జనరల్ అవేర్‌నెస్/ ఎకానమీ 30 ప్రశ్నలు(30 మార్కులు), కంప్యూటర్ ఆప్టిట్యూడ్ 20 ప్రశ్నలు(20 మార్కులు) ఉంటాయి.
స్క్రీనింగ్ టెస్ట్: ఇది 50 మార్కులకు ఉంటుంది. 30 నిమిషాల్లో పూర్తి చేయాలి. లెటర్ రైటింగ్, ఎస్సే ఇంగ్లిష్‌లో రాయాల్సి ఉంటుంది.
దరఖాస్తుకు చివరి తేదీ: 2025 మే 29
ఆన్‌లైన్ పరీక్ష: 2025 జూలై
వెబ్‌సైట్: https://sbi.co.in/



State Bank of India

ఐడీబీఐ బ్యాంకు
జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ గ్రేడ్-ఓ

ఖాళీలు **676**

ఐడీబీఐ బ్యాంకు దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ బ్రాంచ్‌ల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది.
అర్హత: కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో డిగ్రీ ఉండాలి. రిజర్వేషన్లను అనుసరించి గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం.
వయస్సు: అభ్యర్థి వయస్సు 20 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉండాలి. అంటే 2000 మే 2 నుంచి 2005 మే 1 తేదీల మధ్యలో జన్మించి ఉండాలి)
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2025 మే 20
ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్
పరీక్ష తేదీ: 2025 జూన్ 8
పరీక్ష విధానం: మొత్తం 200 మార్కులకు ఉంటుంది. ఇందులో నాలుగు భాగాలు ఉంటాయి. ఇంగ్లిష్ భాషా 40 ప్రశ్నలు(40 మార్కులు), లాజికల్ రీజనింగ్, డేటా అనాల్సిస్, ఇంటర్‌ప్రిటేషన్ 60 ప్రశ్నలు(60 మార్కులు), జనరల్ అవేర్‌నెస్/ ఎకానమి, బ్యాంకింగ్ అవేర్‌నెస్, కంప్యూటర్, ఐటీ 60 ప్రశ్నలు(60 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 40 ప్రశ్నలు(40 మార్కులు) ఉంటాయి.
వెబ్‌సైట్: https://www.idbibank.in/

IDBI BANK

ఐఐటీ గౌహతిలో
నాలుగేళ్ల బయో మెడికల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సులు

ఐఐటీ గౌహతి జ్యోతి భూపతి మెహతా స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ అండ్ టెక్నాలజీతో కలిసి నాలుగేళ్ల బయో మెడికల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సును అందజేస్తోంది. 2024 లేదా 2025 సంవత్సరాల్లో కనీసం 75 శాతం మార్కులతో ఎంబైపీసీతో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు దీనికి అర్హులు. అభ్యర్థులు ఐఐఎస్ఈఆర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2025లో క్వాలిఫై అయి ఉండాలి. కోర్సులో మొత్తం 20 సీట్లు ఉన్నాయి.

ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సుల బ్రిడ్జిలా కరిక్యులమ్ ఉంటుంది. ఇందులో భాగంగా మెకానిక్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మేథమెటికల్, మోడలింగ్, డిజైన్ ప్రోటోటైపింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్, బయో మెడికల్ డివైజెస్, ఫార్మకాలజీ, బయో ఇన్‌స్ట్రుమెంటేషన్, సెన్సార్స్, ఏఐ ఇన్ మెడిసిన్స్ తదితరాలు నేర్చుకుంటారు.

ఈ కోర్సు చేసినవారికి బయో మెడికల్ ఇంజనీరింగ్, హెల్త్‌కేర్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ రీసెర్చ్, మెడికల్ డివైజ్ డెవలప్‌మెంట్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. బ్యాచిలర్ డిగ్రీ తరువాత ఆసక్తి ఉన్న వ్యక్తులు బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్, బయోటెక్నాలజీ, హెల్త్‌కేర్ డేటా సైన్స్, న్యూరోసైన్స్, పర్సనలైజ్డ్ మెడిసిన్ తదితర రంగాల్లో పీజీ చేయవచ్చు.
దరఖాస్తుకు చివరి తేదీ: 2025 మే 25
వెబ్‌సైట్: www.iitg.ac.in/acad

దిక్సూచి
DIKSUCHI

ప్రవేశాలు

ఐకార్ పీజీ, జేఆర్ఎఫ్/ పీహెచ్‌డీ

'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్'(ఐకార్) 2025 అడ్మిషన్ల కోసం అప్లికేషన్ విండోను 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఓపెన్ చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు ఏఐఈఈఏ(పీజీ), ఏఐసీఈ జేఆర్/ఎస్ఆర్ఎఫ్(పీహెచ్‌డీ) ప్రోగ్రామ్స్ కోసం ఎన్‌టీఏ అధికారిక పోర్టల్ లాగిన్ కావొచ్చు. రెండు గంటలపాటు ఉండే ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్ష(సీబీటీ)ని 2025 జూలై3న నిర్వహిస్తారు. ఈ ఎంట్రెన్స్‌లో సాధించిన మార్కుల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 74 వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అందించే కోర్సుల్లో ప్రత్యేకించిన సీట్లలో ప్రవేశాలు కల్పిస్తారు.
చివరి తేదీ: 2025 జూన్ 5
ప్రవేశ పరీక్ష తేదీ: 2025 జూలై 3
వెబ్‌సైట్: exams.nta.ac.in/ICAR/#

ఇండియన్ మిలిటరీ అకాడమీ

డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీ(ఐఎంఏ) 2026 జనవరిలో ప్రారంభమయ్యే టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సులో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను కోరుతోంది. అవివాహిత ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు.
కోర్సు: టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్స్ 142

సీట్ల	వివరాలు
సివిల్	08
మెకానికల్	06
కంప్యూటర్ సైన్స్	06
ఎలక్ట్రికల్	02
ఎలక్ట్రానిక్స్	06
ఇతర విభాగాలు	02


మొత్తం సీట్ల సంఖ్య: 30
అర్హత: కోర్సు సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ (మెకానికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, సీఎస్, ఇతర ఇంజనీరింగ్ విభాగాలు) పూర్తి చేసి ఉండాలి.
వయస్సు: 2026 జనవరి 1 తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 20-27 సంవత్సరాల మధ్యలో ఉండాలి. అంటే అభ్యర్థులు 1999 జనవరి 2 నుంచి 2006 జనవరి 1వ తేదీ మధ్యలో జన్మించి ఉండాలి).
చివరి తేదీ: 2025 మే 20
ఎంపిక: విద్యార్హతల్లో మెరిట్‌తోపాటు, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా జరుగుతుంది.
వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

చిత్రజ్యోతి
★SINCE 1965★

వాస్తవ ఘటనల ఆధారంగా



'ఫలక్‌నుమా దాస్', 'దాస్ దా ధమ్కీ' సినిమాలతో దర్శకుడు, నిర్మాత, రచయితగా తన ప్రతిభను చాటారు విష్వక్సేన్. ఇప్పుడు ఆయన తన స్వీయ దర్శకత్వంలో తదుపరి ప్రాజెక్టు 'కల్ట్' కోసం సిద్ధమవుతున్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని తారక్ సినిమాస్, వన్మయే క్రియేషన్స్ బ్యానర్లపై కరాటే రాజు, సందీప్ కాకర్ల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఎస్.రాధాకృష్ణ(చిన్నబాబు) టైటిల్ లోగోను లాంచ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముహూర్తపు షాట్‌కు కెమెరా స్విచ్చాన్ చేసారు. నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. ఈ సినిమాలో విష్వక్సేన్ నలభై మంది కొత్త నటులను పరిచయం చేస్తున్నారు. దర్శకుడు తరుణ్ భాస్కర్ డైలాగ్స్ అందిస్తుండగా, రవి బస్రూర్ సంగీతాన్ని సమకూర్చుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, జపనీస్, స్పానిష్, ఇంగ్లీష్ భాషల్లో విడుదల కానుంది.



కొత్త చిత్రం ఖరారు

సుధీర్‌బాబు కథానాయకుడిగా నటించే కొత్త చిత్రం ఖరారైంది. ఆర్ ఎస్ నాయుడు దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఆదివారం చిత్రబృందం ఈ విషయాన్ని ప్రకటించి, అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేసింది. అందులో సుధీర్‌బాబు సరికొత్త లుక్‌లో ఆకట్టుకున్నారు. సర్వైవల్ థ్రిల్లర్ జానర్‌లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇతర వివరాలు త్వరలో వెల్లడిస్తామని చిత్రబృందం తెలిపింది.

'గోలీసోడా' ఫ్రాంచైజీలో



కథానాయకుడిగా కోలీవుడ్ అరంగేట్రం చేయబోతున్నారు రాజ్‌తరుణ్. విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం రూపొందుతోంది. గతంలో ఆయన దర్శకత్వం వహించిన 'గోలీసోడా' ఫ్రాంచైజీలో భాగంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. ఇందులో రాజ్‌తరుణ్ వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తారు, విభిన్నమైన కథతో తెరకెక్కిస్తున్నాం అని మేకర్స్ తెలిపారు.



అసలైన ప్రజానేత ఎన్టీఆర్

నందమూరి రామకృష్ణ

అరేబియా ఎడారులతో సహా ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజానీకం ఎక్కడున్నా.. కులమతాలకు అతీతంగా తెలుగు వారి గుండెల్లో చిరస్మరణీయుడిగా కొలువైన విలక్షణ కథా నాయకుడు, అసలైన ప్రజా నాయకుడు దివంగత ఎన్టీఆర్ అని ఆయన తనయుడు నందమూరి రామకృష్ణ అన్నారు. సౌదీ అరేబియాలోని దమ్మాం నగరంలో తెలుగు ప్రవాసీ సంఘం, సౌదీ అరేబియా తెలుగు సంఘాల సమాఖ్య (సాట్స్) ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎల్లకాలం ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న ఎన్టీఆర్ కొడుకుగా జన్మించడం తన అదృష్టమని అన్నారు. ఏ ప్రాంతంలో ఉన్నా అందరూ ఐక్యతగా తెలుగుతేజాన్ని చాటి చెప్పడం ద్వారా ఎన్టీఆర్ ఆశయాలను అమలు చేసిన వారవుతామని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎన్టీఆర్ సాహిత్య కమిటీ అధ్యక్షుడు టి.డి.జనార్దన్ అన్నారు. సౌదీ అరేబియాలో తమ సంస్థ కార్యకలాపాల గురించి సాట్స్ అధ్యక్షుడు కోనేరు ఉమామహేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో సినీ నటి ప్రభతోపాటు, దేశవ్యాప్తంగా సుదూర ఎడారి ప్రాంతాల నుంచి వచ్చిన తెలుగు ప్రవాసీ ప్రముఖులు పాల్గొన్నారు.

గల్ఫ్ ప్రతినిధి (ఆంధ్రజ్యోతి)

అలరించే అమ్మ కథ

అమ్మ గొప్పదనాన్ని ఆవిష్కరించే ఆసక్తికర కథాంశంతో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫ్రైడే'. ఈశ్వర్‌బాబు దర్శకత్వంలో కేసనకుర్తి శ్రీనివాస్ నిర్మించారు. దియా రాజ్, ఇనయ సుల్తానా, రోహిత్ ప్రధాన తారాగణం. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హోం మినిస్టర్



వంగలపూడి అనిత చేతుల మీదుగా చిత్రబృందం పాటను విడుదల చేసింది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ 'ఈశ్వర్ చెప్పిన కథ నాకు బాగా నచ్చి ఈ చిత్రాన్ని తెరకెక్కించాను, ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని నిర్మాత చెప్పారు. 'బిడ్డ గొప్పగా ఎదగాలని తల్లి కలలు కంటుంది, అందుకు ఎంత కష్టమైనా ఓర్చుకుంటుంది. ఆ క్రమాన్ని మా చిత్రంలో చూపించబోతున్నాం' అని దర్శకుడు చెప్పారు.

జోడీ కుదిరింది



వరుస విజయాలతో మంచి ఊపు మీదున్నారు ప్రదీప్ రంగనాథ్. ప్రస్తుతం ఆయన కథానాయకుడిగా కీర్తిశ్వరన్ దర్శకత్వంలో 'డ్యూడ్' అనే చిత్రం తెరకెక్కుతోంది. 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజు కథానాయిక. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇటీవలె ప్రదీప్ రంగనాథ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. తాజాగా మమిత బైజుకు సంబంధించిన లుక్‌ని విడుదల చేశారు. పోస్టర్‌లో ఇద్దరి జోడీ సరిగ్గా కుదిరింది. ప్రదీప్ రిలాక్స్ అవుతుండగా, మమిత స్టైలిష్ దుస్తులు, గాగుల్స్‌తో ఆకర్షిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ నికేత్ బొమ్మి, సంగీతం సాయి అభ్యంకర్



భైరవం నుంచి స్నేహగీతం



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ కథానాయకులుగా నటిస్తున్న చిత్రం 'భైరవం'. ఈ నెల 30న విడుదలవుతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. స్నేహం గొప్పదనాన్ని వివరిస్తూ 'డుమ్ డుమారే' అంటూ సాగే గీతాన్ని ఆదివారం చిత్రబృందం విడుదల చేసింది. భాస్కరభట్ల సాహిత్యం అందించగా, రేవంత్, సాహితి చాగంటి ఆలపించారు. శ్రీ చరణ్ పాకాల స్వరపరిచారు. అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్లై కథానాయిలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: హరి కె వేదాంత్

గొప్ప అనుభూతిని ఇచ్చే చిత్రం

- నవీన్‌చంద్ర



నవీన్‌చంద్ర కథానాయకుడిగా నటించిన చిత్రం 'లెవన్'. లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో అజ్మల్‌ఖాన్, రేయా హరి నిర్మించారు. ఈ నెల 16న విడుదలవుతోన్న సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ముఖ్య అతిథి సందీప్ కిషన్ మాట్లాడుతూ 'నవీన్‌చంద్ర ఇండస్ట్రీలో చాలా కష్టపడి అవకాశాలు తెచ్చుకున్నారు. అందరూ ఈ సినిమా చూసి ఆయనకు హిట్ ఇవ్వండి' అని కోరారు. నవీన్‌చంద్ర మాట్లాడుతూ 'ప్రేక్షకులకు గొప్ప ఎక్స్‌పీరియన్స్‌ను ఇవ్వాలని చేసిన సినిమా ఇది. కథే ఈ సినిమాకు బలం. థ్రిల్లర్స్‌లో ఇది విభిన్నంగా ఉంటుంది' అని చెప్పారు. కొత్తతరహా చిత్రం అందించాలని చేసిన ప్రయత్నాన్ని ఆదరించండి అని దర్శకుడు ప్రేక్షకులను కోరారు.

గ్రామీణ ప్రేమకథ



సాత్విక్‌వర్మ, ప్రీతి నేహా జంటగా భాను దర్శకత్వంలో గ్రామీణ ప్రేమకథ నేపథ్యంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. దీనికి 'ప్రేమిస్తున్నా' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు యూనిట్ ఆదివారం తెలిపింది. ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని ప్రేమ గాథతో ఈ చిత్రం తెరకెక్కుతోందని దర్శకుడు చెప్పారు. యువతను మెప్పించే అన్ని అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం సిద్ధార్థ్ సాలూరి. సినిమాటోగ్రఫీ: భాస్కర్ శ్యామల



కైనాన్ జోడీ కంచు మోత

షాట్‌గన్ వరల్డ్‌కప్

నికోసియా (సైప్రస్): హైదరాబాద్ షూటర్ కైనాన్ షెనాయ్ ఐఎస్ఎస్ఎఫ్ షాట్‌గన్ వరల్డ్‌కప్‌లో పతకంతో మెరిశాడు. ట్రాప్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కైనాన్/సబీరా హారిస్ ద్వయం కాంస్య పతకం సాధించింది. కాంస్యం పోరులో కైనాన్ జోడీ 34-33తో టర్కీ జంట టోల్గా/పెలిన్‌ను ఓడించింది. చైనా జోడీకి స్వర్ణ పతకం, పోలెండ్ జంటకు రజతం దక్కాయి.



16 లేదా 17న!

ఐపీఎల్ పునఃప్రారంభం

- కసరత్తు చేస్తున్న బీసీసీఐ
- ఫైనల్ కోల్‌కతా నుంచి అహ్మదాబాద్‌కు
- నేడు షెడ్యూల్ విడుదల

న్యూఢిల్లీ: భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ అంగీకారంతో ఐపీఎల్‌కు మార్గం సుగమమైంది. దీంతో ఈనెల 16 లేదా 17న లీగ్‌ను పునఃప్రారంభించాలని బీసీసీఐ భావిస్తోంది. పాక్ దాడుల కారణంగా గత గురువారం ధర్మశాలలో పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ అర్ధంతరంగా ఆగిన విషయం తెలిసిందే. మరుసటి రోజే ఐపీఎల్‌ను వారం పాటు వాయిదా వేస్తున్నట్టు అధికారిక ప్రకటన వెలువడింది. అలాగే విదేశీ ఆటగాళ్లు కూడా తమ స్వస్థలాలకు వెళ్లారు. ఇంకా 16 మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా.. ఐపీఎల్ పాలక మండలి, బీసీసీఐ అధికారుల మధ్య లీగ్ పునరుద్ధరణపై ఆదివారం కీలక సమావేశం జరిగింది. 'వీలైనంత త్వరగా లీగ్‌ను ఆరంభించాలని మేమంతా ప్రయత్నిస్తున్నాం. బోర్డు కార్యదర్శి, ఐపీఎల్ ఛైర్మన్ కలిసి ఫ్రాంచైజీలతో మాట్లాడుతున్నారు. ప్రస్తుతానికైతే ఐపీఎల్‌పై ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు' అని బోర్డు ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించాడు. మరోవైపు లీగ్‌ను తిరిగి ఆరంభించడంపై ప్రభుత్వ సూచనల ప్రకారమే నడుచుకుంటామని బోర్డు కార్యదర్శి సైకియా తెలిపాడు. అయితే ఈనెల 13 నాటికి తమ ఆటగాళ్లను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆయా ఫ్రాంచైజీలకు బోర్డు సూచించినట్టు తెలుస్తోంది.

లఖ్‌నవూ X బెంగళూరుతో లీగ్ ఆరంభం

షెడ్యూల్ ప్రకారం ఈనెల 9న లఖ్‌నవూ-బెంగళూరు మ్యాచ్ జరగాల్సింది. కానీ లీగ్ వాయిదా నిర్ణయంతో ఆ మ్యాచ్ ఆగింది. తిరిగి ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్‌తో లఖ్‌నవూలోనే ఐపీఎల్ ఆరంభమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే తమ ఆటగాళ్లను వెనక్కి పిలవాల్సిందిగా ఆయా జట్లను బోర్డు కోరిందని, సోమవారం పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేస్తారని ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి. 'నాలుగు వేదికల్లోనే మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. ఇక ఢిల్లీ, ధర్మశాలలో సొంత జట్ల మ్యాచ్‌లు ఉండవు. ఇప్పటికే అక్కడి నుంచి అన్ని రకాల సామగ్రిని తొలగించారు. అలాగే క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ హైదరాబాద్‌లోనే ఉంటాయి. వాతావరణ పరిస్థితుల కారణంగా ఫైనల్ మ్యాచ్ కోల్‌కతాలో కాకుండా అహ్మదాబాద్‌లో నిర్వహించేందుకు ఎక్కువ చాన్సుంది' అని లీగ్ అధికారి వివరించాడు. ఇదిలావుండగా ఐపీఎల్‌ను తిరిగి ఆరంభిస్తే ఇంగ్లండ్‌లో పర్యటించే ఇండియా 'ఏ' జట్టుపై ప్రభావం పడనుంది. ఈనెల 30 నుంచి ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగే మూడు టెస్టుల (నాలుగు రోజుల) సిరీస్ కోసం మంగళవారం భారత్ 'ఏ' ఆటగాళ్లను ఎంపిక చేయాల్సి ఉంది. దీంతో తొలి మ్యాచ్‌కు ఐపీఎల్‌లో ఆడని ప్లేయర్లను పరిగణనలోకి తీసుకోవాలని సెలెక్టర్లకు సూచించారని తెలుస్తోంది.



'ముక్కోణం' మనదే

- శతకంతో మెరిసిన మంధాన
- తిప్పేసిన స్నేహ్ రాణా
- ఫైనల్లో 97 పరుగులతో లంక చిత్తు



స్మృతి మంధాన (116)

కొలంబో: ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన భారత్.. మహిళల ముక్కోణపు వన్డే సిరీస్ ట్రోఫీని సొంతం చేసుకొంది. డాషింగ్ ఓపెనర్ స్మృతి మంధాన (101 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్స్‌లతో 116) ధనాధన్ శతకంతోపాటు బౌలర్లు స్నేహ్ రాణా (4/38), అమన్‌జోత్ కౌర్ (3/54) విజృంభించడంతో.. ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్ 97 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 342 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ ప్రతికా రావల్ (30)తో కలసి తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించిన మంధాన.. హర్లీన్ డియోల్ (47)తో కలసి రెండో వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యంతో పటిష్ట పునాది వేసింది. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (41), జెమీమా రోడ్రిగ్స్ (44) దూకుడుగా ఆడడంతో జట్టు స్కోరు 350 పరుగులకు చేరువైంది. మల్కీ మదార, డ్యూమీ విహంగ, సుగంధిక తలో రెండు వికెట్లు దక్కించుకొన్నారు. అనంతరం ఛేదనలో శ్రీలంక 48.2 ఓవర్లలో 245 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ చమరి ఆటపట్టు (51), నీలాక్షిక సిల్వ (48), విష్మి గుణరత్నె (36) మినహా మిగతా బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేక పోయారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ పడగొట్టింది. స్మృతి మంధాన 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలవగా.. స్నేహ్ రాణా 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు దక్కించుకొంది.

3 కెరీర్‌లో 11వ శతకం బాదిన మంధాన.. మహిళల వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన మూడో బ్యాటర్‌గా నిలిచింది. మెగ్‌లానింగ్ (15 సెంచరీలు), సుజీ బేట్స్ (13 సెంచరీలు) టాప్-2లో ఉన్నారు.

సంక్షిప్త స్కోర్లు
భారత్: 50 ఓవర్లలో 342/7 (మంధాన 116, హర్లీన్ 47, జెమీమా 44; సుగంధిక 2/59, విహంగ 2/69, మల్కీ మదార 2/74).
శ్రీలంక: 48.2 ఓవర్లలో 245 ఆలౌట్ (ఆటపట్టు 51, నీలాక్షి 48, స్నేహ్ రాణా 4/38, అమన్‌జోత్ 3/54).

2 మహిళల వన్డేల్లో నాకౌట్ మ్యాచ్‌లో రెండో అత్యధిక స్కోరు నమోదు చేసిన జట్టుగా భారత్. 2022 వరల్డ్‌కప్ ఫైనల్లో ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా 356/5 అత్యధికం.

'టెస్ట్'లపై పునరాలోచనకు
కోహ్లీ ససేమిరా!
బతిమాలుతున్న బోర్డు



న్యూఢిల్లీ: టెస్టుల నుంచి రిటైర్ కావాలని విరాట్ కోహ్లీ నిర్ణయించుకున్నాడన్న వార్త సంచలనం రేపుతోంది. అయితే కీలకమైన ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌వరకైనా నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని కోహ్లీని బీసీసీఐ కోరుతోంది. ఈమేరకు విరాట్‌ను ఒప్పించే బాధ్యతను దేశ క్రికెట్‌లో అత్యంత ప్రముఖుడికి అప్పగించినట్టు సమాచారం. దాంతో ఆ ప్రముఖుడు కోహ్లీని సంప్రదించాడట. అయినా విరాట్ మాత్రం ససేమిరా అన్నట్టు తెలిసింది. సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాలన్న తన నిర్ణయంలో మార్పు ఉండబోదని అతడికి కోహ్లీ కుండబద్దలు కొట్టాడట. ఈ నేపథ్యంలో వచ్చేవారం జరిగే సెలెక్షన్ కమిటీ సమావేశంలోపు కోహ్లీ రిటైర్మెంట్‌కు సంబంధించి తుది నిర్ణయం వెలువడుతుందని బోర్డు అధికారి ఒకరు ఆదివారం వెల్లడించారు. టెస్టులకు రోహిత్ ఇప్పటికే గుడ్‌బై చెప్పాడు. విరాట్ నిర్ణయం త్వరలో వెల్లడవుతుంది. ఇక టెస్ట్ జట్టులో మరో వెటరన్ ఆటగాడు, 34 ఏళ్ల మహ్మద్ షమి భవితవ్యంపై సెలెక్షన్ కమిటీ భేటీలో చర్చించే అవకాశముంది. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు అతడికి జట్టులో చోటు లభించే అవకాశాలు లేనట్టే. 'అంతర్జాతీయ క్రికెట్‌లో పునరాగమనం చేసి నెలలు గడుస్తున్నా షమి బౌలింగ్‌లో రిథమ్ కనిపించడంలేదు. గాయం వల్ల పూర్తి సామర్థ్యంతో బౌలింగ్ చేయలేకపోతున్నాడు. కొద్ది ఓవర్లు వేయగానే విశ్రాంతి కోసం వెళ్లిపోవాల్సి వస్తోంది' అని ఆ అధికారి విశ్లేషించాడు.



చివరి నిమిషంలో విమానం దిగేశాడు

భారత్‌లోనే పాంటింగ్

న్యూఢిల్లీ: భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణతో పంజాబ్ కింగ్స్ జట్టు కోచ్ రికీ పాంటింగ్ ఆఖరి నిమిషంలో తన ప్రయాణాన్ని మానుకున్నాడు. లీగ్ వారం పాటు వాయిదా పడడంతో చాలా మంది విదేశీ ఆటగాళ్లు వెళ్లిపోయారు. దీంతో శనివారం సాయంత్రం పాంటింగ్ సైతం ఆస్ట్రేలియాకు వెళ్లేందుకు విమానం ఎక్కాడు. కానీ అదే సమయంలో యుద్ధం ఆగిందన్న వార్త రావడంతో క్షణం ఆలస్యం చేయకుండా వెంటనే విమానం దిగాడట. అంతేకాకుండా అప్పటికే వెళ్లిపోయిన ఆసీస్ ఆటగాళ్లు స్టొయినిస్, హార్డీ, ఇన్‌గ్లిస్, బార్ట్‌లెట్‌లను భారత్ తిరిగొచ్చేలా ఒప్పించాడు. కానీ పేసర్ జాన్సెన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ మాత్రం దుబాయ్ వెళ్లారు.



దీపిక, సాలుంకేకు కాంస్యాలు

ఆర్చరీ వరల్డ్‌కప్ స్టేజ్-2



షాంఘై: ఆర్చరీ వరల్డ్‌కప్ స్టేజ్-2లో రికర్వ్ ఆర్చర్లు దీపికా కుమారి, పార్థ్ సాలుంకే కాంస్య పతకాలు సాధించారు. దీంతో టోర్నీని భారత్ మొత్తం ఏడు పతకాలతో ముగించింది. ఆదివారం జరిగిన మహిళల వ్యక్తిగత ఈవెంట్ కాంస్య పతక పోరులో దీపిక 7-3తో కాంగ్ చయోంగ్ (దక్షిణ కొరియా)ను ఓడించింది. పురుషుల వ్యక్తిగత ఈవెంట్ కాంస్య పతక మ్యాచ్‌లో సాలుంకే 6-4తో బాప్టిస్ అడ్డీస్ (ఫ్రాన్స్)పై నెగ్గాడు.



రబాడ తీసుకుంది..కొకైన్

న్యూఢిల్లీ: దక్షిణాఫ్రికా పేసర్ రబాడ నిషేధిత ఉత్ప్రేరకం వాడడంతో ఇటీవల అతడిపై తాత్కాలిక నిషేధం పడింది. దీంతో ఈ సీజన్ ఐపీఎల్ ఆరంభంలోనే అతడు స్వదేశానికి వెళ్లిపోయాడు. కానీ, కేవలం నెలరోజుల సస్పెన్షన్ విధించడంతో రబాడ వెంటనే ఐపీఎల్‌కు తిరిగొచ్చాడు. దీంతో అతను తీసుకున్న డ్రగ్ ఏమిటన్నది అప్పట్లో తెలియకపోయినా, అది కొకైన్ అంటూ అక్కడి మీడియా తాజాగా బయటపెట్టింది. సౌతాఫ్రికా 20 లీగ్‌లో జనవరి 21న అతడి మ్యాచ్ ముగిశాక అధికారులు సేకరించిన యూరిన్ శాంపిల్‌లో కొకైన్ ఆనవాళ్లు కనిపించాయట. కాగా, అతను ఆ డ్రగ్‌ను పోటీలకు ముందే తీసుకున్నాడని, మ్యాచ్‌కు ముందు కాదని రబాడ లీగల్ టీమ్ వాదించింది. అలాగే మిల్లీలీటర్‌కు వెయ్యి నానోగ్రామ్స్‌కన్నా తక్కువ స్థాయిలో డ్రగ్ ఆనవాళ్లు అతడి శాంపిల్‌లో కనిపించాయి. అందుకే తక్కువ నిషేధంతో బయటపడ్డాడు.

'డైమండ్' బరిలో చోప్రాసహా నలుగురు

దోహా: డైమండ్ లీగ్ (డీఎల్) మీట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నలుగురు భారత అథ్లెట్లు బరిలో దిగనున్నారు. ఈ ఈవెంట్ శుక్రవారం దోహాలో జరగనుంది. ఒలింపిక్ మాజీ చాంపియన్, స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా సహచరుడు కిశోర్ జనా, పురుషుల 5000 మీటర్ల రేస్‌లో జాతీయ రికార్డు సాధించిన గుల్వీర్ సింగ్, మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో పారుల్ చౌదరి పోటీపడనున్నారు. 2023లో డైమండ్ లీగ్ విజేతగా నిలిచిన నీరజ్ చోప్రా.. 2024 ఈవెంట్‌లో రన్నరప్‌గా సరిపెట్టుకొన్నాడు.

బిజినెస్

ఈ ఏడాది వృద్ధి 6.5%: సీఐఐ

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో భారత ఆర్థిక వ్యవస్థ 6.5% వృద్ధిని నమోదు చేసే అవకాశం ఉందని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రెసిడెంట్ సంజీవ్ పురి అన్నారు. ప్రపంచ భౌగోళిక, రాజకీయ పరిణామాల స్వల్పకాలిక ప్రభావాన్ని తట్టుకుని నిలబడగల శక్తి ఆర్థిక వ్యవస్థకున్నదని ఆయన పేర్కొన్నారు. దేశంలో వడ్డీ రేట్ల తగ్గింపు ప్రారంభం కావడం, ద్రవ్యోల్బణం కూడా అదుపులోకి రావడం, ఏప్రిల్ నుంచి ప్రారంభమైన వ్యక్తిగత ఆదాయపు పన్ను రాయితీలు వృద్ధి రేటుపై తమ అంచనాకు ఆధారమని ఆయన చెప్పారు. గ్రామీణ డిమాండు పుంజుకుంటున్నప్పటికీ పట్టణ డిమాండు స్థిరంగా ఒకే స్థాయిలో ఉండిపోయిందని.. అది పుంజుకోవడానికి మరో రెండు త్రైమాసికాలు పట్టవచ్చని సంజీవ్ పురి అన్నారు.

కొల్హాపూర్ -హైదరాబాద్ స్టార్ ఎయిర్ సర్వీసులు

న్యూఢిల్లీ: ప్రాంతీయ విమానయాన సంస్థ స్టార్ ఎయిర్.. కొల్హాపూర్ నుంచి బెంగళూరు, హైదరాబాద్, నాగపూర్‌లకు విమాన సర్వీసులు ప్రారంభించనుంది. ఈ సర్వీసులు వచ్చే గురువారం నుంచి ప్రారంభమవుతాయని స్టార్ ఎయిర్ తెలిపింది. సంస్థ ఇప్పటికే కొల్హాపూర్ నుంచి అహ్మదాబాద్, ముంబై, తిరుపతి నగరాలకు వారానికి 16 సర్వీసులు నిర్వహిస్తోంది.

- జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్.. ఎలక్ట్రిక్ కారు ఎంజీ విండ్‌సర్ ప్రొ మార్కెట్లోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లోని పీపీఎస్ మోటార్స్ ఎంజీ షోరూమ్‌లో ఈ కారును లాంఛనంగా విడుదల చేసింది. 52.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన ఒకసారి చార్జింగ్‌తో 449 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. ఈ కారు ధర రూ.17,49,800 (ఎక్స్‌షోరూమ్).
- అర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్.. తన డిస్ట్రెస్డ్ డెట్ ఫండ్ పెట్టుబడులపై ఆరు రెట్ల రిటర్నులు అందించినట్లు ప్రకటించింది. ఈ ఫండ్ ప్రారంభించిన రెండేళ్ల వ్యవధిలోనే మదుపరులకు ఈ స్థాయిలో రిటర్నులు ఇచ్చి రికార్డు సృష్టించినట్లు వెల్లడించింది. ఏడేళ్ల కాలపరిమితితో రూ.1,100 కోట్లతో అర్థ గ్లోబల్ ఈ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌ను తీసుకువచ్చింది.

ఐసీఐసీఐ ప్రు క్వాలిటీ ఫండ్

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్.. క్వాలిటీ ఫండ్‌ను ప్రారంభించింది. క్వాలిటీ ఫ్యాక్టర్ థీమ్‌తో రూపొందించిన ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం ఇది. గరిష్ఠ రిటర్న్ ఆన్ ఈక్విటీ (ఆర్ఓఈ), నగదు లభ్యత, బలమైన ఆర్థిక పునాదులు కలిగిన సంస్థల్లో ఈ ఫండ్ పెట్టుబడులు పెడుతుంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చిత వాతావరణంలో మదుపరులు మంచి లాభాలు అందించాలన్న లక్ష్యంతో ఈ ఫండ్‌ను రూపొందించినట్లు ఐసీఐసీఐ ప్రు వెల్లడించింది. ఈ ఫండ్‌కు నిఫ్టీ 200 క్వాలిటీ 30 టీఆర్ఐ, వాల్యూ 30 టీఆర్ఐ, మూమెంటమ్ 30 టీఆర్ఐ, ఆల్ఫా 30 టీఆర్ఐ, 200 టీఆర్ఐ బెంచ్‌మార్క్ ఇండెక్స్‌గా ఉండనున్నాయి. ఈ ఫండ్ ముగింపు తేదీ ఈ నెల 20.

రిటైల్ మదుపరులకు 'ఎఫ్ అండ్ ఓ'పై తగ్గని మోజు

కొత్త నిబంధనలను తీసుకువచ్చే యోచనలో సెబీ



ముంబై: రిటైల్ మదుపరులకు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ)పై మోజు తగ్గడం లేదు. మదుపరులకు నష్ట భయం ఎక్కువగా ఉండే ఈ ట్రేడింగ్‌ను దూరం చేసేందుకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గత ఏడాది నవంబరులో తీసుకున్న చర్యలు కూడా పెద్దగా ఫలించడం లేదు. రిటైల్ మదుపరుల్లో ఇప్పటికీ ఎక్కువ మంది ఇండెక్స్ ఆప్షన్స్‌లో ట్రేడింగ్ చేస్తూ చేతులు కాల్చుకుంటున్నారు. 2023 డిసెంబరు నుంచి 2024 మార్చి మధ్య కాలంతో పాటు గత ఏడాది డిసెంబరు నుంచి ఈ సంవత్సరం మార్చి వరకు జరిగిన ఇండెక్స్ ఆప్షన్స్ ట్రేడింగ్ సరళిని పరిశీలించిన తర్వాత సెబీ ఈ నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యక్తిగత మదుపరులను ఎఫ్ అండ్ ఓకు దూరం చేసేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాలని సెబీ యోచిస్తోంది.

- డెరివేటివ్స్‌లో ట్రేడింగ్ చేసే వ్యక్తిగత మదుపరుల సంఖ్య 2023 డిసెంబరు- 2024 మార్చితో పోలిస్తే గత ఏడాది డిసెంబరు-ఈ ఏడాది మార్చి మధ్య కాలంలో 12 శాతం తగ్గింది. అయితే 2022 డిసెంబరు- 2023 మార్చి మధ్య కాలంలో ఎఫ్ అండ్ ఓలో ట్రేడింగ్ చేసిన మదుపరులతో పోలిస్తే ఇది 77 శాతం ఎక్కువ.
- ఇదే సమయంలో ప్రీమియం పరంగా చూస్తే ఇండెక్స్ ఆప్షన్లలో వ్యక్తిగత మదుపరుల ట్రేడింగ్ పరిమాణం 5 శాతం తగ్గింది. నోషనల్ లావాదేవీలూ 16 శాతం తగ్గాయి.
- రెండేళ్ల క్రితంతో పోలిస్తే మాత్రం ప్రీమియం లావాదేవీలు 34 శాతం, నోషనల్ లావాదేవీల పరిమాణం 99 శాతం పెరిగాయి.

అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్స్‌కు ఆదరణ

మార్కెట్ ఆటుపోట్ల నేపథ్యంలో మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) సంస్థలు అందించే అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్స్‌కు గిరాకీ పెరుగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలాఖరు నాటికి ఈ పథకాల నిర్వహణ కింద ఉన్న పెట్టుబడుల (ఏయూఎం) విలువ రూ.2.26 లక్షల కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 12 శాతం ఎక్కువ. ఇదే సమయంలో ఈ పథకాల్లో మదుపు చేసే మదుపరుల ఖాతాల (ఫోలియో) సంఖ్య 3.5 లక్షలు పెరిగి 58 లక్షలకు చేరింది. దేశంలోని ఎంఎఫ్‌లకు ప్రాతినిధ్యం వహించే యాంఫీ ఈ తాజా వివరాలు విడుదల చేసింది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఈక్విటీ, రుణ పత్రాల్లో మదుపు చేసే ఎంఎఫ్ పథకాలను అగ్రెసివ్ హైబ్రిడ్ పథకాలుగా వ్యవహరిస్తారు.

24,300 పైన బుల్లిష్

(మే 12-16 తేదీల మధ్య వారా



డా. భువనగిరి అమర్‌నాథ్ శాస్త్రి

టెక్ వ్యూ

నిఫ్టీ గత వారం 23,935-24,526 పాయింట్ల మధ్యన కదలాడి 339 పాయింట్ల నష్టంతో 24,008 వద్ద ముగిసింది. ఈ వారాంతంలో 24,300 కన్నా పైన ముగిస్తే స్వల్ప కాలానికి బుల్లిష్ అవుతుంది.

- 20, 50, 100, 200 రోజుల చలన సగటు స్థాయిలు 24,254, 24,336, 24,264, 23,691 వద్ద ఉన్నాయి. ఇవి నిరోధ, మద్దతు స్థాయిలుగా నిలుస్తాయి.

బ్రేకౌట్ స్థాయి: 24,300 బ్రేక్‌డౌన్ స్థాయి: 23,700
నిరోధ స్థాయిలు: 24,200, 24,300, 24,400 (24,100 పైన బుల్లిష్)
మద్దతు స్థాయిలు: 23,800, 23,700, 23,600 (23,900 దిగువన బేరిష్)

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



12వ తేదీ			
హైదరాబాద్	500	విజయవాడ	500
వరంగల్	502	గోదావరి	500
చిత్తూరు	583	విశాఖపట్నం	505
		దజను గుడ్లు రూ. 66	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	120	విజయవాడ	119
వరంగల్	120	గుంటూరు	122
కరీంనగర్	120	ఒంగోలు	122
మహబూబ్‌నగర్	120	చిత్తూరు	124
కర్నూలు	120	నెల్లూరు	129
విశాఖపట్నం	116	అనంతపురం	129
గోదావరి	119		

డిఫెన్స్ షేర్లపై కన్నేయండి!

భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ వారం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు లోనయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇన్వెస్టర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండటం మంచిది. నాణ్యమైన షేర్లు ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తే కొనుగోలు చేయొచ్చు. ఈ వారం రక్షణ (డిఫెన్స్) రంగానికి చెందిన షేర్లకు భారీగా గిరాకీ పెరగొచ్చు. కొరియర్, షిప్ బిల్డింగ్, టెక్స్‌టైల్ రంగాలు కూడా బుల్లిష్‌గా కనిపిస్తున్నాయి. టెలికాం ఇన్‌ఫ్రా, రైల్వే వ్యాగన్స్, పేపర్, హాస్పిటాలిటీ రంగ షేర్లు బేరిష్‌గా ఉన్నాయి.

స్టాక్ రికమండేషన్స్

అపోలో మైక్రోసిస్టమ్స్: మూడు నెలలుగా దిద్దుబాటుకు లోనవుతున్న ఈ షేరులో ప్రస్తుతం మూమెంటమ్, రిలేటివ్ స్ట్రెంత్ పెరిగింది. కీలకమైన రూ.110 స్థాయిలో మరోసారి మద్దతు లభించింది. గత శుక్రవారం ఈ షేరు 11.8 శాతం లాభంతో రూ.130 వద్ద క్లోజైంది. మదుపరులు ఈ కౌంటర్‌లో రూ.125 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.155 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.119 స్థాయిని స్టాప్‌లా‌స్‌గా పెట్టుకోవాలి.

డాటా ప్యాటర్న్స్: కొన్ని నెలలుగా డౌన్‌ట్రెండ్‌లో పయనించిన ఈ షేరు మార్చి ఆరంభం నుంచి పుంజుకుంది. పైగా మూమెంటమ్, డెలివరీ గణనీయంగా పెరుగుతున్నాయి. గత శుక్రవారం 4.2 శాతం లాభంతో రూ.2,295 ముగిసిన ఈ కౌంటర్‌లోకి మదుపరులు రూ.2,250 వద్ద ఎంటరై రూ.2,550/2,900 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.2,200 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

ఆస్ట్రా మైక్రో: గత ఏడాది జూలైలో జీవితకాల గరిష్ఠాన్ని తాకిన తర్వాత ఈ షేరు దిద్దుబాటుకు లోనైంది. మళ్లీ మార్చి ఆరంభం నుంచి పుంజుకుంటోంది. చివరి నెల రోజుల్లో ఏకంగా 28 శాతం మేర లాభపడింది. మూమెంటమ్, రిలేటివ్ స్ట్రెంత్‌కు తిరుగులేదు. గత శుక్రవారం ఈ షేరు 6 శాతం లాభంతో రూ.882 వద్ద క్లోజైంది. మదుపరులు ఈ కౌంటర్‌లో రూ.850 వద్ద పొజిషన్ తీసుకుని రూ.1,050 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.825 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్): గత ఏడాది జూలైలో ఈ షేరు రూ.1,794 వద్ద జీవితకాల గరిష్ఠాన్ని తాకిన తర్వాత ఈ ఏడాది మార్చి వరకు పతన బాటలోనే సాగింది. రూ.1,000 స్థాయిలో డబుల్ బాటమ్ ఫామ్ అయిన తర్వాత బలంగా పుంజుకుంది. చివరి మూడు నెలల్లో ఏకంగా 28 శాతంమేర పెరిగింది. గత శుక్రవారం 5.79 శాతం లాభంతో రూ.1,538 వద్ద క్లోజైంది. మదుపరులు ఈ కౌంటర్‌లో రూ.1,500 శ్రేణిలో ప్రవేశించి రూ.1,850 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,430 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

పారస్ డిఫెన్స్: సుదీర్ఘకాలంగా కన్సాలిడేట్ అవుతున్న ఈ కౌంటర్‌లో ఫిబ్రవరి నుంచి ఒక్కసారిగా మూమెంటమ్, రిలేటివ్ స్ట్రెంత్ పెరిగాయి. జీవితకాల గరిష్ఠం రూ.1,600 స్థాయిని అందుకునేందుకు సిద్ధమవుతోంది. గత శుక్రవారం 7.3 శాతం లాభంతో రూ.1,458 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లోకి మదుపరులు రూ.1,400 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,650 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,340 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.



- మూర్తి నాయుడు పాదం,
మార్కెట్ నిపుణులు, నిఫ్టీ మాస్టర్
+91 98855 59709
niftymasterlive@gmail.com

నోట్ : పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు మదుపరులు తమ ఫైనాన్షియల్ అడ్వైజర్ల సలహాలు తీసుకోవాలి.

గరిష్ఠ స్థాయిల్లో మరో పరీక్ష

టెక్ వ్యూ



వి. సుందర్ రాజా

నిఫ్టీ గత వారం 24,500 వద్ద విఫలం కావడమే కాకుండా 500 పాయింట్ల మేరకు ఇంట్రా వీక్ కరెక్షన్‌తో 24,000 సమీపంలో ముగిసింది. వారం కనిష్ఠ స్థాయిల్లో ముగిసినా కీలక మద్దతు స్థాయి 24,000 కన్నా పైన క్లోజ్ కావడం కొంత ఊరట. నెలవారీ చార్టుల్లో కూడా ఏప్రిల్‌లో ఎగువకు బలమైన రివర్సల్ బార్ ఏర్పడింది. స్వల్పకాలిక పాజిటివ్ ట్రెండ్ ఉండవచ్చుననేందుకు ఇది నిదర్శనం. ప్రస్తుత ధోరణులను బట్టి చూసినట్టయితే ఈ వారంలో ఎగువకు గ్యాప్‌తో ప్రారంభమయ్యే ఆస్కారం ఉంది. అందువల్ల ప్రధాన గరిష్ఠ స్థాయి 24,500 వద్ద మరోసారి పరీక్ష ఎదుర్కొనవచ్చు.

బుల్లిష్ స్థాయిలు: ట్రెండ్‌లో సానుకూలత కోసం నిఫ్టీ మైనర్ నిరోధం 24,300 కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 24,500. గత కొద్ది రోజుల్లో ఏర్పడిన ప్రధాన గరిష్ఠ స్థాయి కావడం వల్ల ఇక్కడ కన్సాలిడేట్ కావచ్చు. ఆ పైన మాత్రమే స్వల్పకాలిక పాజిటివ్ సంకేతం వెలువడుతుంది.

బేరిష్ స్థాయిలు: 24,500 వద్ద విఫలమైతే మరింత బలహీనత ఉండవచ్చన్న హెచ్చరికతో కూడిన సంకేతం వెలువడుతుంది. ప్రధాన మద్దతు స్థాయిలు 24,250, 24,000. ఇక్కడ కూడా విఫలమైతే బలహీనత ఏర్పడక తప్పదు. అయితే ఈ మద్దతు స్థాయి కొంత దూరంగా ఉన్నందు వల్ల తక్షణ ముప్పు ఉండదు.

బ్యాంక్ నిఫ్టీ: ఈ సూచీ కీలక స్థాయి 54,000 వద్ద విఫలం కావడం గరిష్ఠ స్థాయిల్లో మరింత కన్సాలిడేషన్ అవసరం అనేందుకు సంకేతం. ఇప్పుడు తదుపరి నిరోధం 54,400 వద్ద పరీక్ష ఎదుర్కొనవచ్చు. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఇక్కడనిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 55,000. ప్రస్తుత స్థాయి 54,000 వద్ద విఫలమైతే బలహీనతగా భావించి అప్రమత్తం కావాలి.

పాటర్న్: మార్కెట్ ప్రస్తుతం 20, 200 డిఎంఏల వద్ద పరీక్ష ఎదుర్కొంటోంది. సానుకూలత కోసం ఈ సూచీల వద్ద నిలదొక్కుకోవాలి. అలాగే 24,500 వద్ద "అడ్డంగా ఏర్పడిన రెసిస్టెన్స్ ట్రెండ్‌లైన్" కన్నా పైన నిలదొక్కుకున్నప్పుడే మరింత సానుకూల ధోరణి ఏర్పడుతుంది.

టైమ్: ఈ సూచీ ప్రకారం సోమ, గురువారాల్లో తదుపరి రివర్సల్స్ ఉన్నాయి.

సోమవారం స్థాయిలు	
నిరోధం	24,410, 24500
మద్దతు	24,260, 24,200



కూల్చుడు పేరిట కుట్రలెన్నో!



భారత్-పాక్ యుద్ధం మాటున ఆయుధ కంపెనీల ప్రచార సమరం

రాఫెల్‌పై దుష్ప్రచారం వెనుక ప్రత్యర్థుల పన్నాగం!

ఎఫ్-16ను యుద్ధానికి దూరం పెట్టిన వైనం

గతంలో ఎఫ్-15పై అమెరికాలో అంతర్గత దుష్ప్రచారం

భారత్‌తో విన్యాసాల్లో దెబ్బతిందంటూ వార్తలు

ఇవన్నీ ఆయుధ వ్యాపారంలో భాగమే!

- "భారత్‌కు చెందిన మూడు రాఫెల్ విమానాల్ని పాకిస్థాన్ నిజంగానే కూల్చిందా"
- "పాక్‌కు చెందిన ఎఫ్-16 విమానాన్ని భారత్ దెబ్బతీసిందా?"
- "పాక్ జేఎఫ్-17 విమానాన్ని భారత్ పడగొట్టిందా?"

ఇలాంటి విషయాలపై రక్షణ నిపుణుల నుంచి భిన్నమైన వాదనలు వస్తుంటాయి. ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థల్లో వివిధ కథనాలు ప్రసారం అవుతుంటాయి. వాటి ఆధారంగా సోషల్ మీడియాలో రకరకాల పోస్టులు కనిపిస్తుంటాయి. వీటిలో ఏది నిజం? ఏది అబద్ధం? తెలుసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే వీటిలో కొన్ని ప్రచారాల వెనక పెద్ద పెద్ద ఆయుధ కంపెనీలు ఉంటాయి. తమ ఆయుధాల గురించి గొప్పగా ప్రచారం చేసుకోవడానికి, తమ ప్రత్యర్థి కంపెనీల ఆయుధాలపై దుష్ప్రచారం చేయడానికి అవి పన్నే కుట్రలు, కుతంత్రాలు ఉంటాయి. వాటికి అనుగుణంగా కొన్ని వార్తాసంస్థలు చేసే గిమ్మిక్కులు ఉంటాయి. అంతేకాదు.. కొన్ని సాయుధ దళాల "వర్గాలు", ప్రభుత్వ "వర్గాలు" ఉద్దేశపూర్వకంగా ఇచ్చే తప్పుడు సమాచారాలు సైతం ఉంటాయి. ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధం వచ్చిందంటే ఆయుధ కంపెనీలు అక్కడ వాలిపోతాయి. ఆ యుద్ధంలో ఇరు పక్షాలు ఉపయోగిస్తున్న ఆయుధాలకు అనుకూలంగా, ప్రతికూలంగా మీడియాలో కథనాలు వచ్చేలా ప్రయత్నాలు మొదలుపెట్టేస్తాయి.

రాఫెల్ యుద్ధ విమానం సంగతే తీసుకుందాం. దీనిని ఫ్రాన్స్‌కు చెందిన దసో ఏవియేషన్ సంస్థ తయారుచేసింది. ప్రస్తుతం ఇది 4.5జనరేషన్ యుద్ధ విమానాల్లో అత్యధిక డిమాండ్ కలిగినది. ఈజిప్టు, భారత్, ఖతార్, గ్రీస్, క్రొయేషియా దేశాలు దీనిని కొన్నాయి. ఇండొనేషియా, సెర్బియా, యూఏఈలు కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.2029 వరకూ సరిపడే ఆర్డర్లు దసో కంపెనీ వద్ద ఇప్పటికే ఉన్నాయి. తాజాగా భారత్ తన నౌకాదళం కోసం 26 యుద్ధ విమానాలకు ఆర్డర్ పెట్టగా వాటిని 2031 నాటికి డెలివర్ చేస్తామని ఫ్రాన్స్ చెప్పిందంటే రాఫెల్‌కు ఉన్న డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు.

అంతర్జాతీయ మార్కెట్లో అమెరికాకు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానం రాఫెల్‌కు ప్రధాన పోటీదారుగా ఉంది. గతంలో భారత్ 126 యుద్ధ విమానాల్ని కొనుగోలు చేసేందుకు బిడ్లు ఆహ్వానించగా అందుకోసం రాఫెల్‌తోపాటు ఎఫ్-16 కూడా పోటీ పడింది. అయితే భారత్ దీనిని కాదని రాఫెల్‌ను ఎంచుకుంది. 2019లో బాలాకోట్ దాడుల మర్నాడు పాక్ ఎఫ్-16 విమానాన్ని భారత్‌కు చెందిన పాత మిగ్-21 విమానం కూల్చివేసిందనే వార్తలు వచ్చాయి. దీంతో ఎఫ్-16కు అంతర్జాతీయ మార్కెట్లో కొంత ఎదురుదెబ్బ తగిలింది. రాఫెల్‌కు ఆర్డర్లు పెరిగాయి. భారత వాయుసేన తాజాగా మరో 110 యుద్ధ విమానాల్ని కొనుగోలు చేసే ఆలోచనలో ఉంది. ఇందులో కూడా రాఫెల్‌తో నాలుగు అమెరికన్ యుద్ధ విమానాలు పోటీ పడుతున్నాయి. వీటిలో ఎఫ్-16 (ఎఫ్-21 అని పేరు మార్చారు), ఎఫ్-18, ఎఫ్ 15ఈఎక్స్ విమానాలు ఉండగా ట్రంప్ ప్రకటన తర్వాత ఎఫ్-35 కూడా వచ్చి చేరింది. భారత్ రాఫెల్ బదులు వీటిలో దేనిని ఎంచుకున్నా అది అమెరికన్ కంపెనీలకు లాభం. ఎఫ్-16, ఎఫ్-35లను అమెరికన్ లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ తయారు చేస్తుండగా ఎఫ్-18, ఎఫ్-15ఈఎక్స్ విమానాల్ని బోయింగ్ తయారు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజా భారత్-పాక్ యుద్ధం అటు ఫ్రెంచ్, ఇటు అమెరికన్ కంపెనీల మధ్య సమాచార యుద్ధంగా మారి ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. రాఫెల్ విమానాలు కూలిపోయాయని ప్రచారం జరిగితే అది లాక్‌హీడ్ మార్టిన్, బోయింగ్‌లకు లాభం. రాఫెల్ విమానం కూలిపోయిన మాట నిజమేనంటూ ఒక ఫ్రెంచ్ ఇంటెలిజెన్స్ అధికారి ధ్రువీకరించినట్లు అమెరికాకు చెందిన సీఎన్ఎన్ ఇటీవల ఒక వార్తను ప్రచురించింది. ఆ అధికారి ఎవరనేది మాత్రం వెల్లడించలేదు. అయితే ఒక భారతీయ వెబ్‌సైట్‌లో వచ్చిన వార్త ఆధారంగా ఆ అధికారి సీఎన్ఎన్‌కు అలా చెప్పినట్లు బయటపడింది. నిజానికి ఆ వెబ్‌సైట్ ప్రచురించినది తప్పుడు వార్త. భారత్‌కు చెందిన ఒక మిరాజ్ యుద్ధ విమానం తన చమురు ట్యాంక్(దీనిని డ్రాప్ ట్యాంక్ అంటారు)ను కిందికి జారవిడిస్తే ఆ ట్యాంకు తాలూకు శకలాలను విమాన శకలాలుగా చూపుతూ ఆ వెబ్‌సైట్ కథనం ప్రచురించింది. దాని ఆధారంగా సీఎన్ఎన్ కథనం వచ్చింది. అంతర్జాతీయ ఆయుధ మార్కెట్లో ఎఫ్-16, రాఫెల్‌ల మధ్య తీవ్ర పోటీ ఉన్న తరుణంలో ఒక అమెరికన్ వార్తాసంస్థ ఇలాంటి వార్త ఇవ్వడం కేవలం యాదృచ్ఛికమే అని అనుకోనక్కర్లేదు.

మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పాక్‌పై దాడికి భారత్ సన్నాహాలు చేస్తుండగానే పాక్ తన ఎఫ్-16 యుద్ధ విమానాల్ని సరిహద్దుకు చాలా దూరంగా తీసుకువెళ్లిపోయింది. భారత్‌కు చెందిన ఎస్-400 విమాన విధ్వంసక వ్యవస్థల నుంచి ఎఫ్-16లను రక్షించుకునేందుకే పాక్ అలా చేసినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవానికి భారత్‌కు వ్యతిరేకంగా వాడబోమనే హామీ మేరకే ఎఫ్-16లను పాక్‌కు అమెరికా విక్రయించింది. కానీ అలాంటి హామీల్ని నిలబెట్టుకునే అలవాటు పాక్‌కు లేదు. బాలాకోట్ సమయంలో ఎఫ్-16 కూలిందనే వార్తల వల్ల తమకు నష్టం జరిగినందున ఈసారి అలా జరగకుండా చూసేందుకే అమెరికా పాక్‌ను ప్రస్తుతం ఇలా గట్టిగా కోరి ఉండవచ్చనే అనుమానాలు కలుగుతున్నాయి. అందుకే తాజా యుద్ధంలో ఎఫ్-16 పేరు అంతగా వినిపించలేదు. ఒక ఎఫ్-16ను భారత్ కూల్చినట్లు వార్తలు వచ్చినప్పటికీ వాటిని భారత రక్షణ శాఖ ధ్రువీకరించలేదు. వెరసి రాఫెల్‌లు కూలిపోయినట్లు ప్రచారం ఎక్కువగా జరిగింది కానీ, ఎఫ్-16 కూలినట్లు ప్రచారం ఆ స్థాయిలో జరగలేదు. దీని వెనక అమెరికా ప్రచార లాబీ పనిచేసి ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి.



చైనాకు చెందిన చెంగ్డు కార్పొరేషన్ అనే సంస్థ జే10 యుద్ధ విమానాల్ని తయారు చేస్తోంది. చాలావరకూ ఎఫ్-16లను పోలి ఉండే ఈ విమానాల డిజైన్‌ను ఇజ్రాయెల్(లావీ) నుంచి చైనా సంపాదించింది. ఈ జే10లను చైనా ఇటీవలే పాక్‌కు అమ్మింది. ఇదికాకుండా జేఎఫ్-17 అనే చౌకరకం యుద్ధ విమానం ఒకదాన్ని చైనా, పాక్ కలిసి తయారుచేశాయి. ఈ జేఎఫ్-17 విమానాల్ని వివిధ దేశాలకు అమ్మేందుకు పాక్ గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. తాజా యుద్ధంలో జే-10లు, జేఎఫ్-17లు అనేక భారత యుద్ధ విమానాల్ని కూల్చివేసినట్లు చైనా, పాకిస్థాన్ కలిసి విపరీతమైన ప్రచారం చేస్తున్నాయి. దీనివెనుక చెంగ్డు కార్పొరేషన్ ప్రచార వ్యూహం దాగి ఉంది.

ఒక దేశానికి చెందిన ఆయుధ కంపెనీలు మరో దేశానికి చెందిన కంపెనీలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం ఒక ఎత్తయితే.. ఒకే దేశానికి చెందిన వేర్వేరు ఆయుధ కంపెనీలు ఒకదానికి వ్యతిరేకంగా ప్రచారం చేసుకోవడం మరో ఎత్తు. అమెరికాలో ఇలాంటివి సర్వసాధారణం. అక్కడ లాక్‌హీడ్ మార్టిన్, బోయింగ్ కంపెనీల మధ్య ఆయుధ కాంట్రాక్టుల కోసం విపరీతమైన పోటీ ఉంటుంది. 20 ఏళ్ల కిందట జరిగిన ఓ సంఘటనను పరిశీలిస్తే అమెరికాలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. 2004లో భారత్-అమెరికాల మధ్య కోప్ ఇండియా పేరిట వైమానిక విన్యాసాలు(వార్ గేమ్స్) జరిగాయి. వాటిలో అమెరికా తరఫున ఎఫ్-15(అమెరికన్ బోయింగ్ తయారీ) యుద్ధ విమానాలు పాల్గొనగా, భారత్ తరఫున ఎస్‌యూ-30కే(రష్యన్ సుఖోయ్ తయారీ) విమానాలు పాల్గొన్నాయి. ఈ విమానాల మధ్య జరిగిన పోటీలో 90 శాతం భారత సుఖోయ్ విమానాలు విజయం సాధించాయని, అమెరికన్ ఎఫ్-15లు ఓటమి చవిచూశాయని వాయుసేన వర్గాలను ఉటంకిస్తూ కొన్ని వార్తలు వచ్చాయి. కోప్ ఇండియా విన్యాసాల ఫలితాలు "మన కళ్లు తెరిపించేలా ఉన్నాయి" అంటూ అమెరికా వాయుసేన చీఫ్ యూఎస్ కాంగ్రెస్‌లో ఒక ప్రకటన చేశారు కూడా! అయితే బోయింగ్ ఎఫ్-15లు పనికిరానివనే అభిప్రాయం కలిగించి వాటి స్థానంలో లాక్‌హీడ్ మార్టిన్ తయారీ ఎఫ్-22 యుద్ధ విమానాల్ని అమెరికా వాయుసేన చేత కొనిపించడం కోసమే ఈ దుష్ప్రచారం చేసి ఉండవచ్చని తర్వాత వార్తలు వచ్చాయి. తుదకు అమెరికా ఎఫ్-22 విమానాల్ని పరిమిత సంఖ్యలోనే కొనుగోలు చేసింది. వాటితోపాటు ఎఫ్-15లను కూడా తన వాయుసేనలో కొనసాగించింది. అదే ఎఫ్-15 ఇప్పుడు ఎఫ్-15ఈఎక్స్ రూపంలో భారత ఆర్డర్ కోసం పోటీ పడుతోంది.

యుద్ధ సమయంలో ఏ ప్రభుత్వమూ తమ ప్రజలకు పూర్తి నిజాలు చెప్పదు, చెప్పలేదు. "యుద్ధంలో మొదట చచ్చేది నిజమే" అనే నానుడి కూడా ఉంది. దానికి ఆయుధ కంపెనీల సమాచార పోరాటం కూడా తోడవ్వడంతో చాలాసార్లు నిజం సమాధి అయిపోతూ ఉంటుంది. లక్షల కోట్ల వ్యాపారం కంటే నిజం పెద్ద విలువైనదేమీ కాదని ఆ కంపెనీలు భావిస్తుంటాయి.

- ఆంధ్రజ్యోతి రక్షణ ప్రత్యేక ప్రతినిధి

అమెరికా ఒత్తిడికి ఇందిర తలొగ్గని వేళ..

పాకిస్థాన్ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే చూస్తూ ఊరుకోబోమన్న అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్

అమెరికా మాకు యజమాని కాదని తెగేసి చెప్పిన ఇందిర

1971 యుద్ధం సమయంలో.. ఆసక్తికర సంఘటన



న్యూఢిల్లీ, మే 11: దాదాపు 52 సంవత్సరాల క్రితం.. 1971 మార్చిలో తూర్పు పాకిస్థాన్(నేటి బంగ్లాదేశ్)పై పాక్ అధ్యక్షుడు 'ఆపరేషన్ సెర్చ్ లైట్' పేరుతో దారుణ మారణకాండ సాగిస్తున్నప్పుడు బంగ్లాదేశ్‌కు అండగా భారత్ నిలిచిన సంగతి తెలిసిందే. తమ అనుంగు మిత్రుడైన పాక్ విషయంలో భారత్ జోక్యం చేసుకోవడం అమెరికాకు నచ్చలేదు. దీంతో ఆ దేశ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్... పాకిస్థాన్‌కు అండగా రంగంలోకి దిగారు. పాక్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దంటూ తీవ్రస్థాయిలో భారత్‌పై ఒత్తిడి తెచ్చారు. కానీ, ఆ ఒత్తిడికి నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ తలొగ్గలేదు. 1971 నవంబరులో ఆమె అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు.. వైట్‌హౌస్‌లో నిక్సన్‌తో భేటీ అయ్యారు. "భారతదేశం పాకిస్థాన్ విషయాల్లో జోక్యం చేసుకుంటే అమెరికా చేతులు ముడుచుకుని కూర్చోదు. భారతదేశానికి తగిన గుణపాఠం చెబుతుంది" అని రిచర్డ్ నిక్సన్ ఆధిపత్య ధోరణిలో మాట్లాడారు. అప్పుడు ఇందిరాగాంధీ ఆయనకు దీటుగా సమాధానం చెప్పారు. "అమెరికాను భారతదేశం స్నేహితుడిగానే చూస్తోంది తప్ప యజమానిగా కాదు. తన భవితవ్యాన్ని రాసుకోగల శక్తి భారతదేశానికి ఉంది. పరిస్థితులకు అనుగుణంగా ఎవరితో ఎలా వ్యవహరించాలో భారత్‌కు తెలుసు." అని నిక్సన్ కళ్లల్లోకి కళ్లు పెట్టి సూటిగా చూస్తూ, తెగేసి చెప్పి అక్కణ్నుంచి లేచి బయటకు వచ్చేశారు. ఈ ఘటనను.. నాటి అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ తన ఆత్మకథలో కళ్లకు కట్టినట్టు రాశారు. అనంతర కాలంలో పాక్‌కు అమెరికా 270 యుద్ధ ట్యాంకులను పంపింది. వాటిని అత్యంత అధునాతన టెక్నాలజీతో అభివృద్ధి చేశామని.. వాటిని ధ్వంసం చేయడం అసాధ్యమని.. ప్రపంచ మీడియా ముందు గొప్పలు చెప్పుకొంది. తద్వారా.. ప్రపంచంలో ఏ దేశమూ భారత్‌కు సాయం చేయడానికి వీల్లేదనే సంకేతాన్ని పరోక్షంగా పంపింది. ఎన్నిచేసినా.. బంగ్లాదేశ్ విమోచన యుద్ధంలో భారత విజయాన్ని ఆపలేకపోయింది.

అమెరికా వ్యతిరేకించినా ఐఎంఎఫ్ రుణం తెచ్చిన ఇందిర

1981 ఘటనను గుర్తు చేసిన కాంగ్రెస్

పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) రూ.8,500 కోట్లు(బిలియన్ డాలర్లు) రుణం ఇచ్చేందుకు అంగీకరించిన నేపథ్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1981లో సాధించిన ఓ ఘనతను కాంగ్రెస్ ప్రజలకు గుర్తు చేసింది. అమెరికా నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైనప్పటికీ ఇందిరా గాంధీ ఐఎంఎఫ్ నుంచి 5.8 బిలియన్ డాలర్ల రుణం సాధించిన సంగతిని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "భారత్‌కు 5.8 బిలియన్ డాలర్లు రుణం ఇచ్చేందుకు 1981 నవంబరు 9న ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. దీన్ని అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశానికి కూడా దూరంగా ఉంది. కానీ, చమురు ధరలు విపరీతంగా పెరిగిపోతున్న ఆ సమయంలో భారత్‌కు అత్యంత అవసరమైన ఈ రుణాన్ని ఇందిరా గాంధీ ఐఎంఎఫ్ నుంచి సాధించారు. ఇక, 1984 ఫిబ్రవరి 29న ప్రణబ్ ముఖర్జీ బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పుడు.. భారత్ ఐఎంఎఫ్ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించిందని, ఐఎంఎఫ్ దేశానికి ఆమోదించిన రుణంలో 1.3 బిలియన్ డాలర్లను తీసుకోవడం లేదని ప్రణబ్‌తో ఇందిర ప్రకటన చేయించారు" అని జైరాం రమేశ్ పోస్టు చేశారు.

అలా ఎలా విరమిస్తారు?

కాల్పుల విరమణకు భారత్ ఒప్పుకోవడంపై పలువురి వ్యతిరేకత

» ప్రయోజనం లేకుండా విరమణ ఏంటని ధ్వజం

న్యూఢిల్లీ, మే11: పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రస్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారతదేశం.. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులను గాల్లోనే తుత్తునియలు చేసి యుద్ధంలో స్పష్టమైన పైచేయి సాధించిన భారతదేశం.. ఆ ఉత్సాహంతో మరింత ముందుకెళ్లి పాక్‌కు బుద్ధి చెప్పకపోగా.. ఎలాంటి స్పష్టమైన ప్రయోజనమూ లేకుండానే కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పుకోవడం భారతీయుల్లో చాలా మందికి నచ్చలేదు. భారత్ నిర్ణయాన్ని సోషల్ మీడియాలో చాలా మంది వ్యతిరేకిస్తున్నారని పేర్కొంటూ 'టైమ్స్ ఆఫ్ ఇండియా' వార్తాసంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. 'గెలుపు ముంగిట నిలబడి.. ఓటమిని అందుకోవడం చాలాకాలంగా భారతదేశ రాజకీయ సంప్రదాయంగా మారిపోయింది" అంటూ విదేశీ వ్యవహారాల విశ్లేషకుడు బ్రహ్మ చెల్లనీ వంటివారు 'ఎక్స్'లో పెట్టిన పోస్టులను అందులో ఉటంకించింది. "కాల్పుల విరమణకు ఒప్పుకొన్నారంటే.. 'ఆపరేషన్ సిందూర్'కు ఒక తార్కిక ముగింపు ఇవ్వకూడదని ప్రధాని మోదీ నిర్ణయించారా?" అని తన పోస్టులో ఆవేదన వెలిబుచ్చారు. ఉగ్రవాదుల ద్వారా భారత్‌పై వెయ్యి కోతల యుద్ధానికి (వార్ ఆఫ్ ఎ థౌజండ్ కట్స్) పాకిస్థానీ సైనిక జనరళ్లు రచించిన 4దశాబ్దాల వ్యూహానికి శాశ్వతం గా అడ్డుకట్ట వేయడమే 'ఆపరేషన్ సిందూర్'కు తార్కిక ముగింపు అని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలోనూ భారత్ ఇదే తప్పు చేసిందంటూ కొన్ని ఉదాహరణలిచ్చారు. 1948లో పాకిస్థాన్‌తో యుద్ధంలో మన సైన్యం విజయం దిశగా దూసుకెళ్తున్నప్పుడు భారత్ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించిందని.. 1971 యుద్ధంలో గెలిచినా పాకిస్థాన్ నుంచి ఏమీ పొందకుండానే 1972లో సిమ్లా ఒప్పందాన్ని కుదుర్చుకుందని గుర్తుచేశారు. అలాగే 3.3లక్షల మంది ఫాలోవర్లున్న 'ట్రూ ఇండాలజీ' అనే మితవాద వర్గానికి చెందిన మరో 'ఎక్స్' ఖాతా కూడా కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. అమెరికా తన చౌకబారు రాజకీయాలతో.. భారత్‌కు దక్కాల్సిన విజయాన్ని దక్కకుండా చేసిందంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. "పాకిస్థాన్ అన్యాయంగా ఆక్రమించిన మన భూమిలో ఒక్క అంగుళాన్ని తిరిగి పొందలేకపోయాం"అని ఆవేదన వెలిబుచ్చింది. కాగా పాక్‌తో యుద్ధం విషయంలో ముందుకే వెళ్లాలన్నది భారత్ ఉద్దేశమని.. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో పాల్గొన్నవారందరిదీ ఏకగ్రీవంగా ఇదే మాట అని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' తన కథనంలో పేర్కొంది. ఆభేటీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోభాల్, మహాదళపతి అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు, ఐబీ, రా చీఫ్‌లు పాల్గొన్నారు. సైనికుల నైతిక స్థైర్యం, తగినన్ని ఆయుధాలు, సమృద్ధిగా ఆర్థిక పరిస్థితి, అరేబియా మహాసముద్రంలో నౌకా దళ బలిమి.. ఇవన్నీ ఉన్న నేపథ్యంలో యుద్ధంలో ముందుకే వెళ్లాలని, పాక్‌పై సాధించిన పట్టును మరింతగా బిగించాలని భావించినట్టు ఆ కథనంలో పేర్కొంది. కానీ, ఆ తరువాత కొన్ని గంటల్లోనే కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించినట్టు వెల్లడించింది. పాక్ అణు ప్రయోగం చేసే ముప్పుందన్న సమాచారం తమకుందని జేడీవాన్స్ చేసిన హెచ్చరికలతోనే భారత్ ఈ నిర్ణయం తీసుకుందనుకున్నా పాక్ అణుహెచ్చరికలు కొత్త కావు. ఈ నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ ఎందుకు ఒప్పుకొందనే ప్రశ్నకు సరైన సమాధానం దొరకట్లేదు.

అది బ్రహ్మాస్త్రమే..

బ్రహ్మోస్ క్షిపణిని మోసుకెళ్తున్న సుఖోయ్ యుద్ధ విమానం



పాక్‌ను దిగొచ్చేలా చేసిన బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణి

రాడార్లకు చిక్కకుండా.. కచ్చితత్వంతో టార్గెట్ విధ్వంసం

'ఆపరేషన్ సిందూర్'తోనే.. తొలిసారిగా యుద్ధంలో వినియోగం

మరింత సమర్థవంతమైనబ్రహ్మోస్-2ను అభివృద్ధి చేస్తున్న డీఆర్‌డీవో

న్యూఢిల్లీ, మే 11: పాక్ ఎయిర్‌బేస్‌లపై మన బ్రహ్మోస్ క్షిపణి బ్రహ్మాస్త్రమే అయింది. ఈ క్షిపణి దాడులతో ఆ దేశం వెనక్కి తగ్గి.. కాల్పుల విరమణ కోసం విజ్ఞప్తి చేసింది. రష్యా, భారత్ ఉమ్మడిగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ క్షిపణి ప్రత్యేకతలు ఎన్నో..

- ఇది సూపర్ సోనిక్ క్షిపణి. మాక్-3(గంటకు 3,700 కిలోమీటర్లకుపైగా) వేగంతో దూసుకెళ్లి లక్ష్యాలను ధ్వంసం చేసే సామర్థ్యం దీని సొంతం. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్రూయిజ్ క్షిపణుల్లో బ్రహ్మోస్ ఒకటి.
- తొలుత నౌకాదళం కోసం రూపొందించారు. తర్వాత ఉపరితలం నుంచి ఉపరితలానికి (సర్ఫేస్ టు సర్ఫేస్), యుద్ధ విమానాల నుంచి (ఎయిర్ టు సర్ఫేస్) ప్రయోగించగల వెర్షన్లను అభివృద్ధి చేశారు.
- మొదట్లో 290కిలోమీటర్ల సామర్థ్యంతో రూపొందించారు. తర్వాత 500కి.మీ.కు అప్‌గ్రేడ్ చేశారు. ప్రస్తుతం పాకిస్థాన్‌పై ప్రయోగించినవి ఈ క్షిపణులే. దీన్ని మరింత అభివృద్ధి చేసి 800 కిలోమీటర్ల వెర్షన్‌ను కూడా అభివృద్ధి చేశారు.
- మరింత వేగం, సామర్థ్యంతో కూడిన బ్రహ్మోస్-2 హైపర్‌సోనిక్ వెర్షన్ ప్రస్తుతం ప్రయోగాల దశలో ఉంది. గంటకు 9,700కి.మీ. వేగంతో..1,500కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించేలా దీనిని రూపొందిస్తున్నారు.
- తక్కువ పరిమాణం, బరువుతో విస్తృతంగా వినియోగించగలిగేలా..రాడార్లకు చిక్కకుండా (స్టెల్త్)దూసుకెళ్లే బ్రహ్మోస్- నెక్స్ట్ జనరేషన్‌నూ అభివృద్ధి చేస్తున్నారు.
- సుఖోయ్-30ఎంకేఐ నుంచి ప్రయోగించేలా మార్పులు చేసి బ్రహ్మోస్‌ఎయిర్-లాంచ్‌డ్ వెర్షన్ అభివృద్ధి చేశారు.
- బ్రహ్మోస్ క్షిపణికి అయ్యే ఖర్చు రూ.34కోట్లు. అందువల్ల కచ్చితంగా ధ్వంసం చేయాల్సిన 'హైవ్యాల్యూ' లక్ష్యాలను ఛేదించడానికి బ్రహ్మోస్‌ను రంగంలోకి దింపుతారు.

ఆ రెండూ.. మొదటి సారిగా పాక్‌పైనే..

బ్రహ్మోస్ మన అమ్ములపొదిలో చేరిన తర్వాత పాక్‌పై 2016 సర్జికల్ స్ట్రైక్, 2019లో బాలాకోట్‌లో దాడులు చేసింది. కానీ బ్రహ్మోస్‌ను వినియోగించలేదు. ఇక భారత వైమానిక దళానికి వెన్నెముకగా నిలుస్తున్నసుఖోయ్-30ఎంకేఐ విమానాలను 2004లోనే తొలిసారి ప్రవేశపెట్టారు. ఆ తర్వాత పాకిస్థాన్‌పై భారత్ పలుమార్లు దాడులు చేసినా సుఖోయ్‌లను వినియోగించలేదు. ఆపరేషన్ సిందూర్‌లోనే మొదటిసారిగా వినియోగించడం గమనార్హం.

ఒకే దెబ్బతో నౌకను ముంచేసే సామర్థ్యం

నౌకాదళం వినియోగించే బ్రహ్మోస్ క్షిపణి బరువు సుమారు 3 టన్నులు. బ్రహ్మోస్ క్షిపణి వేగం, బరువు కారణంగా..దాని గతిశక్తి (కైనెటిక్ ఎనర్జీ) చాలా ఎక్కువ. ఎంతలా అంటే.. సరైన కోణంలో తగిలితే ఒక యుద్ధ నౌక మొత్తంగా దెబ్బతిని, సముద్రంలో మునిగిపోతుంది. ఇక బ్రహ్మోస్‌లో 200కిలోలకుపైగా బరువుండే వార్‌హెడ్ ఉంటుంది. క్షిపణి గతిశక్తికి తోడు వార్‌హెడ్ పేలుడు కలిసి.. తీవ్ర విధ్వంసం సృష్టించగలవు. భారత్ దాడిలో పాక్ ఎయిర్‌బేస్‌లు తీవ్రంగా దెబ్బతినడానికి ఇదే కారణమని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

బ్రహ్మోస్-ఎల్ఆర్ సక్సెస్

800 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించేలా..

బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణుల్లో.. మరింత ఎక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించగల బ్రహ్మోస్-ఎల్ఆర్ (లాంగ్ రేంజ్) వేరియంట్‌ను డీఆర్‌డీఓ విజయవంతంగా పరీక్షించింది. బంగాళాఖాతం తీరంలో పరీక్షించిన ఈ క్షిపణి 800కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదని రక్షణవర్గాలు వెల్లడించాయి. పాక్‌లోని అన్ని ప్రాంతాలు, చైనాలో దాదాపుగా టిబెట్ మొత్తాన్ని ఇది చేరుకోగలుగుతుందని తెలిపాయి. ఇందుకోసం క్షిపణి పొడవు పెంచి, పెద్ద ఇంధన ట్యాంకు అమర్చారని వెల్లడించాయి.



నేడు హాట్‌లైన్‌లో భారత్-పాక్ డీజీఎంవోల చర్చలు..

» ప్రస్తావనకు రానున్న కాల్పుల విరమణ కొనసాగింపు, ఇతర కీలకాంశాలు

న్యూఢిల్లీ, మే 11: భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ కుదిరిన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో)లు పాల్గొననున్నారు. కాల్పుల విరమణ కొనసాగింపు, సరిహద్దుల్లో నెల కొన్న పరిస్థితుల వంటి కీలకాంశాలపై చర్చించనున్నారు. అయితే శనివారం మధ్యాహ్నమే ముందుగా భారత్ డీజీఎంవోతో పాక్ డీజీఎంవో హాట్‌లైన్‌లో మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపాదిస్తూ తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలోనే శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల్లోపే డ్రోన్ దాడులు, కాల్పులకు తెగబడి పాక్ సైన్యం విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన సంగతి తెలిసిందే. కాగా, భారత సైన్యానికి సంబంధించిన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్న ఇద్దరు వ్యక్తులను పంజాబ్ పోలీసులు అరెస్టు చేశారు. వీరు ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌లో పనిచేస్తున్న ఓ అధికారికి సమాచారం చేరవేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

'సిందూర్' కొనసాగుతోంది

» భారత వైమానిక దళం వెల్లడి

న్యూఢిల్లీ, మే 11: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమకు అప్పగించిన బాధ్యతలను కచ్చితత్వంతో పూర్తి చేశామని భారత వైమానిక దళం(ఐఏఎఫ్) ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ నెల 7వ తేదీ అర్ధరాత్రి దాటాక పాకిస్థాన్, పీవోకేల్లోని 9 ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేసినట్లు తెలిపింది. దేశ ప్రయోజనాల కోసమే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, అదింకా కొనసాగుతూనే ఉందని ఆదివారం ఐఏఎఫ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని.. త్వరలోనే సమగ్ర సమాచారం అందిస్తామని తెలిపింది. అనధీకృత సమాచారాన్ని, ఊహాగానాలను నమ్మొద్దని కోరింది.

పాక్‌కు భారీ నష్టం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించామని.. ఐసీ 814 విమానం హైజాక్, పుల్వామా దాడి వంటివాటికి పాల్పడిన యూసుఫ్ అజర్, అబ్దుల్ మాలిక్ రవూఫ్, ముదసిర్ అహ్మద్ తదితర 100 మందికిపైగా పాకిస్థానీ ఉగ్రవాదులు ఈ ఆపరేషన్‌లో హతమయ్యారని ఆయన తెలిపారు. తాము గుర్తించిన ఉగ్ర క్యాంపుల్లో కొన్నింటిని.. ఉగ్రవాదులు అప్పటికే భయంతో ఖాళీ చేశారని ఘయ్ తెలిపారు. 'మే 7వ తేదీన చేపట్టిన ఆపరేషన్‌లో ఉగ్రవాదులు, వారి మౌలిక సదుపాయాలే మాలక్ష్యం. అంతే తప్ప పాకిస్థానీ పౌరులు, ఆ దేశ సైనిక స్థావరాలు కాదు. మా లక్ష్యాలను మేం కచ్చితంగా సాధించాం. కానీ.. ఆ తర్వాత పాకిస్థానీ డ్రోన్లు మన మిలటరీ ఏరియాలను, పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగాయి. వాటిని విజయవంతంగా కూల్చేశాం" అని వివరించారు. నియంత్రణ రేఖ వెంబడి గ్రామాలను, పౌరులను, గురుద్వారాల వంటి మతపరమైన ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ చేసిన దాడుల్లో కొందరు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. అదే సమయంలో.. భారత సైన్యం జరిపిన ఎదురుకాల్పుల్లో పాక్ ఆర్మీకి చెందిన 35-40 మంది సిబ్బంది చనిపోయినట్టు తెలిపారు. డ్రోన్లు, క్షిపణులతో మన సైనిక స్థావరాలపై దాడికి పాక్ చేసిన యత్నాల్ని.. దీటుగా తిప్పికొట్టామని స్పష్టం చేశారు. ఇకపై పాక్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే అందుకు భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ యుద్ధంలో భారత దేశం అపారమైన సంయమనాన్ని పాటించిందని.. మన చర్యలు స్పష్టమైన లక్ష్యాలతో, తూచినట్టు, ఉద్రిక్తతలను పెంచని విధంగా ఉన్నాయని ఆయన తేల్చిచెప్పారు. భారత సార్వభౌమాధికారానికి, ప్రాదేశిక సమగ్రతకు, పౌరుల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లినా తిప్పికొడతామని హెచ్చరించారు. యుద్ధాన్ని ఆపే మార్గం చూడాలంటూ పాకిస్థానీ డీజీఎంవో నుంచి తనకు శనివారం మధ్యాహ్నం ఫోన్ వచ్చిందని రాఘవ్ ఘయ్ తెలిపారు. అయితే.. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత కూడా పాకిస్థాన్ ఆర్మీ ఎల్‌వోసీ వెంబడి కాల్పులు తిరిగి మొదలుపెట్టిందని, డ్రోన్లనూ ప్రయోగిస్తోందని ధ్వజమెత్తారు. పాక్ ఉల్లంఘనలకు దీటుగా జవాబు చెప్పేందుకు సైన్యాధ్యక్షుడు తమకు అన్ని అధికారాలూ ఇచ్చారని ఆయన స్పష్టం చేశారు. సీజ్‌ఫైర్ ఉల్లంఘనపై తాను పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్ సందేశాన్ని పంపానని.. మరోసారి ఇలాంటివి జరిగితే తీవ్ర ప్రతిదాడులకు దిగుతామని హెచ్చరించానని తెలిపారు. అలాగే.. ఈ యుద్ధంలో అమరులైన ఐదుగురు జవాన్లకు నివాళులు అర్పిస్తున్నానని డీజీఎంవో ఘయ్ పేర్కొన్నారు.



అరేబియా సముద్రంలో నౌక నుంచి క్షిపణిని ప్రయోగిస్తున్న దృశ్యం. నౌకాదళం ఆదివారం ఈ చిత్రాన్ని విడుదల చేసింది.

ఇప్పుడే చెప్పలేను..

పాకిస్థాన్‌కు చెందిన ఎన్ని విమానాలను భారత్ కూల్చేసిందన్న ప్రశ్నకు సమాధానమిచ్చేందుకు.. డీజీఏవో ఏకే భార్తీ నిరాకరించారు. కచ్చితంగా కొన్ని విమానాలను నేలకూల్చామన్న ఆయన.. సంఖ్యను వెల్లడించడానికి తిరస్కరించారు. పాక్ విమానాలు ఎన్నింటిని కూల్చిందీ తనవద్ద నంబర్లు ఉన్నా.. వాటిని రుజువుచేసే సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నామని, కాబట్టి ఈ దశలో తాను సంఖ్యలను చెప్పలేనని వివరించారు. భారత యుద్ధవిమానాలను పాక్ కూల్చేసిందంటూ పాశ్చాత్య మీడియాలో వస్తున్న వార్తల గురించి ప్రస్తావించగా.. "మనం యుద్ధంలో ఉన్నాం. యుద్ధంలో నష్టాలు కూడా భాగమే" అని జవాబిచ్చారు. ఎన్ని విమానాలు కూలాయి? ఏ ప్లాట్‌ఫామ్‌లను కోల్పోయాం వంటి వివరాలపై ఈ సమయంలో తానేమీ మాట్లాడదల్చుకోవట్లేదని.. ఎందుకంటే ఈ దశలో ఏదైనా మాట్లాడితే అది శత్రువులకు అనుకూలంగా మారుతుందని అన్నారు. "అయినా మీరు అడగాల్సిన ప్రశ్న.. 'ఉగ్రవాద శిబిరాలను నాశనం చేయాలన్న లక్ష్యాన్ని మనం సాధించామా?' అని. దానికి సమాధానం.. అవును" అని ఆయన పేర్కొన్నారు. "ఏదేమైనా నేను చెప్పేది ఒక్కటే. మనం ఎంచుకున్న లక్ష్యాలను సాధించాం. మన పైలట్లందరూ సురక్షితంగా వెనక్కి తిరిగొచ్చారు" అని ఆయన వివరణ ఇచ్చారు.

కరాచీ సహా..

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఉగ్రస్థావరాలపై క్షిపణి దాడులు జరుగుతున్న సమయంలో మన నౌకాదళం అరేబియా సముద్రంలో యుద్ధనౌకలను మోహరించడంతో.. పాకిస్థాన్ నేవీ హార్బర్‌కే పరిమితమైందని వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేసిన దాడుల్లో నౌకాదళం పాత్ర గురించి నేవీ వెల్లడించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఆదివారంనాటి మీడియా సమావేశంలో మాట్లాడిన వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్.. ఆ వివరాలను వెల్లడించారు. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన 96 గంటల్లోనే.. అరేబియా సముద్రంలో నేవీ క్యారియర్ బ్యాటిల్ గ్రూప్స్, జలాంతర్గాములు తదితరాలను పూర్తి యుద్ధ సన్నద్ధతతో మోహరించామని ఆయన వివరించారు. కరాచీ సహా.. సముద్రంలో, భూమ్మీద ఎంపిక చేసిన లక్ష్యాలపై దాడి చేయడానికి పూర్తి సన్నద్ధతతో, సామర్థ్యంతో నౌకాదళాన్ని సముద్రంలో మోహరించినట్టు తెలిపారు. దీంతో పాకిస్థానీ నౌకాదళ, వాయుసేన విభాగాలు ఆత్మరక్షణలో పడ్డాయని, హార్బర్ల లోను, తీరానికి చేరువలో ఉండిపోయాయని.. తాము వాటిని నిరంతరం పరిశీలించామని చెప్పారు.



ఆదివారం అమృత్‌సర్‌లోని ఓ హోటల్ వద్ద జనం సందడి

సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు

శ్రీనగర్, మే 11: భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. కాల్పుల విరమణను ఉల్లంఘించిన ఘటనలు శనివారం రాత్రి 11గంటల తర్వాత ఎక్కడా నమోదు కాలేదని పేర్కొన్నాయి. సరిహద్దుల్లో ఎక్కడా డ్రోన్లు, క్షిపణులు, ఎయిర్‌క్రాఫ్టల శబ్దాలు వినిపించలేదని తెలిపాయి. ప్రజలు తమ రోజువారీ కార్యక్రమాలను యథావిధిగా చేసుకోవచ్చని సరిహద్దు జిల్లాల్లోని అధికార యంత్రాంగాలు సూచించాయి. కశ్మీర్ లోయలో శనివారం రాత్రి ప్రశాంతంగా గడిచిందని అక్కడి అధికారులు తెలిపారు. "ఐదు రోజుల తర్వాత మేం ప్రశాంతంగా నిద్రపోయాం. యుద్ధం ఆగేలా చేసినవారందరికీ, ఆ దేవుడికి మేం రుణపడి ఉంటాం" అని రావల్‌పోరాకు చెందిన షాజహాన్ దర్ చెప్పాడు. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ శనివారం సాయంత్రం 5గంటలకు అమల్లోకి వచ్చింది. అయితే, తర్వాత కొద్దిసేపటి వరకు డ్రోన్లు, రాకెట్లు కనిపించాయమని ఉరీకి చెందిన అబ్దుల్ అజీజ్ చెప్పాడు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో సరిహద్దు గ్రామాల్లోని చాలా మంది వలసవెళ్లారని, కాల్పుల విరమణ జరిగినప్పటికీ వారు ఇప్పుడే స్వస్థలాలకు రావాలనుకోవట్లేదని, ఇంకొన్ని రోజులు వేచి చూడాలని భావిస్తున్నట్లు వివరించాడు. సరిహద్దు రాష్ట్రం పంజాబ్‌లో కూడా శనివారం రాత్రి సాధారణ పరిస్థితి నెలకొంది. అయితే, జలంధర్ జిల్లాలో టపాసులపై నిషేధం విధించారు. పాకిస్థాన్‌తో పంజాబ్ 553 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉంది.

వెంటనే ఇళ్లకు తిరిగి రాకండి

» జమ్మూకశ్మీర్ సరిహద్దు గ్రామాల ప్రజలకు అధికారుల సూచన

శ్రీనగర్, మే 11: భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో సరిహద్దు గ్రామాల ప్రజలు తొందరపడి వెంటనే తిరిగి ఇళ్లకు రావద్దని జమ్మూకశ్మీర్ యంత్రాంగం సూచించింది. సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని సూచించింది. నియంత్రణ రేఖ వెంబడి బారాముల్లా, బండిపోరా, కుప్వారా జిల్లాల్లోని సరిహద్దు గ్రామాలనుంచి సుమారు 1.25 లక్షల మంది ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకుంటున్నారు. పాకిస్థాన్ బలగాలు ప్రయోగించిన ఫిరంగి గుండ్లను గుర్తించి తొలగించేదాకా రావొద్దని వీరికి అధికారులు స్పష్టం చేశారు. బాంబు నిర్వీర్య బృందాలు ఆయా గ్రామాల్లో ఫిరంగి గుండ్లను గుర్తించి తొలగిస్తాయని, అనుమతిచ్చాకే గ్రామాలకు తిరిగి రావాలని సూచించారు. 2023లో ఎల్‌ఓసీ వెంబడి ఫిరంగి గుండ్ల పేలుళ్ల కారణంగా 41 మంది మృతిచెందిన నేపథ్యంలో అధికారులు ఈ ప్రకటన చేశారు.



లఖ్‌నవూలోని బ్రహ్మోస్ క్షిపణి ఉత్పత్తి యూనిట్‌లో యోగి

బ్రహ్మోస్.. ఒక సందేశం!

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

» లఖ్‌నవూలో బ్రహ్మోస్ క్షిపణి ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

న్యూఢిల్లీ, లఖ్‌నవూ, మే 11: బ్రహ్మోస్ ఒక ఆయుధం మాత్రమే కాదని.. ఇది భారత సాయుధ బలగాల 'శక్తి సందేశం' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత సైన్యం తన పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాకిస్థాన్ సైనిక ప్రధాన కేంద్రం ఉన్న రావల్పిండిలోనూ గర్జించిందని చెప్పారు. లఖ్‌నవూలో ఏర్పాటు చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి ఉత్పత్తి యూనిట్‌ను ఆదివారం ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. తాము పాకిస్థాన్ పౌరులను ఎప్పుడూ లక్ష్యంగా చేసుకోలేదని, పాక్ మాత్రం భారత్‌లోని పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకోవడమే కాకుండా దేవాలయాలు, గురుద్వారాలు, చర్చిలపైనా దాడి చేయడానికి ప్రయత్నించిందని అన్నారు. కాగా, లఖ్‌నవూలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన దాదాపు 200 ఎకరాల భూమిలో దాదాపు రూ.300 కోట్ల వ్యయంతో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను నెలకొల్పారు. 2021లో దీనికి పునాది రాయి పడగా.. మూడున్నరేళ్లలోనే ఈ యూనిట్‌ను పూర్తిచేశారు.

బ్రహ్మోస్ పవర్ ఏమిటో పాక్‌ను అడగండి: యోగి

ఆపరేషన్ సిందూర్‌లో బ్రహ్మోస్ క్షిపణి పరాక్రమం ఈ ప్రపంచానికి తెలిసిందని.. ఒకవేళ ఎవరికైనా తెలియకపోతే దాని శక్తి గురించి పాకిస్థాన్‌ను అడగాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. లఖ్‌నవూలో బ్రహ్మోస్ క్షిపణి ఉత్పత్తి యూనిట్ ప్రారంభం సందర్భంగా యోగి మాట్లాడుతూ.. ఉగ్రవాదం అనేది కుక్కతోక లాంటిదని, దాన్ని సరిచేయాలంటే వారి సొంత భాషలోనే బదులివ్వాలని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ అదే చేసిందని చెప్పారు.

అసలు బాస్ మునీరే.. పాక్ ప్రధాని డమ్మీనే!!

ఇస్లామాబాద్, మే 11: పాకిస్థాన్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వానికి పేరుకే అధికారం. పెత్తనమంతా ఆర్మీ చీఫ్‌దేనని మరోసారి రుజువైంది. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణను పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్వాగతించారు. ఇందుకు సహకరించిన ట్రంప్‌కు 'ఎక్స్'లో కృతజ్ఞతలు కూడా చెప్పారు. కానీ, మునీర్ మాత్రం ఎలాంటి ప్రకటనా చేయలేదు. పైగా, కాల్పుల విరమణ ప్రకటించిన గంటల వ్యవధిలోనే కశ్మీర్‌లోకి డ్రోన్లను పంపి తన ఉద్దేశాన్ని, సైన్యంపై అధికారాన్ని చాటారు. వాస్తవానికి 2018 వరకు పాకిస్థాన్‌లో అధికారం మొత్తం సైన్యం చేతుల్లోనే ఉండేది. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఆర్మీ అండతో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ గెలిచి ఆయన ప్రధాని అయ్యారు. తొలుత దాని అడుగులకు లోబడి పనిచేసినా.. రానురాను జోక్యం మితిమీరడంతో ఎదురుతిరిగారు. ఈ క్రమంలో ఆర్మీ మళ్లీ పీపీపీ, పాక్ ముస్లింలీగ్‌లకు మద్దతిచ్చి.. 2022లో ఆయన్ను అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగింపజేసింది. షెహబాజ్ తొలిసారి ప్రధాని అయ్యారు. 2024 ఎన్నికల్లో ఆయన పార్టీ గెలవడంతో తిరిగి ప్రధాని పగ్గాలు చేపట్టారు. అయితే ఇప్పుడు భారత్‌తో యుద్ధం నేపథ్యంలో పాక్ ప్రభుత్వాన్ని ఆర్మీ తిరిగి తమ చేతల్లోకి తీసుకునే దిశగా అడుగులు వేసే అవకాశముందని విశ్లేషకులు చెప్తున్నారు.

బ్రహ్మాస్త్రం ధాటికి బెంబేలు!

పాక్ ఎయిర్‌ఫోర్స్ హెడ్‌క్వార్టర్స్ సర్వనాశనం

90 నిమిషాల్లో 10 వైమానిక స్థావరాలు నేలమట్టం

బ్రహ్మాస్త్రం ఎంత పనిచేసింది..? అదెంత తిరుగులేని అస్త్రమో రామాయణ, మహాభారతాల్లో చదివాం. కానీ భారత్.. రష్యాతో కలిసి రూపొందించిన బ్రహ్మోస్ క్షిపణి ఇప్పుడు పాకిస్థాన్ పాలిట బ్రహ్మాస్త్రమై.. దాని సైనిక పాటవాన్ని బదాబదలు చేసింది. ఉగ్ర దాడులతో పేట్రేగుతున్న దాయాదిని కాళ్లబేరానికి తీసుకొచ్చింది. తనంత తాను కాల్పుల విరమణకు ప్రాధేయపడేలా చేసింది. తెరవెనుక ఏం జరిగింది..? పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ ప్రారంభించిన 'ఆపరేషన్ సిందూర్' మూడ్రోజులకే ఎలా ముగిసింది..? టర్కీ ఇచ్చిన డ్రోన్లు, క్షిపణులు, చైనా ఇచ్చిన జేఎఫ్-17 యుద్ధవిమానాలు, అమెరికా నుంచి కొన్న ఎఫ్-16 ఫైటర్లతో దాడులు చేసిన పాకిస్థాన్.. ఇంత తక్కువ వ్యవధిలోనే ఎందుకు శరణుజొచ్చింది..? శనివారం భీకర దాడులకు దిగుతామని భీషణ ప్రతిజ్ఞచేసిన పాక్ సైన్యాధికారులు తోకముడిచి కాల్పులు విరమిద్దామంటూ ఇండియాను వేడుకోవడానికి కారణమేంటి? ఈ ద్వైపాక్షిక సమరంతో తమకు సంబంధం లేదన్న అమెరికా.. ఆకస్మికంగా యుద్ధవిరమణకు ప్రయత్నాలు సాగించడానికి ప్రేరేపించింది ఏమిటి? ఇవి అందరి మెదళ్లనూ తొలుస్తున్న ప్రశ్నలు. వీటన్నిటికీ ఏకైక సమాధానం బ్రహ్మాస్త్రమే!

భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ ఉగ్ర, సైనిక స్థావరాలను నేలమట్టం చేశాయి. 'ఆపరేషన్ సిందూర్' ఏడో తేదీ (మంగళవారం) మొదలైంది. ఆ రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీవోకే)ల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. కీలక నేతలు సహా 150 మందికిపైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. మరో 70 మంది గాయపడ్డారు. కేవలం 25 నిమిషాల ఆ ఆపరేషన్ కేవలం ఉగ్ర స్థావరాలకే పరిమితమైంది. అయినా భారీ ప్రాణ, ఆస్తి నష్టం జరగడంతో 8వ తేదీ అర్ధరాత్రి తర్వాత పాక్ సైన్యం ప్రతీకారంగా భారతీయ సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడికి విఫల యత్నం చేసింది. ఇది ముందే ఊహించి సర్వసన్నద్ధంగా ఉన్న భారత సైన్యం.. ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ సాయంతో వాటన్నిటినీ నేలకూల్చింది. లాహోర్, సియాల్‌కోట్ సహా పాకిస్థాన్‌కు చెందిన తొమ్మిది ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సర్వనాశనం చేసింది. కరాచీ పోర్టుపైనా విరుచుకుపడింది. 12 భారీ నౌకలను ధ్వంసం చేసి పాక్‌ను చావుదెబ్బ తీసింది దీంతో గురువారం పాక్ మరింత రెచ్చిపోయింది. సుమారు 400 టర్కీ డ్రోన్లతో 36 భారతీయ నగరాల్లోని సైనిక శిబిరాలపై దాడులకు యత్నించింది. సుఖోయ్, మిగ్ యుద్ధవిమానాల స్థావరమైన సిర్సా ఎయిర్ స్టేషన్‌పై ఖండాంతర క్షిపణిని ప్రయోగించింది. దానిని భారత్ ఎస్-400 రక్షణ వ్యవస్థ నిర్వీర్యం చేసింది. అయితే దీనిని ప్రధాని మోదీ తీవ్రంగా పరిగణించారు. పాక్ వైమానిక స్థావరాలన్నిటినీ నేలమట్టం చేయాలని సైన్యాన్ని ఆదేశించారు. ఆయన నిర్దేశంతో 10వ తేదీన భారత సైన్యం నిర్దయాత్మక దాడికి దిగింది. సుదూర లక్ష్యాలను ఛేదించే బ్రహ్మోస్ క్షిపణులతో రాఫెల్స్ పాక్ గగనతలంలోకి దూసుకెళ్లాయి. ఆ దేశవ్యాప్తంగా పది కీలక వైమానిక స్థావరాలను సర్వనాశనం చేశాయి. వీటిలో ఇస్లామాబాద్‌కు 10 కిలోమీటర్ల దూరంలో.. రావల్పిండి పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ సమీపాన ఉన్న నూర్ ఖాన్ ఎయిర్‌బేస్ కీలకమైనది. ఇది సమూలంగా నాశనమైందని 'న్యూయార్క్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. అలాగే పాక్ యుద్ధవిమానాలకు నిలయమైన రఫికీ స్థావరం కూడా నేలమట్టమైనట్లు తెలిపింది. రాఫెల్ ఫైటర్లకు అమర్చిన బ్రహ్మోస్ క్షిపణులు.. హ్యామర్, స్కాల్ప్ మిస్సైళ్ల తోడ్పాటుతో కేవలం 90 నిమిషాల్లో ఈ రెంటితోపాటు పంజాబ్‌లోని మురీద్, సియాల్‌కోట్, పస్రూర్, సర్గోధా.. సింధ్‌లోని సుక్కూర్, జాకోబాబాద్ (సింధ్), కరాచీ సమీపంలోని భొలోరీ, పీవోకేలోని స్కర్దూ ఎయిర్‌బేస్‌లలో బీభత్సం సృష్టించాయి. రన్‌వేల ఆనవాళ్లు కూడా కనబడనంతగా ధ్వంసం చేసేశాయి. పాక్ సేనలకు గగనతల సంబంధాలను తెంచేశాయి. అలాగే శత్రువుల క్షిపణులు, ఫైటర్లను పసిగట్టే పంజాబ్ చునియాన్‌లోని రాడార్ కేంద్రాన్ని కూడా నేలమట్టంచేశాయి. గతంలో యుద్ధాల సమయంలో కూడా ఇంత అసాధారణ రీతిలో భారత్ దాడిచేయలేదు. దీంతో పాక్ నేతలు బెంబేలెత్తారు. సైన్యాధికారులు కూడా స్థైర్యం కోల్పోయారు. ఈ వైమానిక స్థావరాలన్నీ పాక్ సేనలకు ఆయువుపట్టులాంటివే. మురీద్ ఎయిర్‌బేస్‌లోనే దాని క్షిపణులన్నీ ఉంటాయి.

● సర్గోధా బేస్ ధ్వంసం కచ్చితంగా వ్యూహాత్మక మాస్టర్‌స్ట్రోకేనని అంటున్నారు. ఎందుకంటే ఇక్కడే పాక్ కంబాట్ కమాండర్స్ స్కూలు, న్యూక్లియర్ డెలివరీ ప్లాట్‌ఫాంలు, ఎలెట్ స్క్వాడ్రన్లకు నిలయం. వీటి నాశనంతో పాక్ కమాండ్ అండ్ కంట్రోల్ స్ట్రక్చర్‌ను బలహీనపరచింది. స్కర్దూ స్థావరం ఉత్తరాన నియంత్రణ రేఖ వెంబడి పాక్‌కు నిఘా కేంద్రం.

● సుక్కూర్ బేస్ దక్షిణాన ఎయిర్ కారిడార్. సింధ్, బలూచిస్థాన్‌లలో బలగాలు, ఆయుధాల రవాణాకు ముఖ్యమైన స్థావరం. భొలోరీ స్థావరం నేలమట్టం కావడంతో కరాచీ రేవుపై అవలీలగా దాడులు చేసే వెసులుబాటు ఏర్పడింది.

● పాక్ రాజధాని ఇస్లామాబాద్‌కు సమీపంలో ఉన్న నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్ పాక్ మిలిటరీ కీలక రవాణా హబ్‌లలో ఒకటి. యుద్ధవిమానాలకు ఇంధనం నింపే కేంద్రం. యుద్ధ సమయాల్లో పాక్ ఎయిర్‌ఫోర్స్ అధిపతులకు, ఆపరేషన్ యూనిట్లతో సంధానపరిచే స్థావరమిది. రఫికీ ఎయిర్‌బేస్‌లోనే పాక్ ఫ్రంట్‌లైన్ ఫైటర్ జెట్లన్నీ ఉంటాయి. దీనికి ఇక్కడే ఫైటర్ పైలట్ల శిక్షణ కేంద్రం కూడా ఉంది. ఫైటర్ షెల్టర్లు, రన్‌వే, తదితర మౌలిక వసతులన్నీ నాశనమయ్యాయి. దీంతో భారత్‌కు వ్యతిరేకంగా వైమానిక దాడులకు దిగే సామర్థ్యం పాక్ కోల్పోయింది.

అణ్వస్త్రాల కోసం కమాండ్ కంట్రోల్ స్ట్రక్చర్

పాకిస్థాన్ తన అణ్వస్త్రాల నిర్వహణ-అజమాయిషీ కోసం కమాండ్ అండ్ కంట్రోల్ స్ట్రక్చర్‌ను ఏర్పాటుచేసుకుంది. ఇది మూడంచెలు.. నేషనల్ కమాండ్ అథారిటీ (ఎన్‌సీఏ), స్ట్రాటజిక్ ప్లాన్స్ డివిజన్ (ఎస్‌పీడీ), స్ట్రాటజిక్ ఫోర్స్ కమాండ్స్ (ఎస్ఎఫ్‌సీ)గా ఉంటుంది. ప్రధాని సారథ్యంలో ఎన్‌సీఏ ఉంటుంది. జాతీయ అణువిధానం రూపకల్పన, అణ్వస్త్రాల ప్రయోగ అధికారం అప్పగింత జారీ దీని బాధ్యతలు. బ్రహ్మోస్ దాడులతో బెంబేలెత్తిన ప్రధాని షరీఫ్ శనివారం ఎన్‌సీఏ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు కూడా. అయితే భారత్‌పై అణ్వస్త్రాలు ప్రయోగిస్తామని ఆయన మంత్రులు కొందరు ఇటీవల పదే పదే మేకపోతు గాంభీర్యంతో చేసిన వ్యాఖ్యలను ప్రజలెవరూ పట్టించుకోలేదు. దీంతో ఎన్‌సీఏ భేటీకి పెద్దగా ప్రాధాన్యం లేకుండా పోయింది.



కూతవేటు దూరంలోనే పాక్ అణ్వస్త్రాలను సంరక్షించే స్ట్రాటజిక్ ప్లాన్స్ డివిజన్ హెడ్‌క్వార్టర్స్ ఉంది.

అమెరికా, పాక్ నేతల్లో కలవరం..

రఫికీ, నూర్‌ఖాన్ ఎయిర్ బేస్‌లను ఎప్పుడైతే బ్రహ్మోస్ క్షిపణులు నాశనం చేశాయో.. అమెరికా కలవరం ఒక్కసారిగా పతాకస్థాయికి చేరిందని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. తదుపరి దాడిలో భారత్ తమ అణు కమాండ్-కంట్రోల్ మౌలిక వసతులను టార్గెట్ చేయబోతోందని పాక్ రక్షణ నెట్‌వర్క్‌లు కూడా హడావుడిగా పరస్పరం పెద్దఎత్తున హైఅలర్ట్ సందేశాలు పంపుకోవడాన్ని భారత నిఘా సంస్థలు గుర్తించాయి. ఇదే సమయంలో పాక్ నాయకత్వం అత్యవసర జోక్యానికి అమెరికాను అభ్యర్థించింది. ఎప్పుడైతే వ్యూహాత్మక అణు కేంద్రాలపై భారత్ దాడిచేసి చేజిక్కించుకోనుందన్న సమాచారం రాగానే అమెరికా అప్రమత్తమైంది. అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలతో ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రుబియో.. శుక్రవారం వేకువఝామున నేరుగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌తో ఫోన్లో మాట్లాడారు. ఎందుకంటే పాక్ ప్రధాని షరీఫ్ మాటలను ఆయన లక్ష్యపెట్టడం లేదు. తక్షణమే వెనక్కి తగ్గాలని, కాల్పుల విరమణకు అంగీకరించాలని.. లేదంటే శనివారం భారత్ మరింత భీకరంగా దాడిచేస్తుందని.. పాక్ అణ్వస్త్ర కేంద్రాలన్నిటినీ చేజిక్కించుకుంటుందని రుబియో హెచ్చరించారు. విధిలేక మునీర్ ఇందుకు అంగీకరించారు. అయితే నేరుగా పాక్ పాలకులతో గానీ, సైన్యాధిపతులతో గానీ చర్చించేందుకు భారత నాయకత్వం ససేమిరా అన్నది. కాల్పుల విరమణపై డీజీఎంవో స్థాయిలోనే మాట్లాడుకోవాలని.. పాక్ పాలకులతో తాము మాట్లాడేందుకు ఏమీ లేదని తెగేసి చెప్పింది. మున్ముందు ఒక్క ఉగ్రదాడి జరిగినా దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని.. ఇలాగే తీవ్ర స్థాయిలో దాడులు చేస్తామని తేల్చిచెప్పింది. దరిమిలా మునీర్ తన డీజీఎంవో మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లాను రంగంలోకి దించారు. ఆయన మధ్యాహ్నం 3.35 గంటలకు భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్‌తో హాట్‌లైన్లో మాట్లాడారు. తక్షణమే కాల్పులు విరమిద్దామని ప్రతిపాదించారు. అయితే సోమవారం పూర్తిస్థాయిలో చర్చలు జరుపుదామని.. దానికి ముందు రెండ్రోజులు కాల్పుల విరమణ పాటిద్దామని రాజీవ్ స్పష్టంచేశారు. అందుకు పాక్ అంగీకరించడంతో దాడులు ఆగాయని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా ధ్రువీకరించారు. మరోవైపు.. సోమవారం నాటి కీలక భేటీలో కాల్పుల విరమణ షరతులపై డీజీఎంవోలు చర్చించనున్నారు.

- సెంట్రల్ డెస్క్.

జైషే హెడ్‌క్వార్టర్స్‌పైనా బ్రహ్మోస్ దాడి!

'ఆపరేషన్ సిందూర్' తొలి రోజు కూడా భారత్ బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగించిందా? భారత్-పాక్ సరిహద్దులోని బికనీర్‌లోని ఓ మారుమూల ప్రాంతంలో బ్రహ్మోస్ బూస్టర్ అవశేషం కనిపించడం దీనికి బలం చేకూరుస్తోంది. ఇది పాక్ బలగాలు, పాలకులను మరింత కలవరానికి గురిచేస్తోంది. ఎందుకంటే ఉగ్రవాద స్థావరాలపైనా బ్రహ్మాస్త్రాలను ప్రయోగిస్తే వాటి ఆనవాళ్లయినా కనిపించనంతగా నాశనమైపోతాయి. ఏడో తేదీ అర్ధరాత్రి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీరుల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్ర స్థావరాలపై భారత్ దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 150 మంది టెర్రరిస్టులు హతమైనట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. దాడులు చేసిన వాటిలో పంజాబ్‌లోని బహావల్‌పూర్ కూడా ఉంది. అంతర్జాతీయ ఉగ్రవాది మసూద్ అజార్ సారథ్యంలోని జైషే మహమ్మద్ ప్రధాన స్థావరం ఇక్కడే ఉంది. అతడి కీలక బంధువులంతా ఈ దాడిలో చనిపోయారు. బ్రహ్మోస్‌తోనే ఈ దాడి చేసినట్లు తెలుస్తోంది. బికనీర్ సమీపాన మిస్సైల్ బూస్టర్, నోస్‌క్యాప్ శిథిలాలు లభించడంతో ఈ అంచనాకు వచ్చారు.



కాల్పుల విరమణను ట్రంప్ ప్రకటించడమేంటి?

పార్లమెంటు ప్రత్యేక సమావేశం నిర్వహించండి

- ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చ అవసరం
- ప్రధాని మోదీకి రాహుల్‌గాంధీ, ఖర్గే లేఖలు



న్యూఢిల్లీ, మే 11 (ఆంధ్రజ్యోతి): భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై రెండు దేశాల కన్నా ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణ ఒప్పందం, ట్రంప్ ప్రకటన తదితర అంశాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరింది. ఈ మేరకు ఆదివారం ప్రధాని మోదీకి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ఖర్గే లేఖలు రాశారు. "పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలనే ప్రతిపక్షాల ఏకగ్రీవ అభ్యర్థనను నేను పునరుద్ఘాటిస్తున్నాను. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తోపాటు కాల్పుల విరమణను తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంపై పార్లమెంట్‌లో చర్చించాల్సిన అవసరం ఉంది. రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు మన సమష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి ఇది ఒక అవకాశం" అని రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. మరోవైపు, కశ్మీర్‌ను అంతర్జాతీయ సమస్యగా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ తెలిపారు. కశ్మీర్ సమస్య భారత్, పాకిస్థాన్ దేశాలకు సంబంధించినది మాత్రమేనని చెప్పే బీజేపీ ప్రభుత్వం.. మూడో దేశమైన అమెరికా మధ్యవర్తిత్వాన్ని ఎలా అంగీకరించిందని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ షరతులు ఏంటో దేశ ప్రజలకు చెప్పాలన్నారు. మరోవైపు పాకిస్థాన్‌తో చోటుచేసుకున్న పరిణామాలను వివరించేందుకు ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ కోరారు. ఈ సమావేశానికి ప్రధాని మోదీ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

మోదీపై చిదంబరం, థరూర్ ప్రశంసలు




న్యూఢిల్లీ, మే 11: పాకిస్థాన్ విషయంలో ప్రధాని మోదీ తీసుకుంటున్న నిర్ణయాలకు ఊహించని వర్గాల నుంచి కూడా మద్దతు వెల్లువెత్తుతోంది. పహల్గాం ఉగ్రదాడిపై భారత సైన్యం ప్రతిస్పందనను ఎంచుకున్న లక్ష్యాల వరకే పరిమితం చేయడం చాలా తెలివైన నిర్ణయమని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ కాల్పుల విరమణ నిర్ణయాన్ని ఆయన సమర్థించారు. విస్తృత యుద్ధం వల్ల కలిగే ముప్పును మోదీ గుర్తించారన్నారు. మరిన్ని ప్రాణాలు పోకుండా నివారించేందుకు ఇది అవసరమైన నిర్ణయమని పేర్కొన్నారు. పరిస్థితి మరింత తీవ్రంగా మారకుండా మోదీ తెలివిగా నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. 'ఇది బాధిత దేశం చట్టబద్ధమైన ప్రతిస్పందన' అని చిదంబరం పేర్కొన్నారు. సరిహద్దు అవతలి నుంచి కాల్పుల వల్ల కొందరు భారతీయుల ప్రాణాలు పోవడం బాధాకరమంటూ ఆయన విచారం వ్యక్తం చేశారు. భారత యుద్ధ విమానాన్ని కూల్చేశామని పాకిస్థాన్ చెప్పడాన్ని వృథా ప్రేలాపనగా కొట్టిపారేశారు. పారదర్శకత కోసం ఆపరేషనల్ విజువల్స్‌ను భారత్ విడుదల చేయడం, ఆపరేషన్ వివరాలను మీడియాకు వెల్లడించే కార్యక్రమంలో ఇద్దరు యువ మహిళా అధికారులను భాగస్వాములను చేయడాన్నీ చిదంబరం ప్రశంసించారు. అయితే, పహల్గాం ఘటన అనంతరం అఖిలపక్షానికి మోదీ హాజరుకాకపోవడాన్ని చిదంబరం విమర్శించారు. కాగా, పహల్గాం ఉగ్రదాడిపై భారత ప్రభుత్వ ప్రతిస్పందన లక్ష్యం నెరవేరిందని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తెలిపారు. తాజా కాల్పుల విరమణ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 1971లో ఇందిరాగాంధీ హయాంలో సాధించిన ఘన విజయాన్ని ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుండటంపై ఒక ఆంగ్ల వార్తా సంస్థ ప్రశ్నించగా శశిథరూర్ ఈ విధంగా స్పందించారు. బంగ్లాదేశ్ ప్రజలకు విమోచనం కలిగించడం నాటి లక్ష్యమన్నారు. అయితే ఇప్పటి పరిస్థితులు వేరన్నారు. సుదీర్ఘ యుద్ధంతో దేశం మొత్తాన్ని ప్రమాదంలోకి నెట్టలేమని పేర్కొన్నారు. 'చెప్పాలనుకున్న గుణపాఠం పూర్తయింది. దీర్ఘకాల ఘర్షణ ఉద్దేశం భారత్‌కు లేదు. భారత్ ఎప్పుడూ దీర్ఘకాల యుద్ధాన్ని కోరుకోలేదు. వాస్తవం ఏమిటంటే 1971 నాటి పరిస్థితులు, 2025 నాటి పరిస్థితులు ఒకటి కాదు. వ్యత్యాసం ఉంది. ఇప్పుడు మనం కొనసాగించాలనుకున్నది యుద్ధం కాదు. కేవలం ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పాలనుకున్నాం. చెప్పేశాం" అన్నారు.

పీవోకేను తిరిగి ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

కారణాలున్నట్లు సీఎన్ఎన్ మరో కథనంలో తెలిపింది. "శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు భారత్-పాక్‌ల మధ్య పోరు తీవ్రమైంది" అంటూ అత్యంత కీలకమైన హెచ్చరికలను ఇంటెలిజెన్స్ వర్గాలు వైట్‌హౌస్‌కు అందజేసినట్లు పేర్కొంది. అయితే.. ఇంటెలిజెన్స్ హెచ్చరికల్లోని ముఖ్యాంశాలను మాత్రం ఆ వర్గాలు వెల్లడించలేదని వివరించింది. ఆ వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు వాన్స్, జాతీయ భద్రత సలహాదారు, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, వైట్‌హౌస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ వైల్స్ భారత్-పాక్ ఉద్రిక్తతలను తక్షణం నిలువరించాల్సిన అవసరం ఉందని భావించినట్లు వెల్లడించింది. ఆ మేరకు వైట్‌హౌస్ తీసుకున్న నిర్ణయంతో వాన్స్ వెంటనే(శనివారం ఉదయం) ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసినట్లు స్పష్టం చేసింది. వాన్స్ పర్యటన సందర్భంలోనే పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే..! వాన్స్‌తో ఫోన్ సంభాషణలో భాగంగా ప్రధాని మోదీ.. పీవోకే, ఉగ్రవాదుల అప్పగింతపై ప్రపంచం.. ప్రత్యేకించి పాకిస్థాన్ అంగీకరించాలని అన్నట్లు సీఎన్ఎన్, ఇండియాటుడే కథనాలు తెలిపాయి. ఒకవేళ పాక్ మళ్లీ కాల్పులు జరిపితే.. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని తేల్చిచెప్పినట్లు వివరించాయి. భారత్-పాక్ మధ్య చర్చలు ప్రధాని స్థాయిలోనో.. జాతీయ భద్రత సలహాదారుల స్థాయిలోనో జరగవని, మిలటరీ ఆపరేషన్ల డైరెక్టర్ జనరల్స్(డీజీఎంవో) స్థాయిలో చోటుచేసుకుంటాయని వివరించినట్లు తెలిపాయి. భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రకటన రాగానే.. ఉన్నపళంగా తీసుకున్న ఈ నిర్ణయంపై మోదీ సర్కారుపై వ్యతిరేకత వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ కథనాలు ప్రచురితమవ్వడం గమనార్హం..!

విదేశాంగ శాఖ వర్గాలదీ అదే మాట

భారత విదేశాంగ శాఖ(ఎంఈవో) వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ, అంతర్జాతీయ వార్తాసంస్థలు కూడా ఆదివారం కథనాలను ప్రచురించాయి. పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆ వర్గాలు స్పష్టం చేసినట్లు తెలిపాయి. పహల్గాం దాడులకు ప్రతిగా ఈ నెల 7న పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు జరిపాక.. ఆ దేశ డీజీఎంవోకు సమాచారం ఇచ్చామని పేర్కొన్నాయి. తాము చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పామని వెల్లడించాయి. దీనిపై పాకిస్థాన్ నుంచి ఎలాంటి స్పందన రాకపోగా.. సరిహద్దుల్లోని పౌరులను టార్గెట్‌గా చేసుకుని, పాక్ కాల్పులు జరిపినట్లు గుర్తుచేశాయి. ఆ తర్వాత భారత్ స్పందన తీవ్రంగా మారడంతో.. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు పాక్ డీజీఎంవో నుంచి ఫోన్ వచ్చిందని, ఆ సమయంలో త్రివిధ దళాల భేటీ ఉండడంతో తిరిగి 3.45 సమయంలో ఇరుదేశాల డీజీఎంవోలు మాట్లాడుకున్నట్లు పేర్కొన్నాయి. ఈ సంభాషణలోనే కాల్పుల విరమణ అంశంపై చర్చ జరిగిందని తెలిపాయి. విదేశాంగ శాఖ వర్గాలు కూడా చర్చల్లో కశ్మీర్‌ను అప్పగించడం వినహా.. మరో అంశం అండబోదని, ఈ విషయంలో మధ్యవర్తిత్వాన్ని తాము కోరుకోవడం లేదని స్పష్టం చేసినట్లు పేర్కొన్నాయి.



ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో రాజ్‌నాథ్, జైశంకర్, త్రివిధ దళాల ఉన్నతాధికారులు

ఆర్మీ చీఫ్‌కు పూర్తిస్వేచ్ఛ


కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ.. శనివారం రాత్రి పాక్ కాల్పులు, మిసైల్ దాడులు జరిపిన నేపథ్యంలో.. ఆదివారం ఉదయం ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ భద్రత సలహాదారు డోభాల్, సీడీఎస్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. అటువైపు నుంచి తూటా(గోలీ) వస్తే.. మీరు(సైన్యం) శతఘ్నుల(గోలా)ను ప్రయోగించాలని సూచించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్ నుంచి మరోమారు కాల్పులు జరిగితే.. తిప్పికొట్టే పూర్తి స్వేచ్ఛను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీకి ఇచ్చినట్లు పేర్కొన్నాయి. ఆ వెంటనే వెస్టర్న్ కమాండ్ పరిధిలోని అందరు కమాండర్లకు ఆ అధికారాలను బదిలీ చేస్తున్నట్లు ప్రకటించాయని వివరించాయి.

వెనువెంటనే మారిన అమెరికా తీరు!

భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా తీరు గంటల వ్యవధిలోనే మారిపోవడం గమనార్హం..! గురువారం సాయంత్రం అమెరికా విదేశాంగ మంత్రి రూబియో ఇరుదేశాల ప్రధానులతో ఫోన్‌లో మాట్లాడారు. తొలుత మోదీకి ఫోన్‌చేశారు. ఆ తర్వాత పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు ఫోన్ చేసి.. 'ఆల్ ఔట్‌కు భారత్ సిద్ధమవుతోంది. మీలో మీరు చర్చించుకుని, సమస్యలను పరిష్కరించుకోండి" అని సలహా ఇచ్చారు. ఆ వెంటనే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో ఓ ప్రకటన చేశారు. భారత్-పాక్ ఉద్రిక్తతల్లో తాము తలదూర్చబోమని స్పష్టంచేశారు. శనివారం ఉదయం అనూహ్యంగా జేడీ వాన్స్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, సంయమనం పాటించాలని, బలగాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. సాయంత్రానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో "కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి" అని పేర్కొన్నారు. ఆ తర్వాతే ఇరు దేశాల నుంచి కాల్పుల విరమణపై ప్రకటనలు వచ్చాయి.

మధ్యవర్తిత్వం చేస్తా!

- కశ్మీర్‌పై ట్రంప్ అత్యుత్సాహం
- ఆఫర్‌ను తోసిపుచ్చిన భారత్.. పీవోకేను అప్పగించడంపైనే మాట్లాడతామని స్పష్టీకరణ
- ట్రంప్ ఆఫర్‌ను స్వాగతించిన పాక్



న్యూఢిల్లీ, మే11: ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధాన్ని ఆపలేకపోయారు.. ఇజ్రాయెల్-హమాస్ మధ్య శాంతిని నెలకొల్పడంలోనూ విఫలమయ్యారు.. కానీ భారత్-పాక్ మధ్య పెద్దన్న పాత్ర పోషించి కశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిద్ధమైపోయారు. అయితే ట్రంప్ ఆఫర్‌ను భారత్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మాత్రం ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని స్వాగతించడంతోపాటు ఈ విషయంలో చొరవ చూపుతున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణలో అమెరికా పాత్ర ఉందని ప్రకటించుకున్న ట్రంప్.. కశ్మీర్ అంశంపైనా అత్యుత్సాహం ప్రదర్శించారు. ఈ సమస్య పరిష్కారం కోసం మధ్యవర్తిత్వానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ విషయమై భారత్, పాక్‌తో కలిసి పని చేస్తామని తన ట్రూత్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలో శనివారం పోస్టు చేశారు. 'ప్రస్తుత సంఘర్షణలతో మరణాలు, విధ్వంసం తప్ప ఏ ప్రయోజనం ఉండదని భారత్, పాక్‌లోని బలమైన, శక్తిమంతమైన నాయకత్వాలు అర్థం చేసుకున్నందుకు గర్వం గా ఉంది. కాల్పుల విరమణపై నిర్ణయం తీసుకోవడంలో అమెరికా మీకు సాయం చేయగలిగినందుకు గర్విస్తున్నాను. కశ్మీర్ సమస్యకు పరిష్కారాన్ని కనుక్కోవడంలో మీతో కలిసి పనిచేస్తా' అని ఆ పోస్టులో ట్రంప్ పేర్కొన్నారు. కాగా, రెండు దేశాల మధ్య శాంతిని నెలకొల్పడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలను పాక్ ప్రధాని ప్రశంసించారు. అయితే కాల్పుల విరమణకు పాక్ డీజీఎంవో ప్రతిపాదన చేశారని, ఇందులో మరొకరి పాత్రలేదని భారత్ పేర్కొంది. కశ్మీర్ విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరంలేదని స్పష్టంచేసింది. 'కశ్మీర్ విషయంలో మాకు స్పష్టమైన వైఖరి ఉంది. పీవోకేను తిరిగి అప్పగించడం ఒక్కటే మిగిలి ఉంది. ఈ విషయంలో ఇంతకుమించి మాట్లాడటానికి ఏంలేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే... మేం మాట్లాడతాం. మరో విషయంపై మాట్లాడే ఉద్దేశం లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వం కోరుకోవడంలేదు. ఆ అవసరమూ లేదు'అని ప్రభుత్వవర్గాలు పేర్కొన్నాయి.

ప్రభుత్వ నిర్ణయానికి అధికారులను బలి చేయవద్దు

- ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ
- కాల్పుల విరమణ ప్రకటించినందుకు ట్రోలింగ్
- 'ఎక్స్' ఖాతా లాక్ చేసిన విక్రమ్ మిస్రీ

న్యూఢిల్లీ, హైదరాబాద్, మే 11: భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణను ప్రకటించినందుకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీని లక్ష్యంగా చేసుకొని కొందరు సామాజిక మాధ్యమాల ద్వారా విపరీతంగా ట్రోలింగ్ చేయడం ప్రారంభించారు. దీంతో ఆయన తన 'ఎక్స్' ఖాతాను లాక్ చేసినట్లు సమాచారం. కాగా ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ అంశంపై 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ ప్రభుత్వం లేదా రాజకీయ నాయకత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రకటించినందుకు ఆయన్ను బలి చేయవద్దని కోరారు. మిస్రీ దేశం కోసం నిరంతరం శ్రమించే నిజాయితీపరుడైన దౌత్యవేత్త అని తెలిపారు. కాగా పలువురు బీజేపీ అభిమానులు మిస్రీని లక్ష్యంగా చేసుకుని విపరీతంగా ట్రోలింగ్ చేశారు. ఆయన దేశభక్తిని ప్రశ్నించారు. ఆయన కుమార్తెను ఉద్దేశించి కూడా అసభ్య పదజాలం ఉపయోగించారు. దీంతో పలువురు పాత్రికేయులు, రాజకీయ పార్టీల నాయకులు ఆయనకు మద్దతు ప్రకటించారు. నిజాయితీపరుడైన ఆయన దేశభక్తిని ప్రశ్నించవద్దని కోరారు.

పుల్వామా ఉగ్రదాడి మా పనే!

పాకిస్థాన్ ఎయిర్ వైస్ మార్షల్ అహ్మద్ వ్యాఖ్యలు

ఇస్లామాబాద్/న్యూఢిల్లీ, మే 11: పాకిస్థాన్ వక్రబుద్ధి, కపట నాటకం మరోసారి బహిర్గతమైంది. ఉగ్రవాదులతో తమకు లింకులులేవని, భారత్‌లో జరిగిన ఉగ్రదాడులతో తమకు సంబంధంలేదని ఎప్పుడూ అలవాటుగా చెప్పే మాటలు బూటకమని వెల్లడైంది. 2019లో జరిగిన పుల్వామా దాడిలో పాక్ హస్తం ఉందని తాజాగా ఆ దేశ వాయుసేన అధికారి ఒక విధంగా అంగీకరించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అనంతరం శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాకిస్థాన్ ఎయిర్ వైస్ మార్షల్ ఔరంగజేబు అహ్మద్ మాట్లాడుతూ పుల్వామా దాడిని పాక్ 'వ్యూహాత్మక ప్రతిభ'గా పేర్కొన్నారు. పలు విదేశీ మీడియా ప్రతినిధుల సమక్షంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యల వీడియో సోషల్‌మీడియాలో వైరలైంది. 'పాకిస్థాన్ భూభాగం, గగనతలం, నీరు లేదా దేశ ప్రజలకు ముప్పు కలిగితే.. ఆ విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదు. మేం మా దేశానికి కట్టుబడి ఉంటాం. పాక్ ప్రజలు తమ సాయుధ దళాలపై కలిగివున్న గర్వాన్ని, విశ్వాసాన్ని మేం ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటాం. ఈ విషయాన్ని పుల్వామాలో తమ వ్యూహాత్మక ప్రతిభ ద్వారా తెలియజేయడానికి ప్రయత్నించాం. ఇప్పుడు మా కార్యదక్షత, వ్యూహాత్మక చతురత, నైపుణ్యాలను ప్రదర్శించాం. వారు గమనించారని అనుకుంటున్నాను' అని అహ్మద్ వ్యాఖ్యానించారు. ఈ మీడియా సమావేశంలో డీజీఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి, నేవీ అధికార ప్రతినిధి ఉన్నారు. కాగా, పుల్వామా దాడిని పాక్ అంగీకరించడం అరుదే అయినా ఇదే తొలిసారి కాదు. గతంలో 2020లో అప్పటి పాక్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి ఫవద్ చౌదరి పుల్వామా ఉగ్రదాడికి పాకిస్థాన్ కారణమని బహిరంగంగా అంగీకరించారు. ఈ రెచ్చగొట్టే చర్య భారత్‌తో యుద్ధం అంచు వరకు తీసుకెళ్లిందన్నారు. పాక్ నేషనల్ అసెంబ్లీలో ఫవద్ చౌదరి మాట్లాడుతూ 'మేం భారత్‌ను వారి దేశంలోనే కొట్టాం. పుల్వామాలో మనం సాధించిన విజయం.. ఇమ్రాన్ ఖాన్ నాయకత్వంలో దేశానికి సాధించిన విజయం' అని పేర్కొన్నారు.



పాకిస్థాన్ ఎయిర్ వైస్ మార్షల్ ఔరంగజేబు అహ్మద్(ఎడమ వైపు)

కాగా పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే ఉగ్రసంస్థ జేషే మహ్మద్ 2019లో పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ దారుణ ఘటనలో 40మంది పారామిలటరీ జవాన్లు మరణించారు. ఈ ఘటనలో తమ పాత్ర ఏమీ లేదని పాకిస్థాన్ అప్పటి నుంచి ఇప్పటి వరకు చెప్పుకుంటూ వస్తోంది. పహల్గాం దాడి విషయంలోనూ పాక్ వైఖరి ఇదేవిధంగా ఉంది. అయితే పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందన్న ఆరోపణలను ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల ధ్రువీకరించడం గమనార్హం.

ఉగ్రవాదంపై పోరులో దేనికైనా సై!

ఉగ్రవాదులు, వారిని ప్రోత్సహించే వారు వేరుకాదు

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు, ప్రపంచానికి చాటిన భారత్

న్యూఢిల్లీ, మే 11 : "తొంగి తొంగి నక్కి నక్కి కాదు.. తొక్కుకుంటూ పోవాలి.. ఎదురొచ్చినోడిని వేసుకుంటూ పోవాలి" ఆర్ఆర్ఆర్ సినిమాలోని ఓ సంభాషణ ఇది. పహల్గాం ఉగ్రదాడికి బదులుగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో భారత్ ప్రపంచానికి దాదాపుగా అదే సందేశాన్ని ఇచ్చింది. తన ప్రజలను రక్షించుకునేందుకు ఎవరి అనుమతి కోసం వేచి చూడబోమని, ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు, ఉగ్రవాదులను ఏరివేసేందుకు ఎక్కడి వరకైనా వెళతామని భారత్ చాటి చెప్పింది. అలాగే, తన సైనిక సామర్థ్యాన్ని కూడా ప్రపంచానికి చూపెట్టింది. ఇవేకాక, ఇంకా చాలానే సాధించింది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోనే కాకుండా పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలను కూడా భారత్ ధ్వంసం చేసింది. అలాగే, పాక్ సైన్యానికి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన పంజాబ్ ప్రావిన్స్‌లోని లక్ష్యాలపై కూడా దాడి చేసింది. తన డ్రోన్లు పంపేందుకు అమెరికా కూడా సాహసించని అత్యంత కీలకమైన ఉగ్రవాద కేంద్రాలున్న బహవల్‌పూర్‌లో కూడా భారత్ దాడులు చేసింది. తద్వారా ఉగ్రవాదులు, వారి మద్దతుదారులు ఎక్కడున్నా సరే వారిని వదిలిపెట్టబోమనేది తన వైఖరి అని భారత్ స్పష్టం చేసింది. అలాగే, ఉగ్రవాదాన్ని అణిచి వేసేందుకు పాకిస్థాన్‌లోని ఏ మూలకైనా వెళ్లగలమని భారత్ రుజువు చేసింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే విధానాలను ఆపకపోతే అత్యంత తీవ్రమైన పరిమాణాలను ఎదుర్కోక తప్పదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అర్థమయ్యేలా చెప్పింది. ఉగ్రవాదులు, వారిని ప్రోత్సహిస్తున్న వారిపై దాడి చేసి.. ఉగ్రవాదం అంశంలో తమకు ఎవరైనా ఒక్కటే అని స్పష్టత ఇచ్చింది. ఇక, 23 నిమిషాల వ్యవధిలో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని ప్రాంతాల్లో విజయవంతంగా దాడులు చేసిన భారత వాయుసేన... పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలో లోపాభూయిష్టతను బయటపెట్టింది. అదే సమయంలో పాకిస్థాన్ ప్రయోగించిన వందల కొద్దీ డ్రోన్లు, క్షిపణులను కూల్చేసి గగనతల రక్షణలో భారత్ ఎంత బలంగా ఉందో చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న వారితోపాటు వందలాది మంది ఉగ్రవాదులను, వారి శిబిరాలను భారత్ ఒక్క రాత్రిలోనే మట్టుబెట్టింది. మే 9, 10 తేదీ రాత్రి వేళల్లో చేసిన ప్రతీకార దాడుల్లో పాక్ వాయుసేన స్థావరాలను దెబ్బకొట్టింది. మూడు గంటల వ్యవధిలో నూర్ ఖాన్, సయాల్‌కోట్, పర్సూర్ సహా 11 ప్రాంతాల్లోని కేంద్రాలపై దాడి చేసి.. అణ్వాస్త్రం కలిగిన దేశ వాయుసేన శిబిరాలపై దాడి చేసిన తొలి దేశంగా భారత్ నిలిచింది. కాగా, ఈ దాడుల్లో పాక్ వాయు సేనకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆర్మీ, నావికా దళం, వాయుసేన కలిసి త్రిముఖ దాడులు చేయడం ద్వారా.. తన యుద్ధ సామర్థ్యం వృద్ధిని కూడా భారత్ ప్రపంచానికి చూపించింది. ఇక, అన్నింటి కంటే ముఖ్యంగా.. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ఎప్పుడూ కశ్మీర్ వివాదం చుట్టూనే తిరిగేవి. కానీ ఈసారి, తొలిసారి.. కశ్మీర్ స్థానంలో ఉగ్రవాదంపై పోరు తెర మీదకి వచ్చింది. భారత్ కేవలం ఉగ్రవాద శిబిరాలు, స్థావరాలపైనే దాడి చేయడంతోనే ఇది సాధ్యమైంది. దానివల్లే గతంలో పాక్ విషయంలో సంయమనం పాటించమని సలహాలు ఇచ్చిన దేశాలు కూడా ఇప్పుడు భారత్‌కు మద్దతు పలికాయి.

కదులుతున్న కారులో మైనర్‌పై సామూహిక అత్యాచారం

- మరో యువతిని కారులోంచి తోసివేత.. మృతి
- ఉత్తరప్రదేశ్‌లో దారుణ ఘటన.. ముగ్గురి అరెస్ట్

బులంద్‌షహర్ (యూపీ), మే 11: ఉత్తరప్రదేశ్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. కదులుతున్న కారులో ఓ మైనర్ బాలిక సామూహిక అత్యాచారానికి గురైంది. మరో యువతి (19)ని కదులుతున్న అదే కారులోంచి కామాంధులు తోసివేయడంతో ఆమె తీవ్ర గాయాలపాలై ప్రాణాలు కోల్పోయింది. అత్యాచారానికి గురైన 17 ఏళ్ల బాలిక ఫిర్యాదు చేయడంతో ముగ్గురి నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. గత మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితురాలు పోలీసులకు చెప్పిన వివరాల ప్రకారం.. ఆమె తన స్నేహితురాలు కలిసి వారి స్నేహితులు సందీప్, అమిత్‌లతో కారులో డ్రైవ్‌కు వెళ్లారు. మార్గంమధ్యలో అమిత్ స్నేహితుడు గౌరవ్ కారులో ఎక్కాడు. నోయిడా నుంచి లఖ్‌నవూ వెళ్తుండగా.. మధ్యలో ఓ చోట వారు బీర్‌ను కొని తాగారు. ఆ తర్వాత వారి మధ్య ఏదో వాదులాట జరిగింది. ఈ క్రమంలో ఆ ముగ్గురు వ్యక్తులు తన స్నేహితురాలిని మీరట్‌కు సమీపంలో కారులోంచి బయటకు తోసివేసినట్టు బాధితురాలు తెలిపారు. తర్వాత నిందితులు ఆ మైనర్‌ను కదులుతున్న కారులో సామూహిక అత్యాచారం చేసినట్టు పోలీసులు చెప్పారు. బుధవారం ఉదయం బులందర్‌షహర్‌కు చేరుకున్న తర్వాత బాధితురాలు వారి నుంచి తప్పించుకుని బయటపడింది. ఈ ఉదంతం గురించి ఖుర్జా పోలీసులకు వివరించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగారు. నిందితులను పట్టుకునే క్రమంలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఎన్‌కౌంటర్‌లో సందీప్, గౌరవ్‌లకు గాయాలయ్యాయి. ముగ్గురినీ అరెస్ట్ చేశారు. కారులోంచి ఆయుధాలు, మందుగుండును స్వాధీనం చేసుకున్నారు.

వ్యవసాయ శాస్త్రవేత్త అయ్యప్పన్ అనుమానాస్పద మృతి

బెంగళూరు, మే 11(ఆంధ్రజ్యోతి): కర్ణాటకకు చెందిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, ఐసీఏఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ అయ్యప్పన్(70) అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. మండ్య జిల్లా శ్రీకంగపట్టణ తాలూకా కావేరి నదిలో ఆయన మృతదేహం శనివారం లభించింది. మైసూరులోని విద్యారణ్యపుర పోలీస్‌స్టేషన్‌లో అయ్యప్పన్ కనిపించడం లేదని ఈ నెల 8న కేసు నమోదైంది. మైసూరులోని అపార్ట్‌మెంట్‌లో భార్యతోపాటు నివసిస్తున్న ఆయన ఈ నెల 7న ఇంటి నుంచి బయటకు వచ్చారు. అప్పటి నుంచి అయ్యప్పన్ కనిపించడం లేదు. .



Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.